

పోచంపాడుకు తరలిన గులాబీ శ్రేణులు


శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవ పథకానికి శంకుస్థాపన సందర్భంగా గురువారం నిజామాబాద్ జిల్లా పోచంపాడు వద్ద నిర్వహించిన బహిరంగ సభకు జిల్లా నుంచి తెరాస శ్రేణులు అధిక సంఖ్యలో బయల్దేరి వెళ్లారు. గోదావరిఖని నుంచి బస్సుల్లో బయల్దేరుతున్న ప్రజాప్రతినిధులు, నాయకుల దృశ్యమిది.

వివరాలు 2లో..

ఈనాడు పెద్దపల్లి

శుక్రవారం 11 ఆగస్టు 2017 16 పేజీలు

కాన్పులు పెరిగినా కోతలే అధికం



- కేసీఆర్ కిట్లతో ఖని ప్రాంతీయ ఆసుపత్రి కళకళ
- సాధారణ ప్రసవాలను ప్రోత్సహించే వ్యూహమేదీ?
- ప్రసూతి వైద్య సహాయకుల విధానంతో మెరుగు పడేనా!

న్యూస్‌టుడే, గోదావరిఖని పట్టణం: ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెంచాలన్న లక్ష్యంతో చేపట్టిన అమ్మఒడి, కేసీఆర్ కిట్ల పంపిణీ వంటి పథకాలతో సత్ఫలితాలు వస్తున్నాయి. అయితే సాధారణ ప్రసవాలను పెంచాలన్న సర్కారు వ్యూహం ఫలించడం లేదు. ఈ పరిస్థితుల్లో ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాలు పెంచేలా ప్రత్యేకంగా మిడ్ వైఫరీ(ప్రసూతి వైద్య సహాయకుల) వ్యవస్థను పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా ప్రసవం కోసం ఆస్పత్రికి వచ్చే గర్భిణులకు సాధారణ కాన్పులపై అవగాహన పెంపొందించడంతో పాటు ప్రత్యేక శిక్షణ పొందిన నర్సింగ్ సిబ్బంది వారి వెంటే ఉండేలా చూస్తారు.

ప్రైవేటు, ప్రభుత్వ భాగస్వామ్యంతో సాధారణ ప్రసవాలపై ఆసుపత్రుల్లో నర్సింగ్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమాన్ని మొట్టమొదట సెప్టెంబరు 1 నుంచి కరీంనగర్ జిల్లాలో ప్రారంభించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా జిల్లాలో ఎంపిక చేసిన 30 మంది నర్సులకు 18 నెలల పాటు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అత్యధికంగా ఉమ్మడి జిల్లాలో శస్త్రచికిత్సలతో ప్రసవాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం కరీంనగర్‌ను ఎంచుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరుగుతున్న ప్రసవాల్లో శస్త్రచికిత్సలే అధికంగా ఉంటున్నాయి. ప్రైవేటు ఆస్పతుల్లో డబ్బుల కోసం శస్త్రచికిత్సలు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. సర్కారు దవాఖానల్లో గర్భిణుల బంధువుల ఒత్తిళ్ల మేరకే అత్యధికంగా కోతలు జరుగుతున్నాయని భావిస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యవసరమైన, అత్యాధునిక వసతులు లేకపోవడం, వైద్యులు, సిబ్బంది కొరత కూడా ఆపరేషన్లకు కారణం కావచ్చుననే అభిప్రాయాలున్నాయి. గర్భిణులను సాధారణ ప్రసవాలకే ప్రోత్సహిస్తుండగా చివరి క్షణంలో పరిస్థితి విషమిస్తే అవసరమైన అత్యవసర మిగతా 2లో..



గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రిలోని ప్రసూతి వార్డు

మొక్కల లెక్కలు తేలేనా..!

- నర్సరీల్లో పొంతన లేని సమాచారం
- హరితహారంపై నిర్లక్ష్యం వహించిన అధికారులపై కొనసాగుతున్న చర్యలు
- క్షేత్ర స్థాయిలో అధికార బృందాల పర్యటన
- వాస్తవ పరిస్థితులపై స్పష్టమైన వివరాల సేకరణ



నర్సరీల్లో మొక్కల పరిస్థితిని తెలుసుకుంటున్న అధికారులు

న్యూస్‌టుడే, పెద్దపల్లి కలెక్టరేట్


- హరితహారం పథకం ప్రగతి ఆశించిన స్థాయిలో లేదు...ప్రభుత్వానికి సమాచార సేకరణ తప్పుల తడకగా మారడంతో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి అంజయ్యను విధుల నుంచి తప్పించారు..
- మండలాల వారీగా మొక్కలు నాటటంలో లక్ష్యసాధనలో వెనుకంజ... పలుమార్లు మంత్రిస్థాయి నుంచి మందలించినా మారని తీరు..మొక్కలు నాటడంలో అలసత్వం వహించిన ఓదెల మండల ఎంపీడీవో రవీందర్, ఉపాధిహామీ ఏపీవో సదానందంపై సస్పెన్షన్ వేటు.
- నర్సరీల్లో మొక్కల లభ్యతపై పొంతన లేని సమాచారం. గ్రామాల్లో కావాల్సిన వారికి సరిపడా మొక్కలు అందుబాటులో లేవు. పంపిణీ చేసే మొక్కలు కూడా తక్కువ ఎత్తులో ఉన్నాయి. వాస్తవ పరిస్థితిని తెలుసుకునేందుకు జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనకు వెళ్లాలని నిర్ణయం.



రంగంపల్లిలో తక్కువ ఎత్తులో పంపిణీకి సిద్దంగా ఉన్న మొక్కలు

తగ్గిపోతున్న అడవుల శాతాన్ని పెంచేందుకు ప్రభుత్వం మూడేళ్లుగా రాష్ట్రంలో హరితహారం కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తోంది. 14 శాతం ఉన్న అడవులను 33 శాతం వరకు పెంచడమే లక్ష్యంగా కోట్లలో నిధులను వెచ్చిస్తోంది. గత రెండు విడతల్లో చోటు చేసుకున్న తప్పులను సరిదిద్దుకునేందుకు ఈ ఏడాది మొదటి నుంచి పటిష్ఠంగా చర్యలు చేపడుతోంది. జిల్లాలో 77.53 లక్షల మొక్కలను నాటేందుకు ప్రణాళికలు రూపొందించారు. దీనికిగాను జిల్లా వ్యాప్తంగా అటవీశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో 52 నర్సరీల్లో మొక్కల పెంపకం చేపట్టారు. జూన్ మాసంలో జిల్లా లక్ష్యానికి సరిపడ మొక్కలు నర్సరీల్లో అందుబాటులో ఉన్నాయని చెప్పిన అధికారుల 'లెక్కలు' తప్పాయి. గుంతలు మిగతా 2లో..

సర్కారు బడుల్లో సర్దుబాటు ఊసేదీ..!



- బోధనకు ఇబ్బందులు.. అభ్యసనాభివృద్ధి అమలుపై అనుమానాలు
- పలుకుబడితో ఉప నియామకాలు.. జిల్లా విద్యాశాఖలో స్తబ్దత

ఎక్కువ మంది విద్యార్థులున్న చోట ఉపాధ్యాయుల కొరత.. తక్కువ మంది పిల్లలున్న పాఠశాలల్లో అవసరానికి మించి గురువులు.. ఇదీ జిల్లాలోని సర్కారు బడుల్లో పరిస్థితి.. ఏటా బడిబాట పేరుతో పిల్లలను పాఠశాలల్లో చేర్పించడానికి ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నా మౌలిక వసతుల కల్పనపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. సర్దుబాటు చేయాలన్న కనీస స్పృహ కూడా వారిలో కలగడం లేదు. ఈ విషయంలో రాష్ట్ర విద్యాశాఖ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా జిల్లా అధికారుల్లో కనీస చొరవ కరవైంది. ఫలితంగా సర్కారు బడుల్లో అవస్థలు పరిపాటిగా మారాయి..



పాలకుర్తి మండలం ఈసాలతక్కళ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో అధిక సంఖ్యలో ఉన్న విద్యార్థులు



రామగుండం మండలం పాములపేట బడిలోని మొత్తం పది మంది విద్యార్థులు (ఇక్కడ ఇద్దరు ఉపాధ్యాయులున్నారు)

న్యూస్‌టుడే, రామగుండం

పాఠశాలల్లో ఉపాధ్యాయుల సర్దుబాటు విషయమై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన సూచనలు ఇచ్చింది. వాటిని ఉపయోగించుకుని పాఠశాలల అభివృద్ధిని, పిల్లలకు సరైన బోధనను అందించాల్సి ఉండగా జిల్లాలో విషయ వారీ ఉపాధ్యాయుల సర్దుబాటుపై పూర్తి నిర్లక్ష్యం కనిపిస్తోంది. అలాగని మొత్తానికే వదిలేయకపోగా అధికారులు పలుకుబడిని ఉపయోగించి ఉపాధ్యాయులు కోరిన చోట వారికి విధులు కేటాయిస్తున్నారు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండి ఉపాధ్యాయులు ఎక్కువగా ఉన్న పాఠశాలల నుంచి కొరత ఉన్న పాఠశాలలకు పంపించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఫలితంగా పలు బడుల్లో ఉపాధ్యాయులు ఖాళీగా ఉంటే, కొన్ని చోట్ల మాత్రం పని భారంతో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. ఈ విషయం పాఠశాలల వారీగా జిల్లా విద్యాశాఖ అధికారులకు స్పష్టంగా కనిపిస్తున్నా చూస్తూ ఉండిపోతున్నారు గానీ ఏం చేయలేకపోతున్నారు.

తల్లిదండ్రుల ప్రైవేటు బాట

విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండి ఉపాధ్యాయులు అవసరం ఉన్న పాఠశాలలకు ఇతర బడుల నుంచి సర్దుబాటు చేయకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది. ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడానికి ముందుకొచ్చిన తల్లిదండ్రులు పాఠశాలల్లో ఒకరు, ఇద్దరు ఉపాధ్యాయులు ఉండటం చూసి 'మీరిద్దరు చదువు ఎలా చెబుతార'ంటూ వెనుదిరిగి ప్రైవేటు బడి బాట పడుతున్నారు.

◆ పెద్దపల్లి మిగతా 2లో..

పోచంపాడుకు తరలిన తెరాస శ్రేణులు



జెండా ఊపి ప్రారంభిస్తున్న తెరాస నాయకులు సత్యప్రసాద్

గోదావరిఖని, న్యూస్‌టుడే: పోచంపాడ్‌లో గురువారం నిర్వహించిన ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగసభకు రామగుండం ప్రాంతం నుంచి తెరాస శ్రేణులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. శ్రీరాంసాగర్ పునరుజ్జీవ పథకానికి శంకుస్థాపన చేయనున్నందున నిర్వహించే భారీ బహిరంగ సభకు తెరాస నాయకులు, కార్యకర్తలు ఆర్టీసీ బస్సుల్లో బయలుదేరి వెళ్లారు. మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ, డిప్యూటీ మేయర్ సాగంటి శంకర్, జడ్పీటీసీ సభ్యురాలు కందుల సంధ్యారాణి, తెరాస నగరశాఖ అధ్యక్షులు దీటి బాలరాజు, కార్పొరేటర్లు మారుతి, స్టాలిన్‌గౌడ్, అభిషేక్‌రావు, సిహెచ్. శ్రీనివాస్, సాయి, శివానందం, సర్పంచి శ్రీనివాస్, తెరాస నాయకులు శంకర్‌గౌడ్, రమేశ్, సదానందం, పర్వతాలు, గంగరాజు, సన్ని, వినయ్ తదితరులు తరలివెళ్లారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి తెరాస నాయకులు సత్యప్రసాద్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సుల్లో బయల్దేరారు. కార్పొరేటర్ తిరుపతి, తెరాస నాయకులు కిషన్, సింహాచలం, రత్నాకర్, శ్రీధర్, జలపతి, అజీం, భిక్షపతి, వెంకటేశ్వర్లు తదితరులు తరలివెళ్లారు. వీరితో పాటు తెరాస నాయకులు కోరుకంటి చందర్ తదితరులు ఆర్టీసీ బస్సులో బయలుదేరారు.

అధ్యాపకులకు డిజిటల్ తరగతులపై శిక్షణ

మార్కండేయకాలనీ, న్యూస్‌టుడే: గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతుల్లో భాగంగా అధ్యాపకులకు గురువారం శిక్షణ తరగతులు నిర్వహించారు. విద్యార్థులకు డిజిటల్ విధానంలో బోధించే విషయాలు, ఆపరేటింగ్ సిస్టమ్‌పై శిక్షకులు వెంకటేశ్వర్లు అవగాహన కలిగించారు. ప్రిన్సిపల్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

మొక్కల లెక్కలు తేలేనా..!

(మొదటి పేజీ తరువాయి) తవ్విన గ్రామాలకు సకాలంలో మొక్కలు ఎందుకు సరఫరా చేయలేకపోతున్నాం..? అసలు నర్సరీల్లో మొక్కలు అందుబాటులో ఉన్నాయా...? లేవా....? అనే అనుమానాలు తలెత్తడంతో జిల్లా యంత్రాంగం వాస్తవ పరిస్థితిని తెలుసుకునేందుకు రంగంలోకి దిగింది. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటన చేస్తున్నారు. నర్సరీల్లో లెక్కలు తేల్చిన తర్వాత మొక్కలు ఎన్ని ఉన్నాయో...? తేలే అవకాశం ఉంది.



ఇప్పుడు విత్తు నాటితే..

మొక్కలెప్పుడు !

ఈనాడులో ప్రచురితమైన కథనాలు

ఆది నుంచి మొక్కల లెక్కల్లో తేడాలే..!

అటవీ, గ్రామీణాభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన నర్సరీల్లో విత్తు నుంచి మొలకెత్తే వరకు మొక్కల సంరక్షణలో అధికారులు అలసత్వమే కనబరుస్తున్నారు. రెండు శాఖల మధ్య సమన్వయం లోపంతో విత్తనాల కొనుగోలులో అక్రమాలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. జిల్లాలో 77.53 లక్షల మొక్కల పెంపకం కోసం అవసరమైన మొక్కల వేర్లను ఒక్కోదానికి ఒక్కో రూపాయి చొప్పున ఖర్చు చేశారు. గతంలో విత్తనాలు నాటినప్పటికీ సుమారు ఎనిమిది లక్షల సంచుల్లో మొలకెత్తకపోవడంతో వృథాగా ఉన్నాయి. పరిస్థితిని గ్రహించిన అప్పటి పాలనాధికారి రూ. 4 లక్షలతో మొక్కల వేర్లను కొనుగోలు చేసినా ఎలాంటి ఫలితం లేదు. రెండోసారిగా రూ.8 లక్షలతో మొక్కల వేర్లను కొనుగోలు చేశారు. మొదటి నుంచి తేడాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

ఎదుగుదల లేని మొక్కలు ఎందుకు..!

నర్సరీల్లో కనీసం మూడు నుంచి నాలుగు మాసాల వరకు మొక్కలు ఎదగాలి. సుమారు మీటరు ఎత్తు ఉంటేనే మొక్క బతుకుతుంది. గతంలో విత్తిన మొక్కల వేర్లు చనిపోవడంతో జూన్ మాసంలో మళ్లీ అదే సంచుల్లో ఎండిన మొక్కలు తీసి విత్తనాలు చల్లారు. ఇవీ తక్కువ ఎత్తులో ఉండటంతో ప్రజలు తీసుకెళ్లేందుకు వెనుకాడుతున్నారు. చిన్నపరిమాణంలో ఉన్న ఈ మొక్కలు పంపిణీ చేసినప్పటికి ఫలితం లేదు. ఇటీవల జిల్లా సమీక్షలో ఈ అంశంపై మండల స్థాయి అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మొక్కల ప్రగతిని చేరుకోకపోవటానికి ఇదే కారణమని ప్రస్తావించారు.

మొక్కల అక్రమాలపై 'ఈనాడు' ఆనాడే చెప్పింది

జిల్లాలోని నర్సరీల్లో నెలకొన్న మొక్కల అక్రమాలపై మార్చి నుంచి జులై వరకు 'ఈనాడు' వాస్తవ పరిస్థితిని వెలుగులోకి తీసుకొచ్చింది. అప్పటి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోగా కప్పిపుచ్చే ప్రయత్నం చేశారు. 'విత్తు లేదు..మొక్క లేదు', 'హరితం..ఆర్భాటమేనా', 'ఇప్పుడు విత్తునాటితే.. మొక్కలెప్పుడు', 'హరితంలో సమన్వయమేది' అనే కథనాల ద్వారా మొక్కల అక్రమాలను గుట్టు రట్టు చేసింది. నర్సరీల్లో మొక్కల ఎదుగుదల లేదని స్వయానా అధికారులే ఒప్పుకోవడంతో 'ఈనాడు'లో ప్రచురితమైన కథనాలు నిజాలని తేలాయి.

క్షేత్రస్థాయి పర్యటనల్లో అధికారుల బృందాలు

గ్రామాల్లో ప్రణాళికలు రూపొందించిన విధంగా మొక్కలు లేని పరిస్థితి నెలకొనడంతో నర్సరీల్లో అందుబాటులో ఉన్న మొక్కల లెక్కలను తేల్చేందుకు అధికారులు నర్సరీల బాట పట్టారు. గురువారం జిల్లా వ్యాప్తంగా ఉన్న నర్సరీల్లో ఎన్ని మొక్కలు పనికి వస్తాయనే వివరాలను సేకరిస్తున్నారు. అధికారుల పరిశీలనలో ఆసక్తికర విషయాలు వెలుగుచూస్తున్నాయి. సగానికి పైగా మొక్కలు మొలకదశలోనే ఉన్నట్లు గుర్తించారు. ఆగస్టు చివరి వారం వరకు మొక్కలు నాటేందుకు ఉపయోగపడతాయో లేదో అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు నర్సరీల నుంచి మొక్కల సమగ్ర సమాచారం సేకరిస్తుండటంతో అక్రమాల లెక్కల గుట్టు తేలే అవకాశం ఉంది.

సర్కారు బడుల్లో సర్దుబాటు ఊసేదీ..!

(మొదటి పేజీ తరువాయి) మండలం రాఘవాపూర్ ప్రాథమిక పాఠశాలలో 72 మంది విద్యార్థులుంటే ఒకే ఉపాధ్యాయురాలు ఉన్నారు. ఇక్కడ అదనపు ఉపాధ్యాయుల కోసం కోరినప్పటికీ మండల, జిల్లా విద్యాధికారులు పట్టించుకోవడం లేదు.

✤ పాలకుర్తి మండలం ఈసాలతక్కళ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో 80 మంది విద్యార్థులుండగా ఇద్దరు ఉపాధ్యాయులున్నారు. గ్రామంలోని పిల్లల తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి ఇద్దరితో బోధన కష్టమని తిరిగి వెళ్లిపోతున్నారు. ఇదే అదనుగా ఆ గ్రామంలో వెలిసిన ఓ ప్రైవేటు పాఠశాల ఉచితంగా బస్సులు నడుపుతూ పిల్లలను ఆకర్షిస్తోంది. దీంతో ఉపాధ్యాయులు ఏమీ చేయలేకపోతున్నారు. ఈ పాఠశాలకు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని కోరినప్పటికీ మండల, జిల్లా విద్యాధికారుల్లో ఎలాంటి స్పందన లేదు. ఇలా జిల్లాలో పలు పాఠశాలలు ఉపాధ్యాయులు లేక విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండి ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.

సెలవు పెడితే ఇంతే సంగతులు

మహిళా ఉపాధ్యాయినులు ఉన్న చోట మాతృత్వపు సెలవుపై ఆరు నెలల పాటు సెలవులో వెళ్తున్నారు. ఉన్నత చదువులకు, విదేశాలకు వెళ్లడం, ఇతర కారణాలతో ఉపాధ్యాయులు దీర్ఘకాలిక సెలవులపై వెళ్తే వారి స్థానంలో ఇతర పాఠశాలల నుంచి ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కాగా జిల్లాలో అలాంటి ఏర్పాట్లు ఏమీ చేయలేదు. మాతృత్వపు సెలవుపై పలువురు ఉపాధ్యాయినులు వెళ్లగా వారి స్థానంలో ఇతరులను సర్దుబాటు చేసిన దాఖలాలు జిల్లాలో ఎక్కడా లేవు.

✤ పాలకుర్తి మండలం పుట్నూరు గాంధీనగర్ ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులుంటే ఒక ఉపాధ్యాయురాలు 2016 ఆగస్టులో రెండు సంవత్సరాల పాటు ఇన్ సర్వీస్ బీఈడీ చదివేందుకు సెలవుపై వెళ్లారు.

✤ పాలకుర్తి ప్రాథమిక పాఠశాలలో ఓ ఉపాధ్యాయురాలు సెలవుపై విదేశాలకు వెళ్లారు.

✤ ఈ రెండు సందర్భాల్లో జిల్లా విద్యాశాఖ వారికి అనుమతి ఇచ్చింది. అయినప్పటికీ వారి స్థానాల్లో ఉపాధ్యాయులను సర్దుబాటు చేయలేదు. ఇలా పలు పాఠశాలల్లో అర్ధ వేతన, మదింపు వేతన, సాధారణేతర, దీర్ఘకాలిక సెలవులపై వెళ్లిన వారున్నారు. వారి స్థానాల్లో ఉపాధ్యాయుల సర్దుబాట్లు చేయడం లేదు. ఈ విషయాలన్నీ మండల, జిల్లా విద్యాధికారులను తెలిసినా మౌనంగా ఉంటున్నారు.

✤ అదే సమయంలో పలుకుబడి గల ఉపాధ్యాయులకు వారు కోరుకున్న చోటికి సర్దుబాటు చేస్తున్నారు. పాలకుర్తి మండలంలోని ఓ ఉపాధ్యాయిని మంథని మండలంలోని ఓ పాఠశాలకు సర్దుబాటుపై వెళ్లారు.

✤ ఇలా పలు పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు వెళ్లగా దీన్ని అధికారులు సమర్థించుకుంటున్నారు. ఇక్కడ ఉపాధ్యాయులు అధికంగా ఉన్నారు కాబట్టే మరో పాఠశాలకు సర్దుబాటుపై పంపుతున్నామని చెబుతున్నారు. అదే సమయంలో ఇక్కడ విషయ బోధకుల కొరతను మాత్రం పట్టించుకోవడం లేదు.

ఎయిడెడ్ ఉపాధ్యాయులు ఎక్కడ?

రామగుండం నియోజకవర్గంలోని రెండు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు తమ పాఠశాలల్లో పని చేస్తున్న 15 మంది ఎయిడెడ్ ఉపాధ్యాయులను ప్రభుత్వానికి అప్పగించింది. వారిని ఎక్కడ నియమించారో తెలియడం లేదు. రెండు నెలలుగా ఆ ఉపాధ్యాయులు తాము గతంలో పని చేసిన పాఠశాలలకే వెళ్లి వస్తున్నారు. తమను ఏ పాఠశాలలకైనా పంపించాలని వారు కోరుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు.

చెప్పేదొకటి.. చేసేదొకటి!

విద్యాశాఖ అధికారులు ఇప్పటికే రెండుమార్లు బడిబాట కార్యక్రమాన్ని చేపట్టారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామని, ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టామని, నాణ్యమైన బోధన అందిస్తున్నామని చెబుతూ వస్తున్నారు. నిజానికి మౌలిక సదుపాయాలు ఎంత ముఖ్యమో? బోధన కోసం ఉపాధ్యాయుల సర్దుబాటు కూడా అంతే అవసరం. మౌలిక సదుపాయాలు కల్పించి పిల్లల సంఖ్య పెరిగితే వారికి బోధించే వారు ఎవరు? ఈ కనీస విషయాన్ని దృష్టిలో పెట్టుకోకుండా పలు పాఠశాలల ఉపాధ్యాయులపై బోధన భారం పెంచుతున్నారు.

అభ్యసనాభివృద్ధి అమలు ఎలా?

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పూర్తి స్థాయిలో సామర్థ్యాలు పెంపొందించడానికి విద్యాశాఖ తెలుగు, ఆంగ్లంలో చదవడం, రాయడం, గణితంలో చతుర్విద ప్రక్రియలు నేర్పించడం కోసం 60 రోజుల అభ్యసనాభివృద్ధి కార్యక్రమాన్ని(ఎల్‌ఈపీ) చేపట్టింది. దీనిపై ఉపాధ్యాయులకు శిక్షణ కూడా ఇచ్చింది. అయితే ఉపాధ్యాయుల కొరత ఎదుర్కొంటున్న పాఠశాలల్లో ఈ కార్యక్రమం అమలు అంతంత మాత్రంగానే ఉండే అవకాశం ఉంది. ఈ కార్యక్రమంలో పని ఒత్తిడి అధికంగా ఉంటుంది. బోధనాపరమైన ఇబ్బందులు ఏర్పడతాయి.

రెండు నెలలు గడిచినా ఇంకెప్పుడు?

ఉపాధ్యాయుల కొరతను తీర్చేందుకు ఆయా పాఠశాలలకు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని మండల విద్యాధికారులకు చెప్పినట్లు జిల్లా విద్యాధికారి చెబుతున్నారు. 2017-18 విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు కాగా మరో 60 రోజులపాటు అభ్యసనాభివృద్ధి కార్యక్రమం నిర్వహించనున్నారు. అయినప్పటికీ ఉపాధ్యాయుల సర్దుబాటులో విద్యాశాఖ అధికారులు విఫలమయ్యారు. ఈ పరిస్థితితో కొందరు ఉపాధ్యాయులు పాఠశాల నిర్వహణలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉపాధ్యాయుల సర్దుబాటుపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

80 పాఠశాలలను గుర్తించాం:

వెంకటేశ్వర్‌రావు, జిల్లా విద్యాశాఖాధికారి

జిల్లాలో విద్యార్థులు తక్కువగా ఉండి ఉపాధ్యాయులు ఎక్కువగా ఉన్న 80 పాఠశాలలను గుర్తించాం. ఆయా చోట్ల పని చేస్తున్న ఉపాధ్యాయులను విద్యార్థులు ఎక్కువగా ఉన్న, అవసరమైన పాఠశాలల్లో సర్దుబాటు చేయాలని నిర్ణయించి జాబితా కూడా సిద్ధం చేశాం. ఉపాధ్యాయుల సర్దుబాటుకు సంబంధించి అనుమతి ఇవ్వాలని కోరుతూ వారం క్రితం జిల్లా ఇంఛార్జి పాలనాధికారి ద్వారా ప్రిన్సిపల్ చీఫ్ సెక్రెటరీ, విద్యాశాఖకు లేఖ రాశాం. అదే విధంగా కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌కు కూడా లేఖ పంపించాం. ఆదేశాలు ఇంకా రాలేదు. అనుమతి వచ్చిన వెంటనే ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తాం. పాఠశాలల్లో బోధనకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తాం.

కాన్పులు పెరిగినా కోతలే అధికం

(మొదటి పేజీ తరువాయి) వైద్యం అందించే పరిస్థితులు లేకపోవడంతో ఆస్పత్రి వర్గాలు సైతం కోతలకే ప్రాధాన్యమిస్తున్నారు.

అయిదు రెట్లు శస్త్రచికిత్సలే..

రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ప్రసవాల్లో అత్యధికంగా శస్త్రచికిత్సలే ఉంటున్నాయి. గోదావరిఖని ప్రాంతీయ ఆసుపత్రిలో ఈ ఏడాది జులైలో 256 ప్రసవాలు జరగగా అందులో కేవలం 50 మాత్రమే సాధారణ కాన్పులు. అమ్మఒడి, కేసీఆర్ కిట్ల పంపిణీతో ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య అత్యధికంగా పెరిగినప్పటికీ శస్త్రచికిత్సతో జరిగినవే ఎక్కువగా ఉంటున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో కేవలం 136 ప్రసవాలు జరుగగా అందులో 92 శస్త్రచికిత్సలు, 44 సాధారణ ప్రసవాలున్నాయి. అమ్మ ఒడి, కేసీఆర్ కిట్ల పంపిణీతో మే లో 206, జూన్‌లో 225, జులైలో 256 ప్రసవాలు జరిగాయి.

ఈ ఏడాది గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాల వివరాలు

నెల	సాధారణ కాన్పులు	శస్త్రచికిత్స ప్రసవాలు	మొత్తం
జనవరి	54	106	160
ఫిబ్రవరి	44	92	136
మార్చి	50	140	190
ఏప్రిల్	43	120	163
మే	47	159	206
జూన్	50	175	225
జులై	50	206	256
ఆగస్టు (10 నాటికి)	20	86	106



సాధించిన పతకాలతో విద్యార్థులు

తైక్వాండో పోటీలో విద్యార్థుల ప్రతిభ

జ్యోతినగర్, న్యూస్‌టుడే: దిల్లీలో గత నెల 28 నుంచి 31 వరకు జరిగిన జాతీయ తైక్వాండో పోటీల్లో జ్యోతినగర్ కృష్ణానగర్‌కు చెందిన కృష్ణవేణి టాలెంట్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. 56 కిలోల విభాగంలో జి. సాయిప్రణయ్, 32 కిలోల విభాగంలో సీహెచ్. అరవింద రెడ్డి, 48 కిలోల విభాగంలో కె. అర్షద్, 32 కిలోల విభాగంలో తాహాతసీమ్ బంగారు పతకాలు సాధించారు. వారిని పాఠశాల సంచాలకులు వినోద్‌సింగ్, సతీష్ కుమార్‌తోపాటు తైక్వాండో శిక్షకులు మనోజ్ అభినందించారు.

తెరపై ఈనాడు



గోదావరిఖని

రాజేష్ : లై
శ్రీనివాస : నేనే రాజు నేనే మంత్రి
న్యూఅశోక్ : ఫిదా
ఊర్వశీ : జయ జానకి నాయక

పెద్దపల్లి

శ్రీనివాస: జయ జానకీ నాయక
సంగీత: ఫిదా

అంగన్‌వాడీ.. పచ్చదన ఒడి

4 వేల మొక్కలు నాటి సంరక్షించేలా కార్యాచరణ


గత సంవత్సరం బాలసదనంలో నాటగా, ఏపుగా ఎదిగిన పూల మొక్కలు

న్యూస్‌టుడే, మంకమ్మతోట, (కరీంనగర్)

జిల్లాలో కరీంనగర్ అర్బన్, రూరల్, గంగాధర, హుజూరాబాద్ నాలుగు ఐసీడీఎస్ ప్రాజెక్టులున్నాయి.. వాటి పరిధిలో 777 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. ఒక్కో అంగన్‌వాడీ కేంద్రంలో ఐదు మొక్కలు చొప్పున 3885 నాటడంతో పాటు, పాటు మిగిలిన 115 మొక్కలు జిల్లా ప్రభుత్వ అంధులు, చెవిటి, మూగ బాలల పాఠశాల, బాలసదనం ప్రాంగణం, మహిళా వసతిగృహంలో నాటాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు.

ఆదర్శం.. అంధ విద్యార్థులు: వారికి రెండు కళ్లు పనిచేయవు, ప్రకృతి పచ్చ అందాలను వారు చూడలేరు. కాని మాకెందుకులే ఈ హరితహారం అని ఊరుకోలేదు వారు. జిల్లా కేంద్రం సమీపంలోని ప్రభుత్వ అంధుల, చెవిటి మూగ పాఠశాల ప్రాంగణంలో అంధ విద్యార్థులు హరితహారంలో ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు. ప్రకృతి, పర్యావరణం గురించి మాకెందుకులే అనుకొని కళ్లు ఉండి చూడలేని ఎందరో సకలాంగులకన్నా.. అంధత్వంతో ప్రకృతి అందాన్ని చూడకపోయిన మొక్కలు నాటి ఆదర్శంగా నిలుస్తున్నారు వారు.


మొక్కలు నాటాలి.. వాటిని సంరక్షించుకోవాలి, అంగన్‌వాడీ కేంద్రాలు.. హరిత నిలయాలుగా మారాలి అన్న లక్ష్యంగా ముందుకు పోతోంది జిల్లా మహిళా, పిల్లల, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ. వానరాలు వాపస్ పోవాలి.. వానలు వాపస్ రావాలి.. అన్న ముఖ్యమంత్రి కేసీఆర్ మాటలను స్ఫూర్తిగా తీసుకున్న ఐసీడీఎస్ బృందం హరిత హారం విజయవంతం కావడానికి తన వంతు పాత్ర పోసిస్తోంది.

4 : ఐసీడీఎస్ ప్రాజెక్టులు
777 : అంగన్‌వాడీ కేంద్రాలు

పట్టణ ప్రాంత పరిధిలో అడ్డంకులు: అనుకున్న లక్ష్యం ప్రకారం ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో ఐదు మొక్కలకు తక్కువ కాకుండా నాటాలనుకున్న లక్ష్యానికి పట్టణ ప్రాంత అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్ని చోట్ల అవకాశం లేకుండా పోయింది. చాలా కేంద్రాలు స్వతంత్రంగా లేకపోవడం, అద్దె ఇళ్లు కావడంతో మొక్కలు నాటడానికి ఇబ్బందులున్నాయి. అడ్డంకులు ఎదురైనా అనుకున్న లక్ష్యం సాధించాలనే నిర్ణయం మేరకు ఐదు మొక్కలు నాటడం వీలుకాని మొక్కలను, నాటడానికి అవకాశం ఎక్కువగా ఉన్న అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో, అర ఎకరమున్న బాలసదనం ప్రాంగణం, ప్రభుత్వ అంధులు, చెవిటి పాఠశాల తదితర చోట్ల ఎక్కువ మొత్తంలో మొక్కలు నాటాలని నిర్ణయించారు. పట్టణ ప్రాంత కేంద్రాల దగ్గర అవకాశమున్న మేరకే మొక్కలు నాటాలని నిర్ణయించారు.

అనుకున్న లక్ష్యం సాధిస్తాం

- ఎం.శారద, జిల్లా సంక్షేమ అధికారి



జిల్లా వ్యాప్తంగా మా శాఖ ఆధ్వర్యంలో మూడు నెలల కాలంలో 4 వేల మొక్కలు నాటి వాటిని సంరక్షించడం లక్ష్యంగా నిర్దేశించుకున్నాం. ఇప్పటి వరకు 1500 మొక్కలు నాటాం. కొన్ని గ్రామాల పరిధిలో ఇంకా మొక్కలు అందాల్సి ఉంది. మేం నిర్దేశించుకున్న కాలపరిమితిలో 4 వేల మొక్కలు నాటే లక్ష్యం అధిగమిస్తాం. రోజూ జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎన్ని మొక్కలు నాటారు.. వాటి సంరక్షణ కోసం తీసుకున్న చర్యలపై వివరాలు తెప్పించుకొని, తగు సూచనలు, సలహాలు ఇస్తున్నాను.


బాలసదనం ప్రాంగణం ఆవరణలో మొక్కలు నాటుతున్న నగర మేయర్ రవీందర్ సింగ్


రేకుర్తి అంధుల పాఠశాలలో మొక్కలు నాటుతున్న అంధ విద్యార్థులు

సమష్టి భాగస్వామ్యం

లెక్క కోసం మొక్కలు నాటితే సరిపోదని, వాటిని సంరక్షించి పెద్ద చేయాల్సిన బాధ్యత కూడా మనమే తీసుకోవాలని ఐసీడీఎస్ జిల్లా సంక్షేమ అధికారి ఎం. శారద అంగన్‌వాడీ టీచర్లకు ప్రత్యేక సూచనలు ఇస్తున్నారు. మొక్కలను రక్షించడానికి కావాల్సిన ట్రీగార్డుల ఏర్పాటు కోసం స్థానిక ప్రజాప్రతినిధుల సహాయం తీసుకోవాలని, గ్రామ స్థాయిలో సర్పంచి, పట్టణ ప్రాంతాల్లో కౌన్సిలర్, కార్పొరేటర్ల ద్వారా ట్రీగార్డులు సమకూర్చుకోవాలని, నాటిన మొక్కలకు నీరు పోయడాన్ని సమష్టి బాధ్యతగా ప్రచారం చేయాలని వారికి సూచించారు. అందుకోసం అంగన్‌వాడీ టీచర్లు, సహాయకులు, చిన్నారులు, స్థానికులను భాగస్వామ్యం చేయాలని సూచించారు.

రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ ఎంపిక పోటీలు రేపు

మార్కండేయకాలనీ, న్యూస్‌టుడే: సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో సాఫ్ట్‌బాల్ సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలు శనివారం గోదావరిఖని జవహర్‌లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో నిర్వహించనున్నట్లు కరీంనగర్ జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సత్యం తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని బాలురు, బాలికలు పోటీలకు హాజరుకావాలన్నారు. ఉదయం 10 గంటల నుంచి పోటీలు ప్రారంభమవుతాయని, 01-01-2002 తర్వాత జన్మించిన వారు అర్హులన్నారు. పోటీల్లో పాల్గొనే బాల, బాలికలు ఆధార్ కార్డు, వయసు ధ్రువీకరణ పత్రం, ఫొటోలు వెంట తీసుకరావాలన్నారు. ఎంపికైన క్రీడాకారులు త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు.

ఉమ్మడి కౌన్సెలింగ్ తేదీల ప్రకటన

జగిత్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే : తెలంగాణ ఎంసెట్-2017 ర్యాంకుల ఆధారంగా వ్యవసాయ డిగ్రీ, ఉద్యాన, పశుసంవర్ధక మత్స్య డిగ్రీ కోర్సుల్లో చేరికకు ఉమ్మడి కౌన్సెలింగ్ తేదీలను ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ సుధీర్‌కుమార్ విడుదల చేశారు. ఇది వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసిన విద్యార్థులు వారి ర్యాంకులను బట్టి నిర్దేశిత తేదీల్లో కౌన్సెలింగ్‌కు హాజరు కావాల్సి ఉంటుంది. ఈ నెల 28వ తేదీ నుంచి వచ్చే నెల 6 వరకు ర్యాంకులు, రిజర్వేషన్లను బట్టి కౌన్సెలింగ్ జరిపి సీట్లను కేటాయిస్తారు. హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని వర్సిటీ ఆడిటోరియంలో రోజూ ఉదయం 10 గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు జరిపే కౌన్సెలింగ్‌నకు వారివారి ర్యాంకులను బట్టి హాజరు కావాల్సి ఉంటుంది. విద్యార్థులు హాజరు కావాల్సిన తేదీలు, ఫీజులు, రిజర్వేషన్ల వర్తింపు తదితర అన్ని వివరాలను వర్సిటీ వెబ్‌సైట్‌లో పొందుపరచారని, దరఖాస్తు చేసినవారు వెబ్‌సైట్‌లో చూసుకుని కౌన్సెలింగ్‌కు వెళ్లాలని పొలాస వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాంరెడ్డి సూచించారు.



నది ఒడ్డున.. నిర్లక్ష్యం నీడన!

న్యూస్‌టుడే, ధర్మపురి: ధర్మపురి వద్ద గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు నిత్యం వందలాది మంది భక్తులు వస్తుంటారు. శ్రావణ మాసంలో ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉంటోంది. కాగా భక్తులకు వసతులు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారు. నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో గత పుష్కరాల సందర్భంగా పది వరకు మహిళా భక్తులు దుస్తులు మార్చుకునేందుకు తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేశారు. వీటిలో చాలా వరకు బాగానే ఉన్నాయి. కొద్దిపాటి మరమ్మతులు చేస్తే సరిపోతుంది. నిత్యం వచ్చే భక్తులకు ఇవి ఎంతో సౌకర్యవంతంగా ఉంటాయి. గత ఏడాది వరదల సమయంలో కొట్టుకుపోయిన వాటిని పంచాయతీ వారు బయటకు తీసి తాత్కాలికంగా నది ఒడ్డున ఏర్పాటు చేశారు. అయితే వాటిని వినియోగంలోకి తెచ్చే విషయమై దృష్టి పెట్టలేదు. ఇప్పటికైనా షెడ్లకు మరమ్మతు చేసి వినియోగంలోకి తేవాల్సిన అవసరం ఉంది.

'వారసత్వ ఉద్యోగాలపై శాసనసభలో తీర్మానం'

యైటింక్లయిన్‌కాలనీ : సింగరేణి సంస్థలో వారసత్వ ఉద్యోగాలపై ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలంగాణ బొగ్గుగని కార్మికసంఘం ప్రధానకార్యదర్శి కెంగర్ల మల్లయ్య అన్నారు. గురువారం ఆర్జీ-2 డివిజన్‌లోని జీడీకే-7ఎల్‌ఈపీ గని ఆవరణలో నిర్వహించిన ద్వార సమావేశంలో ఆయన మాట్లాడుతూ వారసత్వ ఉద్యోగాల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందని, త్వరలోనే కార్మికులకు తీపి కబురు అందుతుందన్నారు. అలాగే ఈ ఆర్థిక సంవత్సరం కార్మికులకు రావాల్సిన లాభాల వాటా అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుందని, దీని కోసం త్వరలో తాము ముఖ్యమంత్రిని కలువనున్నట్లు పేర్కొన్నారు. చిత్తశుద్ధ ఉన్న జాతీయ సంఘాలు కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందం చేసుకొని రావాలని, లేకుంటే కార్మికులే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఐలి శ్రీనివాస్, కె. సత్యనారాయణరెడ్డి, స్వామి, ప్యారామియ్యా పాల్గొన్నారు.

పెద్దపల్లి

సంఘాలు- నియామకాలు

సుల్తానాబాద్, న్యూస్‌టుడే: భాజపా యువమోర్చ పెద్దపల్లి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్‌గా ఏగుర్ల శైలేందర్‌ను నియమిస్తున్నట్లు గురువారం జిల్లా అధ్యక్షులు కోట రాంరెడ్డి నియామకపత్రం ఇచ్చారు. సుగ్లాంపల్లికి చెందిన మామిండ్ల రాకేష్‌ను తెలంగాణ యువజన సంఘాల సమితి సుల్తానాబాద్ మండలాధ్యక్షులుగా నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు విజయ్‌కుమార్ పేర్కొన్నారు.

రుణ యూనిట్లు మంజూరు

ఎలిగేడు, న్యూస్‌టుడే: ఎలిగేడు మండలానికి 27 ఎస్సీ కార్పొరేషన్ రుణ యూనిట్లు మంజూరయినట్లు ఎంపీడీవో సుధాకర్ తెలిపారు. ఎలిగేడు స్టేట్ బ్యాంకు పరిధిలో 18 యూనిట్లు, సుల్తాన్‌పూర్ స్టేట్ బ్యాంకు పరిధిలో 5, గర్రెపల్లి తెలంగాణ గ్రామీణ బ్యాంకు పరిధిలో రెండు, పెద్దపల్లి తెలంగాణ గ్రామీణ బ్యాంకు పరిధిలో రెండు యూనిట్ల చొప్పున మంజూరయ్యాయని చెప్పారు. వ15లోపు మీసేవా కేంద్రాల్లో ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

సంక్షేమం నూరుశాతం...పారిశుద్ధ్యమే సమస్యాత్మకం

ప్రాంతం: ముదామీస్ట్రీట్, ముత్యాలపోచమ్మవాడ, బాలజీనగర్ ప్రాంతాలు

జనాభా: 1788
ఓటర్లు: 1225
ప్రధాన సమస్య: మురికి కాలువలు

కాలనీ కబుర్లు

11వ వార్డులో పరిస్థితి

పెద్దపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలను అమలు చేయడం, సంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చటంలో ఈ వార్డు పట్టణంలో మొదటి స్థానంలో ఉంది. ఈ వార్డులో నూరుశాతం మరుగుదొడ్ల నిర్మాణం జరిగింది. ఇంటింటికి నల్లాకనెక్షన్లు తీసుకోవడం ద్వారా కాలనీవాసులు పూర్తిస్థాయిలో పరిణితి సాధించారు. అదేవిధంగా అందరికీ ఆహారభద్రత కార్డులను కూడా పంపిణీ చేశారు. వార్డులోని ప్రతి వీధి కూడా సీసీ రోడ్డుగా అభివృద్ధి చెందింది. అయితే మురికి కాలువల పరిస్థితే అత్యంత దయనీయంగా ఉంది. శిథిలమైన కాలువలకు తోడు, పందుల బెడద, దోమల తీవ్రత కూడా ఎక్కువగానే ఉంది. మంచినీటి సరఫరా అస్తవ్యస్తంగా ఉంది. నల్లాలో తరుచు మురికినీరు వస్తుందని కాలనీవాసులు చెబుతున్నారు. లీకేజీ సమస్య కారణంగానే మురికినీటి సమస్య ఉత్పన్నమవుతోంది. పదేళ్ల క్రితం నిర్మించిన సీసీ రోడ్లు కంకర తేలి ధ్వంసమయ్యాయి.



వార్డులో మురికి కాలువల దుస్థితి



ముత్యాల పోచమ్మ వాడలో రోడ్డును తవ్వేయడంలో ఏర్పడ్డ గోతులు

వీటిని పరిష్కరిస్తేనే సమస్యలకు మోక్షం

1. ముత్యాల పోచమ్మవాడలో మురికి కాలువలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. అదే విధంగా టెలిఫోన్ కేబుల్ కోసం తవ్విన గుంతలు పూడ్చకపోవడంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు.

2. ముదామీ స్ట్రీట్, మొగల్‌పురా, బాలజీనగర్ ప్రాంతంలో మురికి కాలువలు దెబ్బతిన్నాయి. ఇందిరానగర్ నుంచి బాలాజీనగర్ వైపు వచ్చే మురికి కాలువలు చిన్నవిగా ఉండడంతో వర్షం కొడితే మురికినీరు రోడ్డెక్కుతుంది.

3. వార్డులో దోమలు, పందుల బెడద కూడా ఎక్కువగానే ఉంది. ప్రధాన వ్యాపారకేంద్రమైన జెండాను ఆనుకొని వెళ్లుతున్న ఈ వార్డులో మురికి కాలువలపై వ్యాపారులు కప్పులు వేయడం వల్ల కూడా వరదనీరు కాలువల్లో చేరకుండా రోడ్డు పైకి వెళ్లుతుంది.

4. లీకేజీ సమస్య కారణంగా నల్లాలల్లో తరుచు మురికి నీరు వస్తుంది.

5. వీధి దీపాలు సమస్య కూడా ఉంది. ప్రధాన వీధుల్లో మినహా చిన్న వీధుల్లో విద్యుత్తు దీపాల ఏర్పాటుపై నగర పంచాయితీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.

కాలువలను బాగుచేయాలి



సయ్యద్ రజీయోద్దీన్

వార్డులో మురికి కాలువల పరిస్థితి అధ్వానంగా ఉంది. ఎప్పుడో నిర్మించిన పూరాతన కాలువలు శిథిలమయ్యాయి. వాటి స్థానంలో కొత్తవి నిర్మించేందుకు నగరపంచాయితీ అధికారులు పట్టించుకోవడం లేదు. అదే విధంగా నల్లాలలో తరుచు మురికినీరు వస్తుంది. పైప్‌లైన్ లీకేజీతో ఈ సమస్య ఏర్పడింది. వీటిని బాగుచేయడంలో అధికారులు పట్టించుకోవడం లేదు.

కాలువల సమస్య పరిష్కారానికి కృషి



సైఫ్‌ఖాన్ తబ్రేజ్, వార్డు సభ్యుడు

వార్డులో మురికి కాలువల సమస్య తీవ్రంగానే ఉంది. నిధుల కొరత కారణంగా రూ. 12 లక్షల్లో పలు కాలువలను అభివృద్ధి చేశాం. మరో రూ. 20 లక్షలతో పూర్తిస్థాయిలో కాలువలను ఆధునీకరిస్తే వార్డులో సమస్యలన్నీ పరిష్కారమవుతాయి. రోడ్లు, తాగునీటి సమస్యలు లేవు. వీధిదీపాల పరిస్థితిని మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకుంటాను.

పందుల సమస్య ఎక్కువ



–రియాజొద్దీన్

మురికి కాలువలను తరుచు శుభ్రం చేయకపోవడంతో పందుల తీవ్రత పెరిగిపోతుంది. దీంతో దుర్గంధం వ్యాపిస్తుంది. దోమలతో వివిధ రకాల వ్యాధులు వ్యాపిస్తున్నాయి. దోమల నివారణకు ఫాగింగ్ చేయాల్సి ఉండగా నెలలో ఒకసారి కూడా చేపట్టడం లేదు.



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మిద్దెరాములు జయంతి వేడుకలు

ఐత్‌రాజ్‌పల్లి(సుల్తానాబాద్), న్యూస్‌టుడే: ఒగ్గుకథ కళాకారులు స్వర్గీయ మిద్దెరాములు జయంతి వేడుకలు గురువారం ఐత్‌రాజ్‌పల్లిలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మడ్డి సాయి కిషోర్ పాల్గొన్నారు.



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కార్యకర్తలు

దిష్టిబొమ్మ దహనం

పెద్దపల్లిపట్టణం, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లోని ఒక ప్రైవేటు కళాశాల సిబ్బంది మానసిక వేధింపులు తాళలేక ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన శ్రావ్య అనే విద్యార్థి మరణం పట్ల పెద్దపల్లిలో ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక అంబేడ్కర్ విగ్రహం ఎదుట కార్పొరేట్ కళాశాలల దిష్టిబొమ్మను దహనం చేసి నినాదాలు చేశారు. తెరాస ప్రభుత్వం కార్పొరేట్ విద్యాసంస్థలకు వత్తాసు పలకడంతో తరచూ ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు. వెంటనే సదరు విద్యార్థినికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిపెల్లి రవీందర్, దిలీప్, నేతాజీ, ప్రశాంత్, రాజ్‌కుమార్, రాకేశ్ పాల్గొన్నారు.



బొంతకుంటపల్లిలో మొక్కలు పంపిణీ చేస్తున్న పోలీసులు

మొక్కలు పంపిణీ చేసిన పోలీసులు

బొంతకుంటపల్లి(సుల్తానాబాద్), న్యూస్‌టుడే: హరితహారం మూడో విడతలో భాగంగా గురువారం బొంతకుంటపల్లిలో పోలీసులు ఇంటింటికి పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచి ఆసరి రాజయ్య, పోలీసులు రవీందర్‌రెడ్డి, గౌరయ్య పాల్గొన్నారు.

శివుపల్లి(ఎలిగేడు): హరితహారంలో భాగంగా గురువారం శివుపల్లిలో స్వశక్తి సంఘాల మహిళలకు ఐకేపీ సీసీ ఆనంద్ మొక్కలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరు ఇంటింటా మొక్కలను నాటుకొని సంరక్షించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామైక్య మహిళా సంఘం అధ్యక్షురాలు సృజన, వీవో జ్యోత్స్న పాల్గొన్నారు.



కొమిరలో చిన్నారులకు మాత్రలు వేస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది

నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

జూలపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను గురువారం పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో వేశారు. మండలంలో 1-19 ఏళ్లలోపు 5265 విద్యార్థులుండగా 4365 మందికి మాత్రలు ఇచ్చారు. దీంతో 82 శాతం మంది విద్యార్థులకు మాత్రలు అందాయి. మిగిలిన విద్యార్థులకు ఈనెల 23న మాత్రలు వేయనున్నారు. ఈ వైద్యాధికారి లక్ష్మిప్రసన్న, మండల విద్యాధికారి గంగాధర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సరస్వతి, సీహెచ్‌వో నాగరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఓదెల: జాతీయ నులిపురుగుల నివారణ దినాన్ని పురస్కరించుకుని ఓదెల మండలంలోని ఆయా గ్రామాల్లో వైద్య ఆరోగ్య సిబ్బంది గురువారం నులిపురుగుల నివారణకు మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులతోపాటు ఇంటింటికి తిరిగి చిన్నారులకు మాత్రలు అందజేశారు. వైద్య ఆరోగ్య సిబ్బంది రవీంద్రకుమార్, అంజన్న, క్రిష్టియానా, కిషోరి, సాగర్ పాల్గొన్నారు.

ఎలిగేడు: మండలంలో 2680 మంది పిల్లలు ఉండగా 2369 మందికి నివారణ మాత్రలను వేసినట్లు, మిగతా 311 మందికి ఈనెల 23న పంపిణీ చేస్తామని ఆరోగ్య పర్యవేక్షకులు గంగమరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఉపాధ్యాయులు, ఆశాకార్యకర్తలు ఉన్నారు.

విద్యార్థి దశ నుంచే నైతిక విలువలు పెంపొందించుకోవాలి

ఓదెల, న్యూస్‌టుడే: ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో మానవ సంబంధాలు మృగ్యమై నైతిక విలువలు నశించిపోతున్నాయని సర్పంచి ఆకుల మహేందర్ పేర్కొన్నారు. మిషన్ ఎథిక్ ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన నీతి కథల పోటీల్లో గురువారం పాల్గొని ఆయన మాట్లాడారు. మానవుడు సాంకేతికంగా, సామాజికంగా ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నా రాను రాను మానవతా దృక్పథాన్ని కోల్పోయి నైతిక విలువలు పాటించే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థి దశ నుంచే నైతిక విలువలు పెంపొందించే కార్యక్రమంలో భాగంగా మిషన్ ఎథిక్ ఇండియా ఆధ్వర్యంలో నీతి కథల పోటీల నిర్వహణ చేపట్టడం అభినందనీయమన్నారు. తన వంతుగా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో పోటీల నిర్వాహకులు శేఖర్ మాట్లాడుతూ దేశంలోని బీహార్, హర్యానా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని పాఠశాలల్లో నైతిక విలువలు పెంపొందించడమే లక్ష్యంగా ఎథిక్ ఇండియా ఆధ్వర్యంలో అక్కడి ప్రభుత్వాలచే అధికారిక ఉత్తర్వులు వెలువరించినట్లు పేర్కొన్నారు. మన రాష్ట్రంలో ఇటీవల విద్యాశాఖ మంత్రిని కలిసి ప్రభుత్వ ఆధ్వర్యంలో నీతి కథల పోటీల నిర్వహణకు విన్నవించగా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. ఈ యేడాది దేశవ్యాప్తంగా 1 లక్ష పాఠశాలల్లో పోటీలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కేజీవీబీ, ఓ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు పోటీల్లో పాల్గొని చక్కని నీతి కథలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఇంఛార్జీ విద్యాధికారి బి.లింగయ్య, ఎస్‌వో మాధవి పాల్గొన్నారు.



కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో నీతి కథలు చెబుతున్న విద్యార్థిని

కంటి వైద్య శిబిరానికి స్పందన

పెద్దపల్లిపట్టణం: పెద్దపల్లి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదల కోసం లయన్స్‌క్లబ్ రేకుర్తి లయన్స్ కంటి ఆస్పత్రి వైద్యుల బృందంతో అమర్‌చంద్ కల్యాణ మండపంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరంలో వంద మందికి పరీక్షలు చేసి 28 మందికి ఆపరేషన్ అవసరమున్నట్లు గుర్తించారు. అనంతరం వీరిని రేకుర్తి ఆస్పత్రికి తరలించారు. వీరికి ఉచితం ఆపరేషన్‌తోపాటు వసతి, భోజనం సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జోన్ ఛైర్మన్ రాజగోపాల్, మాజీ క్లబ్ గవర్నర్ టీవీరావు, బాలకిషన్ జాకోటియా, దక్షిణమూర్తి, కనకయ్య పాల్గొన్నారు.

పెద్దపల్లి

బస్సులు రాక విద్యార్థులకు ఇబ్బందులు

జూలపల్లి: ముఖ్యమంత్రి సభకు బస్సులను తరలించడం వల్ల బస్సులు రాక విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని తెదేపా నాయకులు చొప్పరి సంతోష్ ఆరోపించారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ బస్సు రాకపోవడంతో పెద్దాపూర్‌లోని ఆదర్శ పాఠశాలకు విద్యార్థులు రాలేదన్నారు. విద్యార్థులు రోడ్డ మీదకు వచ్చి బస్సు కోసం వేచి చూశారని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం పని చేయాల్సింది పోయి విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవడం సరికాదన్నారు. ఆయన వెంట నరేశ్, సురేశ్, వంశీ, రమేశ్ పాల్గొన్నారు.

అభివృద్ధి వైపు అడుగులేస్తున్న తారుపల్లి

సమస్యలను పరిష్కరించాలని వినతి

తారుపల్లి(కాల్వశ్రీరాంపూర్), న్యూస్‌టుడే: కాల్వశ్రీరాంపూర్ మండలం తారుపల్లి అభివృద్ధి వైపు అడుగులేస్తోంది. గ్రామంలో 80 శాతం ప్రజలు వ్యవసాయమే జీవనాధారంగా పంటలు పండిస్తున్నారు. వర్షాలు బాగా పడినప్పుడే పంటలు పండుతాయి. సాగునీరు లేకపోవటం ఇబ్బందిగా ఉంది. సాగు, తాగునీరు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటే గ్రామం మరింతగా అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

గ్రామ ప్రాధాన్యం...

గ్రామంలో 487 కుటుంబాలకుగాను 1677 మంది జనాభాలో 1209 మంది ఓటర్లు ఉన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలు, చౌకధరల దుకాణం ఉంది. రైతులు వ్యవసాయ బావుల వద్ద పత్తి, వరి పంటలు పండిస్తున్నారు. ముగ్గురు ఉపాధ్యాయులు, సింగరేణి ఉద్యోగులున్నారు.

★ గ్రామ పంచాయతీ ఏర్పడినప్పటి నుంచి సర్పంచులుగా గోపాలకిషన్‌రావు, ఆముదాల ఆనందం, ఆముదాల మొగిళి, మాడేత్తుల లక్ష్మి, గాజనవేన సదయ్య పనిచేయగా ప్రస్తుత సర్పంచి మాడేత్తుల లక్ష్మి పనిచేస్తున్నారు.


తారుపల్లి గ్రామం

గ్రామ సమస్యలు...

★ గ్రామానికి తారురోడ్డు ప్రభుత్వ పాఠశాల వరకే ఉంది. గ్రామ ప్రధాన రహదారికి సీసీ రోడ్డు లేకపోవడంతో వర్షం కురిస్తే ప్రజలు కాలినడక నడవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మురికి కాలువలు లేకపోవడంతో మురుగు రోడ్లపైకి వస్తుంది.

★ అంతర్గత రహదారులు నాలుగు ఉన్నాయి. తారుపల్లి నుంచి మీర్జంపేట, తారుపల్లి నుంచి మల్యాల, తారుపల్లి నుంచి చిన్నరాతుపల్లి, తారుపల్లి నుంచి కిష్టంపేట గ్రామాల దారులున్నా మరమ్మతులు చేయలేదు. పిచ్చి మొక్కలు ఉండడంతో ప్రజలు కాలినడకతో పోవడానికి ఇబ్బందులు పడుతున్నారు.

★ గ్రామానికి తారు రోడ్డు ఉన్నా బస్సు సౌకర్యం లేక ప్రజలకు ప్రైవేటు వాహనాలే దిక్కు. తారుపల్లి నుంచి మీర్జంపేటకు తారురోడ్డు నిర్మిస్తే ఆర్టీసీ అధికారులు బస్సు నడిపేందుకు సిద్ధంగా ఉన్నారని గ్రామస్థులు తెలుపుతున్నారు.

★ గ్రామంలో రైతులు చెరువులు, కుంటలను ఆధారం చేసుకొని పంటలు పండిస్తారు. మూడు సంవత్సరాలుగా వర్షాలు లేకపోవడంతో పంటలు వేయలేదు. గత సంవత్సరం వర్షాలు ఆలస్యంగా రావటంతో ఒక యాసంగి పంట మాత్రమే సాగు చేయడంతో ఆర్థికంగా అభివృద్ధి చెందలేకపోతున్నారు.

★ గ్రామ శివారులోని నక్కలవాగుపై చెక్‌డ్యాం నిర్మించి ఎత్తిపోతల పథకం ద్వారా నక్కలవాగు నింపితే పంటలకు దోపసలుకు నీళ్లు అందుతాయని రైతులు భావిస్తున్నారు.

★ మీర్జంపేట మానేరువాగులో మంచినీటి బావి ఉంది. మానేరు పూర్తిగా ఎడారిగా మారడంతో మంచినీటి బావి ఎండిపోయింది. గ్రామానికి మంచినీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



సీసీ రోడ్లు నిర్మించాలి -భైరం రామచంద్రం

గ్రామంలో మట్టి రోడ్లతో ఇరువై సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. చిన్నపాటి వర్షం కురిసినా బురదమయంతో కాలినడకతో నడవలేకపోతున్నాం. ప్రభుత్వాలు మారినా మా ఊరు మాత్రం మారటంలేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామంలో సీసీ రోడ్లు, మురుగు కాలువలు నిర్మించాలి.



మంచినీటి కొరత తీర్చాలి -బొల్లి సదానందం

గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రమౌతుంది. మాకు మంచి నీటి బావి మీర్జంపేటలోని మానేరు వాగులో ఉంది. మానేరు ఎండిపోవడంతో మాకు తాగునీరు రెండు మూడురోజులకోసారి వస్తున్నాయి. జిల్లాస్థాయి అధికారులు, ఎమ్మెల్యే స్పందించి మా గ్రామానికి తాగు నీరందించేందుకు మానేరులోని బావిని మరింత లోతుగా తవ్వించి తాగునీరు అందించాలి.



నక్కలవాగులపై చెక్‌డ్యాం నిర్మించాలి -లసెట్టి మొగిళి

గ్రామ శివారులో ప్రవహిస్తున్న నీటిని నిల్వచేస్తేనే రైతులకు పంటలు పండి కడుపు నిండ తిండి దొరుకుతుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో రైతులకు ఖరీఫ్ పంట కూడా చివరిదశలో ఎండి పోయి పెట్టిన పెట్టుబడులురాక అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. పాలకులు, అధికారులు చొరవ తీసుకొని నక్కలవాగుపై చెక్‌డ్యాం నిర్మించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాం.



గ్రామానికి బస్సు రావాలి -ఆముదాల ఎల్లయ్య

గ్రామానికి తారురోడ్డు నిర్మించిన ప్రభుత్వం బస్సు నడిపించకపోవడంతో ప్రయాణం చేయడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. దూరప్రాంతాలకు వెళ్లాలంటే ప్రైవేటు వాహనాలే దిక్కవుతున్నాయి. అధికారులు, పాలకులు స్పందించి సుల్తానాబాద్, పెద్దపల్లి నుంచి కాల్వశ్రీరాంపూర్ నుంచి తారుపల్లి మీదుగా మీర్జంపేట నుంచి జమ్మికుంట వరకు బస్సులు నడిపించాలి.

‘విద్యాసంస్థల బంద్‌కు సహకరించాలి’

ఎలిగేడు, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా శుక్రవారం నిర్వహించ తలపెట్టిన విద్యాసంస్థల బంద్‌కు సహకరించాలని మాదిగ విద్యార్థి సమాఖ్య జిల్లా కన్వీనర్ గోస్కి శంకర్ పేర్కొన్నారు. గురువారం ఎలిగేడులో విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వాల దృష్టికి తీసుపోయేందుకే విద్యాసంస్థల బంద్‌కు రాష్ట్ర సంఘం పిలుపునిచ్చిందని చెప్పారు.

ఓదెల ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా సత్తయ్య

ఓదెల, న్యూస్‌టుడే: ఓదెల ఇంఛార్జి ఎంపీడీవోగా బి.సత్తయ్య గురువారం బాధ్యతలు తీసుకున్నారు. ఇంతకు ముందు ఇంఛార్జి ఎంపీడీవోగా పనిచేసిన బి.రవీందర్‌ను హరితహారం కార్యక్రమంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు ఇంఛార్జి పాలనాధికారి ప్రభాకర్‌రెడ్డి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈవోఆర్డీ సత్తయ్యకు ఇంఛార్జి ఎంపీడీవోగా బాధ్యతలు అప్పగించారు.

ఈజీఎస్ ఏపీవోగా శ్వేత

ఓదెల మండల ఈజీఎస్ ఏపీవోగా శ్వేత గురువారం బాధ్యతలు తీసుకున్నారు. ఇంతకుముందు ఏపీవోగా పనిచేసిన సదానందం విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన నేపథ్యంలో సస్పెన్షన్‌కు గురికాగా ఈసీగా పనిచేస్తున్న శ్వేతకు ఏపీవోగా బాధ్యతలు అప్పగించారు.


ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదుట కార్యకర్తల నిరసన

కళాశాలల బంద్ విజయవంతం

పెద్దపల్లిపట్టణం, న్యూస్‌టుడే: పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం అఖిల భారత విద్యార్థి తలపెట్టిన కళాశాలల బంద్ పెద్దపల్లిలో విజయవంతమైంది. ఈ మేరకు ఆభావిప కార్యకర్తలు జిల్లా కేంద్రంతోపాటు గ్రామీణప్రాంతాల్లోని పలు కళాశాలలను మూసివేయించారు. బంద్ సందర్భంగా పెద్దకల్వల మదర్‌థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులను బయటకు పంపించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వెళ్లి విద్యార్థులు తరగతులు బహిష్కరించగా కళాశాల ఎదుట కార్యకర్తలు నిరసన తెలిపారు. ట్రినిటీ ఇంజినీరింగ్ కళాశాల ఎదుట సైతం కార్యకర్తలు నిరసన తెలిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉపకార వేతనాలను విడుదల చేయడంతోపాటు టీఎస్‌పీఎస్సీని రద్దు చేయాలన్నారు. డిగ్రీలో పెంచిన ఫీజులను తగ్గించి, ఫీజు నియంత్రణ చట్టం అమల్లోకి తీసుకురావాలని కోరారు. జిల్లా కన్వీనర్ శ్రీధర్, శరత్, విక్రమ్, సాయిరాం, రహమాన్, రాజు, సాయి, నవీన్, వంశీ, సుమంత్ పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్: విద్యార్థుల సమస్యల పరిష్కారానికి వినతి పత్రం ఇచ్చేందుకు వెళ్లిన విద్యార్థులపై లాఠీఛార్జీతోపాటు అక్రమంగా పెట్టిన కేసులకు నిరసనగా రాష్ట్రవ్యాప్త బందులో భాగంగా శ్రీరాంపూర్‌లో ఆభావిప శ్రేణులు గురువారం బందు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పాలకులు విద్యారంగాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేస్తు న్నారని విమర్శించారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక డిగ్రీ, జూనియర్ కళాశాలలు బంద్ చేశారు. మండల కన్వీనర్ రాగుల రాజ్‌కుమార్, బీసగోని సాయికృష్ణ, రవితేజ, కల్యాణ్, శ్రీకాంత్, రాజు, వేణు, శ్యాం, రాజేశ్, హరీష్ పాల్గొన్నారు.

ఏబీవీపీ కళాశాలల బంద్ సంపూర్ణం

సుల్తానాబాద్, న్యూస్‌టుడే: కళాశాలల్లో నెలకొన్న పలు సమస్యల సాధన, ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరుతూ గురువారం ఏబీవీపీ ఆధ్వర్యంలో సుల్తానాబాద్‌లో నిర్వహించిన కళాశాలల బంద్ సంపూర్ణమైంది. కళాశాలల యాజమాన్యం, విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేశారు.



తహసీల్దార్‌కు వినతి పత్రమిస్తున్న ఉద్యోగులు

పాత పెన్షన్ వర్తింపజేయాలంటూ వినతి

జూలపల్లి, న్యూస్‌టుడే: కంట్రిబ్యూటరీ పెన్షన్‌ను రద్దు చేసి పాత పెన్షన్ వర్తింపజేయాలంటూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఉద్యోగులు తహసీల్దార్ పద్మావతికి వినతి పత్రమిచ్చారు. 2004 నుంచి నియమితులైన ఉపాధ్యాయులు, ఉద్యోగులకు కంట్రిబ్యూటరీ పెన్షన్‌ను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఉద్యోగంలో చేరిన తర్వాత కొందరు ఉద్యోగ విరమణ పొందగా మరి కొందరు చనిపోయారని వారి కుటుంబాలకు పెన్షనరీ బెనిఫిట్స్ స్వల్ప మొత్తంలో అందాయన్నారు. నెలకు రూ. 2 వేలలోపే పెన్షన్ చెల్లిస్తున్నారని, పాత పెన్షన్ వర్తింపజేస్తే రూ.10 వేలకు తగ్గకుండా పెన్షన్ వచ్చేదని తెలిపారు. పాత పెన్షన్‌ను వర్తింపజేస్తు ఉద్యోగులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఎస్టీయు, పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘాల నాయకులు మహేందర్‌రెడ్డి, అనంతరెడ్డి, ఆంజనేయులు, నరేశ్, ప్రకాశ్‌లు సంఘీభావం తెలిపారు. ఇందులో డీటీఎఫ్, యుటీఎఫ్, బీటీఎఫ్ సంఘాల నాయకులు వెంకటేశ్వర్లు, జనార్దన్‌రావు, శ్రీశైలం, సత్యనారాయణరావు, అంజన్‌బాబు, ఉద్యోగులు ప్రకాశ్, శరత్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సభకు తరలిన శ్రేణులు

జూలపల్లి, న్యూస్‌టుడే: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవ పథకం శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి సభకు జూలపల్లి మండలం నుంచి తెరాస శ్రేణులు గురువారం తరలివెళ్లాయి. పెద్ద మొత్తంలో కార్యకర్తలు, నాయకులు బస్సుల్లో, కార్లలో తరలివెళ్లారు. వెళ్లిన వారిలో జూలపల్లి పీఏసీఎస్ అధ్యక్షుడు నల్ల మనోహర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ జి.రఘువీర్ సింగ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పాటకుల అనిల్, వైస్ ఛైర్మన్ కంది చొక్కారెడ్డి, పొట్టాల మల్లేశం, కొట్టె రాజయ్య, నరసింహారెడ్డి ఉన్నారు.


ఓదెల: నిజామాబాద్ జిల్లాలోని పోచంపాడులో సీఎం కేసీఆర్ తలపెట్టిన ఎస్సారెస్పీ పునరుజ్జీవ బహిరంగ సభ కార్యక్రమానికి ఓదెల మండలంలోని ఆయా గ్రామాల నుంచి గురువారం తెరాస శ్రేణులు, రైతులు తరలివెళ్లారు. సభకు వెళ్లిన వారిలో ఎంపీపీ గట్టు రమాదేవి, ఏఎంసీ ఛైర్మన్ గుండేటి ఐలయ్యతోపాటు ఆయా గ్రామాల నాయకులు రాపోలు హనుమంతరావు, ఆది


సుల్తానాబాద్ నుంచి తరలివెళ్తున్న తెరాస నాయకులు

మధుసూదన్‌రావు, కావటి రాజు, మ్యాడగోని శ్రీకాంత్, ఐలయ్య, జలపతిరెడ్డి, కర్ణాకర్, కేశవరెడ్డి, లింగమూర్తి, కుమార్, మల్లయ్య, శంకరయ్య ఉన్నారు.

సుల్తానాబాద్: తెరాస నాయకులు, కార్యకర్తలు, రైతులు భారీగా తరలివెళ్లారు. దాదాపు 20 బస్సులు, పలు వాహనాల్లో సుమారు 1500 మంది తరలివెళ్లారు. గ్రామాల వారీగా బస్సుల్లో తాగునీరు, అల్పాహారం, భోజనం సమకూర్చుకొని బయల్దేరారు. పార్టీ మండలాధ్యక్షులు బాలాజీరావు, నాయకులు శ్రీగిరి శ్రీనివాస్, క్యాదాసి చంద్రమౌళి, తిప్పారపు దయాకర్, పడాల అజయ్, సూరశ్యాం, బుర్ర శ్రీనివాస్ తరలివెళ్లారు.

ఎలిగేడు: శ్రీరాంసాగర్‌లో పునరుజ్జీవన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభకు గురువారం ఎలిగేడు నుంచి తెరాస సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తరలివెళ్లారు.


జూలపల్లి మండలం నుంచి వెళ్తున్న నాయకులు

EENADU CLASSIFIEDS

AUTOMOTIVE

VEHICLES FOR SALE

Green Honda Offering Exchange Cars for Sale @ Reasonable Price, Mahindra Logan DLS, 1.3K Driven, 2008 Model. S Biege Colour, insurance available for more details Contact: 9100032923

BUSINESS SERVICES

BUSINESS OFFER

శ్రీ అన్నయ్ క్యాండిల్స్ ట్రైనింగ్ ఉచితం కొవ్వొత్తులు చెప్పై. రోజు 3,000 సంపాదించుకోవచ్చు. అచ్చు మైనము మేము ఇస్తాము. No Charges. ✆ 07338784267, 09790852975.

సత్యదేవ - ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. నెలకు 20 వేలు పైగా ఆ॥, ముడిసరుకు ఇచ్చి తయారైనవి కొంటాం, 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. ✆ 77995 18807.

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే ఉంటూ పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు, Govt. రిజిస్ట్రేషన్. సాయి విగ్నేష్ ఏజెన్సీస్, ✆ 99630 02088.

మంచి వ్యాపార అవకాశం. 5-30% డిస్కౌంట్‌తో మీకు నచ్చిన బ్రాండెడ్ కిరాణా పొందండి. రికమెండ్ ద్వారా అధిక ఆదాయం. స్టాకిస్టులు కావలెను. ✆ 81063 38009, 98480 67455.

READYMADE & TEXTILES

***భారీ డిస్కౌంట్** ఆఫర్* ముందెప్పుడు లేనివిధంగా సారీస్, రెడిమేడ్స్, మెటీరియల్స్, టాప్స్‌పై హోల్‌సేల్ ధరల కంటే తక్కువ ధరలకే, స్టాక్ క్లియరెన్స్ సేల్, వీకెంట్ ప్రత్యేక ఆఫర్ (Aug 10 - Aug 16) స్టాకు ఉన్నంతవరకే. బ్రాండెడ్ ఇన్నర్‌వేర్ & లెగ్గింగ్‌లపై భారీ తగ్గింపు. సుప్రియ ఫ్యాషన్స్, క్రిస్టియన్ కాలనీ, కరీంనగర్. ✆ 95021 32576.

HEALTH CARE

AYURVEDIC

మావద్ద అన్ని రకాల వ్యాధులకు గ్యారంటి చికిత్స చేసి ఆయుర్వేద మందులు ఇవ్వబడును. సంప్ర॥ ఖాన్ సాప్ అహ్మద్‌పుర, KNR పాత శిశుమందిర్ స్కూల్ దగ్గర. సెల్: 90303 83427.

MARRIAGE SERVICES

మీ జీవితాంతం తోడుంటారనుకున్న జీవిత భాగస్వామి దూరమయ్యారని చింతించకండి. 1వ, 2వ, లేట్ మ్యారేజ్‌లకు & అన్ని కులాల పెండ్లి సంబంధాలకై సంప్ర॥ హరిహర మ్యారేజ్ బ్యూరో, KNR. Cell: 98496 51552.

PERSONAL CLASSIFIEDS

LOST

MA.Matheen S/o Abdulmazeed p.s.no: G4480607 బొమ్మకల్ to కరీంనగర్‌కి వెళ్ళేమార్గమధ్యంలో పాస్‌పోర్ట్ పోయినది. దొరికినవారు సంప్రదించవలెను. Cell: 90144 89687.

REAL ESTATE

HOUSE FOR SALE

శామీర్‌పేట దగ్గర విల్లాప్లాట్స్ & HMDA గేటెడ్ కమ్యూనిటీలో 2 BHK ఇండిపెండెంట్ ఇండ్ల ధర రూ॥ 24 లక్షలు. 80% బ్యాంక్ లోన్‌తో సేల్‌కు కలవు. స్కైవే, జీనోమ్ వ్యాలీ, Hyd. ✆ 77020 16545.

PLOT FOR SALE

Medchal Open Plot 518 Sq.Yards behind Bus depot, West Face, 15,000/- per Sq.Yds, Negotiable. Phone: 93910 02354, Con: 8 am to 9 pm.

వరంగల్ హైవే బీబీనగర్, నిమ్స్, రైల్వే Hub దగ్గరలో కే॥ 2.77 లక్షలకే అన్ని డె॥తో చుట్టూ 10 అడుగుల గోడతో 24 శ్రీగంధం మొక్కలతో ప్లాట్స్: 9246117999

అతివేగంగా అభివృద్ధి చెందుతున్న యాదగిరిగుట్టలో సకల సౌకర్యాలు గల హైవే ఫేసింగ్ లే అవుట్స్‌లో ప్లాట్లు కలవు. EMI సదుపాయం కలదు. (ఏజెంట్లు కావలెను) ✆ 9052055666

కరీంనగర్‌లోని కోర్టు ఎదురుగా, గోపీకృష్ణ ఫంక్షన్ హాల్ వెనకాల ఒక గుంట (25x44, 122 Yads) సర్వే నం. 1305 లో గల ప్లాట్ నం. 83 అమ్మకమునకు కలదు. సం॥ 7893325924.

JOBS

Urgently required for Angels: Hair, Skin & Body Care. Well Experienced Doctors (BHMS)/ Physiotherapist/ Dieticians/ Managers/ Counsellors/ Front Office Executive. Qualifification: Any Graduation. Therapist: Inter or Degree. All above Positions only for Females. Contact: 88866 22229, 88866 33339, 99481 13699. Email: hr@angelsclinic.in

Wanted to teach Higher Biology, Computers, IIT Faculty for E/M. Near Varahaswamy Temple, Bommakal Road, Karimnagar. ✆ 95026 51843, 99856 48964.

Wanted Relationship Manager For Life Insurence Company Qly: Any Degree + 2years Any Sales Experiance, Salary: 18000-25000/-, + Inct. Cell: 80748 40929.

URGENT Req: Sales Managers in Star Health Ins. Co. Your area wise. Good Salary+ Incentives. ✆ 7799558844/ 7799323478.

Wanted Lecturers For Degree Subject English,Botany,Zoology Intrested Candidates .SLN Degree College Gundlapally. 99899 18782, 99634 59280.

Wanted Computer Faculty Degree College in Vemulawada. Contact: 97030 85715.

Urgent Openings for Data Entry Jobs & also home based (Part/Full Time) Work available. Interview on 11th & 12th Aug. For details Cont: 95159 78913, 73302 35852.

Wanted (Female) Telecallers ,Good Communication Skills in Telugu & English Must. Cont: 95056 29580, 99080 82077.

ప్రముఖ మెడికల్ షాపులో మెడికల్ అనుభవం కల్గిన రిటేల్ షాపులో కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. Cell: 84998 13755.

లక్ష్మీ గార్మెంట్స్‌లో పనిచేయుటకు (Male) వర్కర్స్ కావలెను. అడ్రస్ ఆశోక్‌నగర్ KNR. Cell. 98660 30739.

కరీంనగర్‌లోని హాస్పిటల్స్‌కు అర్జెంటుగా స్థానిక సెక్యూరిటీ గార్డులు కావలెను. సివిల్ హాస్పిటల్ వెనుక మ్యాక్స్‌క్యూర్ హాస్పిటల్. జి.రఘురామ్. సంప్ర॥ 96668 77880.

కరీంనగర్‌లోని వాటర్ ప్లాంట్‌లో పనిచేయుటకు ఆటోడ్రైవర్స్ & హెల్పర్స్ కావలెను. ఉచిత భోజనం + రూం ఫ్రీ. సెల్: 7032522474, 7032524277.

ప్రముఖ ఇన్సూరెన్స్ కంపనీలో పనిచేయుటకు రిలేషన్-షిప్ మేనేజర్స్ (M/F) కావలెను. Exp/ఫ్రెషర్స్. Qua: ఇంటర్/ ఆపైన. సాలరీ Negotiable. సంప్ర: ✆ 96189 65719.

ప్రముఖ రియల్ఎస్టేట్ కంపెనీ Hyderabadలో మార్కెటింగ్ చేయుటకు M/F Manager & ఏజెంట్లు కావలెను. మంచిజీతం+ కమీషన్. ఉచిత వసతి కలదు. ✆ 9652603300, 9581380134.

పతంజలి వస్తువులు మార్కెటింగ్ మరియు సప్లై చేయుటకు అనుభవం గల వ్యక్తులు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. శ్రీ గణేష్ ఎంటర్‌ప్రైజెస్. వాసవి కన్యకా పరమేశ్వరి గుడి ప్రక్కన అశోక్‌నగర్, కరీంనగర్.

రాఘవ ఆటో ఫైనాన్స్‌లో సేల్స్ ఎక్స్‌క్యూటివ్స్ కావలెను. KNR, JGL, HZB అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత కోతిరాంపూర్ KNR. Cell: 76808 80496, 91009 02180.

బ్రిటానియా ఏజెన్సీలో పనిచేయుటకు సేల్స్‌మెన్, హెల్పర్, డ్రైవర్ (లైసెన్స్ గల) కావలెను. సంప్ర॥ N.N. గార్డెన్ దగ్గర, అశోక్‌నగర్, కరీంనగర్.

బట్టల షాపులో పనిచేయుటకు అర్జంటుగా సేల్స్‌మెన్స్/ సేల్స్‌గర్ల్స్ & హెల్పర్స్ కావలెను. అనుభవం గలవారికి ప్రాధాన్యత. శ్రీ మాధురి సిల్క్స్ & సారి సెంటర్, మదీన కాంప్లెక్స్ దగ్గర, ఉస్మాన్‌పుర, కరీంనగర్.

మా అకాడమి కొరకు అనుభవం కలిగిన వార్డెన్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ (Male+Unmarried) అర్జెంటుగా కావలెను. Qly: ఏదైనా డిగ్రీ. తేజస్ డిఫెన్స్ అకాడామి కరీంనగర్. సెల్: 81063 10960.

S.K.V.R కంపెనీలో పనిచేయుటకు BSc (కెమిస్ట్రీ), ITI ఆల్‌ట్రేడ్స్, హెల్పర్స్ ప్యాకింగ్ బాయ్స్ సూపర్‌వైజర్స్, లేడిటెలికాలర్స్ కావలెను. జీతం:10000 To 17000/-PM డైరెక్ట్ ✆ 9553650060/ 9553633437

HYD 5 స్టార్ హోటల్‌లో పనిచేయుటకు హెల్పర్స్, సర్వీస్ బాయ్స్ కావలెను. జీతం: 6వే- 12వేలు. Age: 18-25 రూం+ మీల్స్ ఫ్రీ. బస్‌పాస్ ఫ్రీ. ✆ 9581678034/ 8639879970

మా ఇంట్లోనే ఉండి ఇంటిపని మరియు వంటపని చేయుటకు ఏ బాదరబందీ లేని ఆడ పనిమనిషి కావలెను. ఉచిత భోజనం + వసతి + జీతం ఇవ్వబడును. సంప్ర: ✆ 93900 41555, KNR.

SWAS సంస్థ నందు జాబ్ చేయుటకు స్త్రీ/పు లు కావలెను. వయస్సు: 20-35 సం॥లోపు. Q : డిగ్రీ, జీ : Rs. 10,000/-. సంప్ర : 8790549373, 8790549779.

శంషాబాద్ ఏయిర్‌పోర్ట్ (Orion PVT Ltd) నందు పనిచేయుటకు ట్రాలీ ఆపరేటర్స్ కావలెను, అర్హత 7th to ఇంటర్ జీతం+ OTలు కలవు, వివరాలకు సంప్ర: 9133154411, 9133151177.

డ్రైవర్స్ కావలెను: Boost, Horlics ఏజెన్సీలో స్టాక్ సప్లై చేయటానికి ఆటో డ్రైవర్స్ & హెల్పర్స్ కావలెను. కరీంనగర్ లోకల్‌వారు మాత్రమే. Cont: 98850 58881, 98857 84900.

హరిత హోటల్‌లో పనిచేయుటకు సెక్యూరిటిగార్డ్స్ కావలెను. వివరాలకు మా ఆఫీస్ నందు సంప్రదించగలరు. Cell: 70753 44571, 94400 48454, 81062 41702.

కరీంనగర్ పట్టణంలో ఇంట్లో వంటచేయుటకు మరియు పాపను చూసుకోనుటకు డే/నైట్ వర్క్ చేయుటకు 30సం॥లలోపు ఎటువంటి భాదరబంధి లేని BC కులములకు చెందిన లేడీ కావలెను. నెలకు 10,000/- జీతం. సెల్: 95057 04834.

కరీంనగర్‌లో కరీంనగర్ సిటి సూపర్ మార్కెట్‌లో పనిచేయుటకు ఆడవారు ప్యాకింగ్ గర్ల్స్, క్యాషియర్ అర్జెంట్‌గా కావలెను. సంప్రదించండి: 99635 31141.

Amezing Shoppe online సంస్థ కొరకు డెలివరి డిలర్స్ కావలెను. Salary: 30,000/- వరకు సంపదించుకోవచ్చును. Cell:89196 55332.

MARKETING / SALES

ప్రముఖ హౌజింగ్ ప్రాజెక్ట్‌లో స్త్రీ/పు పార్ట్/ఫుల్ టైంగా పనిచేస్తూ నెలకు మంచి ఆదాయాన్ని పొందండి. VRS, Retd, LIC, చిట్‌ఫండ్స్, లోన్ ఏజెంట్లు, RMP డాక్టర్లు కరీంనగర్‌లో సంప్రదించగలరు. సెల్: 95159 79010.

J.S.R. గ్రూప్ సన్‌సిటీ యాదగిరిగుట్ట, వరంగల్ హైవేలో రియల్ ఎస్టేట్ మార్కెటింగ్‌కు టీమ్‌లీడర్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం+కమీషన్+ఇన్సెంటీవ్స్ ఇవ్వబడును. Ph: 7799893899

యాదగిరిగుట్ట HMDA మా నూతనవెంచర్‌లో మార్కెటింగ్‌కు టీంలీడర్స్, ఎగ్జిక్యూటివ్స్ M/F, Rtd/Pvt. గృహిణులకు ఆదాయం. హబ్సిగూడ. ✆ 8008152222/ 9849311600.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నేరెళ్ల ఘటనపై సీబీఐ విచారణ జరిపించాలి

- మంత్రి కేటీఆర్ రాజీనామా చేయాలి
- సుప్రీంకోర్టులో పోరాడుతాం
- రాష్ట్ర ప్రజా సంఘాల ఐకాస ఛైర్మన్ గజ్జెల కాంతం



బాధితులతో మాట్లాడుతున్న గజ్జెల కాంతం

వేములవాడ, న్యూస్‌టుడే: నేరెళ్ల ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం సీబీఐతో విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రజాసంఘాల ఐకాస ఛైర్మన్ గజ్జెల కాంతం డిమాండ్ చేశారు. వేములవాడలో చికిత్స పొందుతున్న నేరెళ్ల బాధితులను గురువారం ఆయన పరామర్శించారు. వారితో మాట్లాడిన అనంతరం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూలీ పని చేసుకుంటూ బతుకుతున్న సామాన్య దళితులను, బీసీలను జిల్లా ఎస్పీ విశ్వజిత్ కులం పేరుతో దూషిస్తూ పోలీసులు ఇష్టారాజ్యంగా చిత్రహింసలు పెట్టి థర్డ్ డిగ్రీ ప్రయోగించారన్నారు. వారు చనిపోతారని భావించిన పోలీసులు జైల్‌కు పంపారని ఆరోపించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో ఇసుక మాఫియాకు 43 మంది చనిపోతే స్పందించని ప్రభుత్వం, ఇసుక లారీ దహనమైతే స్పందించి అక్రమంగా కేసులు పెట్టారన్నారు. నేరెళ్ల ఘటనపై సుప్రీంకోర్టుకు వెళ్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై నమ్మకం లేదన్నారు. సీబీఐతో సామాన్యులకు సరైన న్యాయం జరుగుతుందన్నారు. బహిరంగ సభ కోసం అనుమతులు ఇవ్వడం లేదన్నారు. బాధితులను పరామర్శించిన కేటీఆర్‌కు నెల పది రోజుల తర్వాత ఘటన వివరాలు తెలిసి పరామర్శకు వచ్చానని బాధితులతో మంత్రి చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తన నియోజకవర్గంలో ఏం జరుగుతుందో తెలియని మంత్రి భేషరతుగా రాజీనామా చేయాలన్నారు. సిరిసిల్ల ప్రజలు ఓటేస్తేనే కేటీఆర్ మంత్రి అయ్యారని, మంత్రి కేటీఆర్‌కు ప్రజలపై ప్రేమలేదన్నారు. తెలంగాణ ప్రజలను చంపెయ్యడం, అక్రమ కేసులు పెట్టేందుకు దృష్టి పెట్టారని ప్రజలపైన దృష్టి పెట్టలేదని విమర్శించారు. నేరెళ్ల ఘటన జరిగాక మంత్రి మూడు సార్లు సిరిసిల్ల నియోజకవర్గంలో పర్యటించారని బాధితులను మాత్రం పలకరించకపోవడం దారుణమన్నారు. నియోజకవర్గ ప్రజలను పట్టించుకోని మంత్రి రాజకీయాలకు పనికిరారన్నారు. ఎంజీఎం వైద్యులపై నమ్మకం లేదన్నారు. ప్రభుత్వానికి భయపడి అనుకూలంగానే రిపోర్టులు ఇస్తారని ఆరోపించారు. గాయాలు మానుతున్న క్రమంలో వైద్యులు పరిశీలిస్తే ఇన్ని రోజులు అనుభవించిన నొప్పి ఎలా తెలుస్తుందన్నారు. నేరెళ్ల ఘటన జాతీయస్థాయికి తీసుకెళ్లి రాష్ట్రంలో జరుగుతున్న అక్రమాలు, అన్యాయాలు, రాజరిక పాలనపై రాష్ట్రపతికి, కేంద్ర హోంశాఖకు ఫిర్యాదు చేస్తామన్నారు. బడుగు, బలహీన వర్గాల కోసం మరో ఉద్యమానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే సామాజిక న్యాయం వస్తుందనుకుంటే దొరల పాలన వచ్చిందన్నారు. ఆయన వెంట స్థానిక ప్రజాసంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.

ప్రజలను తప్పుదారి పట్టించేందుకే ప్రాజెక్టులపై ప్రచారం



మాట్లాడుతున్న శ్రీధర్‌బాబు

పెద్దపల్లి, న్యూస్‌టుడే: 'కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టులే నిర్మించలేదు..రైతులకు సాగునీరంటే తెలియదనే రీతిలో ప్రజలను తప్పుదారి పట్టించేందుకు ముఖ్యమంత్రి ప్రచారం సాగిస్తున్నారని' మాజీ మంత్రి శ్రీధర్‌బాబు ఆరోపించారు. పెద్దపల్లిలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తమప్రభుత్వ పాలన సమయంలో చేపట్టిన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు రీడిజైనింగ్ పేరుతో ప్రజాధనం వృథా చేస్తున్నారని చెప్పారు. మేడిగడ్డ నుంచి ఎస్సారెస్పీ ప్రాజెక్టులోకి నీటిని పంపింగ్ చేయడానికి ఎంత వ్యయం అవుతుంది..? ఎంత కరెంటు అవసరమవుతుందనే అంశాలపై ప్రభుత్వానికి స్పష్టత లేదన్నారు. గోదావరినది ఎగువ ప్రాంతంలో మహారాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టులను నిర్మించడంతోనే ఎస్సారెస్పీ నిర్వీర్యమవుతుందని, భవిష్యత్తులో ప్రాణహిత ఎగువ ప్రాంతంలో అక్కడి ప్రభుత్వం ప్రాజెక్టులు కడితే పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకే తమ్మడిహట్టి వద్ద ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు తమ ప్రభుత్వం రూపకల్పన చేసిందని చెప్పారు. ముఖ్యమంత్రి స్వార్థప్రయోజనాలకు ప్రజాధనం వృథా చేస్తున్నారని చెప్పారు. తమ ప్రభుత్వం నిర్మించిన ఎల్ఎండీ ప్రాజెక్టుతో ఆర్థికమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న హుజురాబాద్ నియోజకవర్గానికి సాగు, తాగునీటిని, వరంగల్, సిద్దిపేటలకు తాగునీటిని తమ ప్రభుత్వమే ఇచ్చిందని ఆయన చెప్పారు. నిజామబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలను సస్యశ్యామలం చేసేందుకు వరదకాలువ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఇవన్నీ కూడా ఎస్సారెస్పీ ఆయకట్టును స్థిరీకరణ కోసం తమ ప్రభుత్వం చేపట్టిన పథకాలుగా ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తూర్పుగోదావరి కంటే ఎక్కువ వరిపంటను పండించే విధంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎదిగేందుకు తమ ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులే దోహదపడ్డాయని చెప్పారు. ఇవేవి పట్టని ముఖ్యమంత్రి తమ పాలన కంటే ముందు రైతులు పంటలే పండించలేదనే విధంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు దుయ్యబట్టారు. నాయకులు ఈర్ల కొంరయ్య, వేముల రాంమూర్తి, శశిబూషన్‌కాచే, మంథని నర్సింగ్, మల్లారెడ్డి పాల్గొన్నారు.

నా ప్రాణాలు లెక్క చేయకుండా ఉద్యమిస్తా..

సీఎం కేసీఆర్‌కు మాజీ ఎంపీ పొన్నం బహిరంగ లేఖ

సుభాష్‌నగర్ : జిల్లా నుంచి తరలిపోతున్న ప్రాజెక్టుల సాధన కోసం నా ప్రాణాలు లెక్క చేయకుండా ఉద్యమిస్తానని కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు గురువారం రాసిన బహిరంగ లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో నా పాత్రను శభాష్ అని ప్రకటించిన మీకు.. ఈ రోజు జిల్లా అభివృద్ధికి చేస్తున్న పోరాటం కన్పించకపోవడం జిల్లా ప్రజల మనసు నొచ్చుకుంటోంది. వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వద్ద దివంగత నేత కాకా విగ్రహావిష్కరణ సందర్భంగా కోరడం జరిగిందని.. అయినా మూడేళ్లుగా పట్టించుకోవడం లేదని వివరించారు. నేను ఎంపీగా ఉన్న సమయంలో ప్రభుత్వాసుపత్రిలో ప్లేట్‌లెట్స్ సపరేటర్ కోసం రూ.30లక్షలు నిధులు కేటాయించానని, ఆసుపత్రికి అనుబంధంగా కేంద్ర నిధులతో నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేసి అదే ఆసుపత్రిలో 150 పడకలతో మాతా శిశు సంరక్షణ కేంద్రం ఏర్పాటుకు రూ.20కోట్లు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. మరింత మెరుగైన సేవల కోసం వైద్య కళాశాల కోసం అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డిని కోరగా మంజూరు చేశారని, అప్పటి కలెక్టర్ స్మితాసబర్వాల్ దీనికి అవసరమైన 350 పడకల ఆసుపత్రి, శాతవాహన యూనివర్సిటీ పరిధిలో ఎల్ఎండీ దగ్గర 20 ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయిస్తూ ప్రతిపాదనలు పంపించారని తెలిపారు. ఉద్యమ సమయంలో ఈ ప్రక్రియకు బ్రేక్ పడగా.. రాష్ట్ర ఏర్పాటు జరిగిందని, మొదటిసారి సీఎం కేసీఆర్ 2014లో కరీంనగర్‌కు వచ్చి మెడికల్ కళాశాల మంజూరు చేసేందుకు ప్రకటన చేశారని. ఇప్పటికి ఎన్ఓసీ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని వివరించారు. అందుకే నేను ఆమరణ నిరాహార దీక్ష చేపట్టానని తెలిపారు. నిరాహారదీక్షను అపహాస్యం చేస్తూ మంత్రి ఈటల రాజేందర్ మాట్లాడటం, గతంలో మీ సీఎం తిరస్కరించారని పేర్కొనడం జిల్లా ప్రజలను మోసం చేయడమేనని వివరించారు. గత ప్రభుత్వం తిరస్కరించినట్లయితే ఆ పత్రాలు బహిర్గతం చేయాలని కోరారు. సీఎం మెడికల్ కళాశాల ప్రకటించి, ఎన్ఓసీ ఇచ్చే వరకు పోరాటం కొనసాగిస్తానని ఆ లేఖలో పేర్కొన్నారు.

నేడు ఆలయంలో ఆర్జిత సేవలు రద్దు

వేములవాడ, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం నుంచి సోమవారం వరకు ఆలయంలో ఆర్జిత సేవలను రద్దు చేస్తున్నట్లు ఆలయ ఈవో దూస రాజేశ్వర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం నుంచి భక్తుల రద్దీ అధికంగా ఉండటం వల్ల ఆలయంలో భక్తులకు గర్భగుడి ప్రవేశాలు రద్దు చేసి లఘు దర్శనం అమలు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు సహకరించాలని కోరారు.

యాంత్రీకరణ, సూక్ష్మ సేద్యానికి రూ.20 కోట్లు

● ఊరడింపేనా.. అమలు చేస్తారా..?

● దరఖాస్తుల స్వీకరణకు సన్నద్ధం

న్యూస్‌టుడే, కలెక్టరేట్

జిల్లాకు వ్యవసాయ యాంత్రీకరణ, బిందు, తుంపర సేద్యానికి ప్రభుత్వం నిధులు కేటాయించింది. వ్యవసాయ యాంత్రీకరణకు రూ.7.33 కోట్లు కేటాయించగా బిందు, తుంపర సేద్యానికి రూ.15 కోట్లు కేటాయించింది. ప్రతిసారీ కేటాయింపులు ఊరడిస్తున్నా.. క్షేత్రస్థాయికి చేరేది మాత్రం అరకొరే.. గత సంవత్సరం వ్యవసాయ యాంత్రీకరణకు రూ.9 కోట్లు కేటాయించగా రైతులకు చేరింది మాత్రం రూ.కోటి మాత్రమే. ఈ నేపథ్యంలో వ్యవసాయ యంత్రాంగం కార్యాచరణ, ఉన్నతాధికారుల పర్యవేక్షణ పక్బందీగా ఉంటేనే నిధులు ఖర్చు చేసే పరిస్థితులున్నాయి. లబ్ధిదారుల ఎంపిక నుంచి వారికి పరికరాలు, యంత్రాలు చేరేవరకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడితేనే సరి లేకుంటే నిధులు వెనక్కి మళ్లడం ఖాయం. గత అనుభవాల క్రమంలో అధికారులు తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టి రైతాంగానికి కొండంత అండగా నిలవాల్సిన అవసరముంది.

రైతు బృందాలకు అత్యధిక ప్రాధాన్యత

వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో రైతు బృందాలను ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గతంలో ఈ విధానమున్నప్పటికీ సదరు నిధులు మిగిలేవి.. ప్రచారం లేకపోవడంతో ఆసక్తి ఉన్న రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఎకరాకు రూ.8 వేల పెట్టుబడితో పాటు క్లస్టర్ పరిధిలో రైతు భవనం, రైతు మిత్ర సంఘాలను పునర్వ్యవస్థీకరిస్తున్న తరుణంలో రైతు బృందాలకు అధిక ప్రాధాన్యత నిస్తూ నిధులు కేటాయించింది. రూ.7.33కోట్లలో రూ.3 కోట్లు దీనికే కేటాయించగా మిగతావి ట్రాక్టర్లు, పరికరాలు, సస్యరక్షణ పరికరాలు, పవర్‌టిల్లర్స్, కోత యంత్రాలు, టార్పాలిన్ కవర్లు, సోలార్ ఫెన్సింగ్‌కు కేటాయించారు.



తుంపరకే నిధులెక్కువ.. బిందు లేనట్టేనా..!

ఉద్యాన శాఖ ద్వారా బిందు, తుంపర పరికరాల కోసం ప్రభుత్వం రూ.13 కోట్లు కేటాయించగా అందులో అత్యధికం తుంపర పరికరాలకే కేటాయించడం ఆందోళనకు గురిచేస్తోంది. 360 ఎకరాల్లో తుంపర పరికరాలు మంజూరు కాగా 30 ఎకరాలకు మాత్రమే బిందు సేద్య పరికరాలను కేటాయించారు. వాస్తవానికి తుంపర కన్న ఎక్కువ బిందు సేద్యానికే రైతులు మొగ్గుచూపుతున్నారు. ఏటా వస్తున్న దరఖాస్తుల్లో బిందు సేద్యానికి వేలల్లో దరఖాస్తులు వస్తే తుంపరకు మాత్రం పదుల సంఖ్యలో దరఖాస్తులొచ్చాయి. ఈ నేపథ్యంలో బిందు పరికరాలకు నిధులు కేటాయించాల్సిందిపోయి తుంపరకు ప్రాధాన్యతనివ్వడం విమర్శలకు తావిస్తోంది. అయితే మరో వారంలో బిందు పరికరాలకు నిధులొస్తాయని అధికారులు వెల్లడించారు. మీసేవ దరఖాస్తులను స్వీకరిస్తామని వివరించారు.

ఆర్థిక సంవత్సరంలోగా ఖర్చయ్యేనా..!: మార్చి నుంచి మార్చి వరకు ఆర్థిక సంవత్సరంగా ఉండేది ఇకపై జనవరి నుంచి జనవరి ఆర్థిక సంవత్సరంగా పరిగణించాలని కేంద్రం ఆదేశించింది. తదనుగుణంగా అమోదముద్ర పడటం లాంఛనమే. ఈ క్రమంలో అంగ్ల సంవత్సరాది ప్రకారం నిధులను ఖర్చు చేయాలంటే మరో నాలుగు నెలలు మాత్రమే సమయముంది. ఈ లోపు వచ్చిన నిధులను డివిజన్లవారిగా అలాట్‌మెంట్ చేయడం, మండలం వారీగా నిధులను కేటాయించడం ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి దరఖాస్తులను యుద్ధ ప్రాతిపదికన దరఖాస్తులను స్వీకరిస్తేనే నిధులు ఖర్చవనున్నాయి. ఏ మాత్రం ఏమరుపాటుగా వ్యవహరించినా వచ్చిన నిధులు వెనక్కి వెళ్లే అవకాశాలు ఉన్నాయి.

రాయితీ గరిష్ఠం రూ.5 లక్షలు

వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో ఎస్సీ, ఎస్టీలకు రాయితీని గరిష్ఠంగా రూ.5లక్షలుగా నిర్ణయించారు. ఇతర వర్గాలకు రూ.4లక్షలు రాయితీ ఇవ్వాలని నిర్ణయించారు. గతంలో మాదిరిగానే రూ.2లక్షలలోపు విలువ గల యంత్రాలకు ఏడీఏ పరిధిలో, రూ.2 లక్షలు దాటితే జిల్లా కమిటీ పరిధిలో లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. మొత్తంగా 50 శాతం రాయితీతో ట్రాక్టర్లు, వరికోత యంత్రాలు, తదితర పరికరాలు అందజేయనున్నారు. మ్యానువల్ దరఖాస్తులతో అక్రమాలు చోటుచేసుకోవడంతో గత సంవత్సరం నుంచి మీ సేవ ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. సదరు విధానంలో దరఖాస్తులను స్వీకరించనున్నామని అధికారులు వెల్లడించారు. అయితే ప్రతి మండలానికి సామాజికవర్గం వారీగా పరికరాలు కేటాయిస్తుండగా సదరు విధానం కాకుండా లాటరీ విధానం చేపట్టాలని రైతులు కోరుతున్నారు. కూలీ ఖర్చులు తడిసిమోపెడవుతున్న క్రమంలో యంత్రాలు, పరికరాల మంజూరుకు సామాజిక వర్గాల వారీగా రిజర్వేషన్ అమలు చేయడం శోచనీయం. నిధుల మంజూరు అనంతరం దరఖాస్తులను స్వీకరిస్తామని జిల్లా వ్యవసాయ అధికారి వాసిరెడ్డి శ్రీధర్ వివరించారు.

పురుగు మందు తాగి విద్యార్థిని ఆత్మహత్య

కాల్వశ్రీరాంపూర్, న్యూస్‌టుడే: పురుగుల మందుతాగి విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు మండలంలోని వెన్నంపల్లికి చెందిన బియ్యాల సౌమ్య (17) పెద్దపల్లిలోని ఓ కళాశాలలో ఇంటర్ విద్యనభ్యసిస్తుంది. సౌమ్య కొద్ది సంవత్సరాలుగా కడుపునొప్పితో బాధపడుతుండగా ఈనెల 8న నొప్పి తీవ్రత భరించలేక పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే కరీంనగర్‌లోని ఓప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో గురువారం మృతిచెందింది. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


ఆత్మహత్యకు పాల్పడ్డ సౌమ్య

తనిఖీల్లో పేలుడు పదార్థాలు లభ్యం

వెల్గటూరు, న్యూస్‌టుడే: కంకర క్వారీలు, క్రషర్లలో అడుగడుగునా అక్రమాలు ఆగడం లేదు. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా వెల్గటూరు మండలం కిషన్‌రావుపేటలో నిల్వ చేసిన అమ్మోనియా, జిలెటిన్ పూసలు స్వాధీనం చేసుకుని రెండు రోజులు గడవక ముందే విచ్చలవిడిగా పేలుడు పదార్థాలు లభ్యమవుతున్నాయి. మండలంలోని ఎండపల్లి క్రాస్‌రోడ్డు వద్ద గురువారం సాయంత్రం పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా కంప్రెషర్ ట్రాక్టర్‌లో పేలుడు పదార్థాలు లభ్యమయ్యాయి. ఒర్సు కృష్ణ, గొనాల అనిల్ అనే ఇద్దరు వ్యక్తులు 30 ఎలక్ట్రానిక్ డిటోనేటర్లు, 30 జిలెటిన్ స్టిక్స్ అక్రమంగా తరలిస్తూ పట్టుబడ్డారు. దీంతో ట్రాక్టర్ సహా వీరిద్దరి అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేశ్వర్‌రావు తెలిపారు.


పోలీసులు స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాలు, కంప్రెషర్ ట్రాక్టర్

రూ.2.54 లక్షల విలువైన గుట్కాలు స్వాధీనం

గోదావరిఖని: గోదావరిఖని పట్టణంలో అక్రమంగా నిల్వ చేసిన రూ.2.54 లక్షల విలువైన గుట్కాలను ఒకటో పట్టణ రాణా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురిపై కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక మారుతినగర్‌కు చెందిన వెంటం సదానందం వద్ద రూ.1.23 లక్షల విలువ చేసే గుట్కాలు, చంద్రశేఖర్‌నగర్‌కు చెందిన మట్టపర్తి శ్రీనివాస్ వద్ద రూ.1.29 లక్షల విలువ చేసే గుట్కాలు, మార్కండేయకాలనీకి చెందిన తలకోటి సాంబయ్య వద్ద రూ.2,880 విలువ చేసే గుట్కాలను స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఒకటో పట్టణ సీఐ కృష్ణ తెలిపారు.

కుక్కల దాడిలో 20 గొర్రెలు మృతి

గొల్లపల్లి: గొల్లపల్లి మండలం రాపల్లి గ్రామానికి చెందిన యాదరవేని కొంరయ్యకు చెందిన గొర్రెల మందపై కుక్కలు దాడి చేయడంతో 20 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. బాధితుడి కథనం ప్రకారం కొంరయ్య రోజులాగే బుధవారం గొర్రెలను మేతకు తీసుకెళ్లి తీసుకొచ్చాడు. ఇంటి వద్దనే రాత్రి మంద ఏర్పాటు చేసుకుని చుట్టూ ఇనుప జాలీలు ఉంచాడు. గురువారం తెల్లవారుజామున ఊర కుక్కలు జాలీలపై నుంచి మందలో దూకి దాడి చేయడంతో 20 గొర్రెలు, మేక మృతి చెందగా 10 గొర్రెల వరకు గాయపడ్డాయి. గొర్రెల కళేబరాలను జిల్లా గొర్రెల మేకలు, పెంపకందారుల సంఘం అధ్యక్షులు కచ్చు కొంరయ్య పరిశీలించి బాధితుడిని పరామర్శించారు. బాధితుడికి సుమారు రూ.లక్ష వరకు నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం నష్టపోయిన రైతును ఆదుకోవాలని కొంరయ్య కోరారు.


గొర్రెల కళేబరాల వద్ద గ్రామస్థులు

రాష్ట్రస్థాయి పరుగు పోటీలకు సమీర ఎంపిక



హుజూరాబాద్ గ్రామీణం, న్యూస్‌టుడే: హుజూరాబాద్ మండలం చెల్పూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చదువుతున్న మహ్మద్ సమీర అనే విద్యార్థిని రాష్ట్రస్థాయి పరుగు పందెం పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ తెలిపారు. ఇటీవల కరీంనగర్‌లోని అంబేడ్కర్ క్రీడా మైదానంలో అథ్లెటిక్స్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 800 మీటర్ల పరుగు పందెంలో జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతిని సాధించినట్లు వివరించారు. ఈనెల 12, 13 తేదీలలో హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. సమీర 9వ తరగతి చదువుతుంది.

విద్యుదాఘాతంతో వ్యవసాయ కూలీ మృతి

మెట్‌పల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మెట్‌పల్లి మండలం చింతలపేటలో విద్యుదాఘాతంతో మద్దెల అనిల్(35) అనే వ్యవసాయ కూలీ మృతి చెందాడు. గ్రామస్థుల కథనం ప్రకారం.. స్థానిక రైతు వద్ద అనిల్ గత మూడేళ్లుగా వ్యవసాయ కూలీగా పని చేస్తున్నాడు. వ్యవసాయ మోటర్ చెడిపోవడంతో మరమ్మతులకు తీసుకెళ్లేందుకు గురువారం నియంత్రిక ఆఫ్ చేశాడు. అనంతరం విద్యుత్ తీగల నుంచి మోటర్ వైర్లను తొలగించే ప్రయత్నంలో పైనున్న 11 కేవీ విద్యుత్ తీగల నుంచి మోటర్ వైర్లను అనుసంధానించిన తీగలకు విద్యుత్తు సరఫరా అవడంతో అనిల్ అక్కడికక్కడే మృతి చెందాడు. 11 కేవీ తీగలు, నియంత్రిక నుంచి వచ్చే విద్యుత్ తీగలు దగ్గరగా ఉండి ప్రమాదం జరిగిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాన్స్‌కో ఏఈ రఘుపతి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


మృతి చెందిన అనిల్

పంపిణీకి అనువైన భూముల పరిశీలన

ఇల్లందకుంట(జమ్మికుంట గ్రామీణం): ఇల్లందకుంట మండలంలోని పాతర్లపల్లి, బుజునూర్ గ్రామాల్లో భూమి కొనుగోలు పథకంలో భాగంగా పలువురు రైతులకు సంబంధించిన వ్యవసాయ భూములను గురువారం సాయంత్రం జిల్లా సంయుక్త పాలనాధికారి బద్రి శ్రీనివాస్ హుజూరాబాద్ ఆర్డీవో చెన్నయ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు మూడెకరాల భూపంపిణీ పథకంలో భాగంగా పాతర్లపల్లి, బుజునూర్ గ్రామాల్లోని అర్హులైన దళితులకు భూ పంపిణీ చేసేందుకు భూమి కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. పాతర్లపల్లిలో ఐదుగురు, బుజునూర్‌లో ఒక రైతు తమ వ్యవసాయ భూములను అమ్మడానికి సుముఖత వ్యక్తం చేసినట్లు చెప్పారు. అమ్మడానికి సిద్ధంగా ఉన్న రైతుల భూములను పరిశీలించి అవి వ్యవసాయసాగుకు అనుకూలంగా ఉంటే ప్రభుత్వం కొనుగోలు చేసి దళితులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లోని రైతులు తమ వ్యవసాయ భూములను అమ్మకానికి సిద్ధంగా ఉంటే మండల తహసీల్దార్ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేసి వాటిని దళితులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్, ఆర్ఐ మధు, వీఆర్వోలు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


బుజునూర్‌లో వ్యవసాయ భూమిని పరిశీలిస్తున్న జేసీ శ్రీనివాస్

ఈదులగట్టెపల్లి శివారులో రెండు కార్లు ఢీ

సింగరేణి విశ్రాంత ఉద్యోగి మృతి ◆ ముగ్గురికి తీవ్ర గాయాలు

ఈదులగట్టెపల్లి(మానకొండూర్): ఈదులగట్టెపల్లి శివారులో గురువారం సాయంత్రం జరిగిన రహదారి ప్రమాదంలో ఓ విశ్రాంత సింగరేణి ఉద్యోగి మృతి చెందగా మరో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. గ్రామస్థులు, పోలీసుల కథనం మేరకు.. ..కరీంనగర్‌లోని ముకరంపురకు చెందిన అబ్దుల్ రియాజ్ జాఫర్(60) సింగరేణిలో ఉద్యోగం చేసి నాలుగేళ్ల క్రితం పదవీ విరమణ పొందారు. అదే ప్రాంతానికి చెందిన మీర మదర్ హుస్సేన్ (45)తో కలిసి ఈనెల 14న హజ్ యాత్రకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో వరంగల్‌లోని బంధువులను కలిసేందుకు కారులో వెళ్లారు. తిరిగి వస్తుండగా ఈదులగెట్టెపల్లి వంతెన సమీపంలో వరంగల్ వైపు వెళుతున్న కారు వీరి వాహనాన్ని అతి వేగంగా ఢీకొట్టింది. ఇదే కారు ఎదురుగా వచ్చిన మరో కారును ఢీకొట్టి నిలిచిపోయింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ జాఫర్ అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. కారు నడుపుతున్న హుస్సేన్ అందులోనే ఇరుక్కుపోగా స్థానికులు, పోలీసులు వచ్చి బయటకు తీశారు. ఎదురుగా వచ్చిన కార్లలో ఉన్న నాగరాజు, షాహిద్‌లు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న ఎస్సై ఇంద్రసేనారెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్షతగాత్రులను 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హుస్సేన్ పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌కు తరలించారు.


ప్రమాదంలో మృతి చెందిన జాఫర్, నుజ్జునుజ్జయిన కారు

జమ్మికుంట మార్కెట్లో పత్తి ధరల వివరాలు

క్వింటాల్‌కు ధర రూ.లో


జమ్మికుంట, న్యూస్‌టుడే:

	అత్యధికం	అత్యల్పం
విడిపత్తి	5,310	3,900
పత్తి (బస్తాలు)	5,000	3,700


ఎస్సారెస్పీ ప్రాజెక్టుపైకి వెళ్తున్న ముఖ్యమంత్రి వాహన శ్రేణి


కరీంనగర్, మెదక్ జిల్లా నేతల మాటామంతి


వేదికపై వేములవాడ ఎమ్మెల్యే రమేష్, మంత్రి పద్మారావు, రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావు, జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్


వేదికపై మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్


సభా ప్రాంగణానికి వస్తున్న కరీంనగర్ ఎంపీ వినోద్, ఎమ్మెల్యే దయాకర్ రావు, వరంగల్ నేతలు

శ్రీరామజనసాగరం

ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 46 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించే లక్ష్యంతో చేపడుతున్న శ్రీరాంసాగర్ పునరుజ్జీవ పథకానికి గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం పోచంపాడులో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, నల్గొండ, ఖమ్మం, నిజామాబాద్ తదితర జిల్లాల నుంచి రైతులు, తెరాస శ్రేణులు భారీగా తరలివచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాజెక్టు ఆవశ్యకత గురించి వివరించారు. మేడిగడ్డ నుంచి రోజుకు రెండు టీఎంసీల నీరు ఎత్తిపోసి ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం చేసితీరుతామని పేర్కొన్నారు. - ఈనాడు, నిజామాబాద్


వేదిక వద్ద ట్రాఫిక్‌ను క్రమ బద్ధీకరిస్తున్న హోం మంత్రి నాయిని


వేదిక వద్ద మంత్రి ఈటలతో ఎమ్మెల్సీ ఫరీదొద్దీన్


ఎంపీ కవితతో మంత్రి పోచారం


జుక్కల్, బోధన్ ఎమ్మెల్యేలు హన్మంత్ షిండే, షకీల్, నిజామాబాద్ జడ్పీ ఛైర్మన్ రాజు






పునరుజ్జీవ పథకం పైలాన్ ఇదే


ప్రదర్శనతో సభా ప్రాంగణానికి వస్తున్న మత్స్యకారులు



జాతీయ రహదారిపై నిలిచిన వాహనాలు : ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శన


అభివాదం చేస్తున్న కార్యకర్తలు


వేదికపై ఎంపీ కవిత సెల్ఫీ


వరద కాలువ వద్ద ప్రత్యేక పూజలు


ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రెడ్డి ఎంపీ బాల్క సుమన్ మాటామంతీ


కరీంనగర్ ఎమ్మెల్యే కమలాకర్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు


ప్రభుత్వ విప్ కొప్పుల ఈశ్వర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే కోనప్ప

స్వాతంత్ర్య వేడుకల నిర్వహణపై సమావేశం


సెంటినరీకాలనీ, న్యూస్‌టుడే: సింగరేణి ఆర్జీ-3, ఏపీఏల్లో ఈ నెల 15న నిర్వహించనున్న స్వాతంత్ర వేడుకల నిర్వహణపై గురువారం జీఎంలు రాజేందర్ రెడ్డి, వీరారెడ్డి ఆయా గనుల అధికారులతో సమావేశమై చర్చించారు. ఉత్తమ కార్మికుల ఎంపిక, స్వాతంత్ర దినోత్సవం ఏర్పాట్లపై పర్సనల్, సివిల్‌తోపాటు ఆయా విభాగాల అధికారులతో చర్చించారు. వేడుకల్లో భాగంగా ముందస్తు ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు.



గ్రాట్యుటీ పెంపు వర్తించేనా!

● పార్లమెంటులో బిల్లుకు ఆమోదం లభిస్తేనే మోక్షం
● రూ.20 లక్షలకు పెంచాలని జాతీయ సంఘాల డిమాండ్

న్యూస్‌టుడే, గోదావరిఖని: బొగ్గుగని కార్మికుల గ్రాట్యుటీ పెంపు అమలుపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఉన్న గ్రాట్యుటీ రూ.10 లక్షల సీలింగ్‌ను ఎత్తివేసి రూ.20 లక్షలకు పెంచాలన్న జాతీయ కార్మిక సంఘాల కోరిక మేరకు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సానుకూలంగా స్పందించినా పార్లమెంటులో ఆమోదం లభిస్తేనే అమలులోకి వచ్చే అవకాశం ఉంది.



ఇటీవల దిల్లీలో నిర్వహించిన జేబీసీసీఐ సమావేశాల సమయంలో జాతీయ కార్మిక సంఘాల నాయకులు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీతో సమావేశమయ్యారు. బొగ్గుగని కార్మికులకు సంబంధించిన గ్రాట్యుటీని రూ.20 లక్షలకు వరకు పెంచాలని కోరగా కమిటీ సానుకూలంగా స్పందించింది. 2016 జనవరి 1 నుంచి రూ.10 లక్షల గ్రాట్యుటీ సీలింగ్‌ను రూ.20 లక్షలకు పెంచేందుకు సానుకూల నిర్ణయం తీసుకుంది. అయితే ఐదేళ్ల లోపు సర్వీసున్న వారికి కూడా వర్తింపజేయాలని జాతీయ సంఘాల నాయకులు కోరారు. దీంతో పాటు ఏడాదికి 15 రోజుల చొప్పున లెక్కించడం ద్వారా ఎక్కువ మందికి ప్రయోజనం చేకూరుతుందని సూచించారు. అయితే దీనిపై కొంత స్తబ్దత నెలకొంది. గని కార్మికుల గ్రాట్యుటీ పెంపుపై పార్లమెంటులో ఆమోదిస్తేనే రూ.20 లక్షలు వర్తించే అవకాశం ఉంది. దీనికి పార్లమెంటులోని సభ్యులు ఆమోదం తెలిపేలా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందా? అన్న దానిపై స్పష్టత లేదు. గతంలో రూ.3 లక్షల వరకు ఉన్న గ్రాట్యుటీ సీలింగ్‌ను రూ.10 లక్షలకు పెంచారు. ప్రస్తుత పరిస్థితుల్లో రూ.20 లక్షలకు పెంచాలని కార్మికుల నుంచి డిమాండ్ రావడంతో ఇటీవల జరిగిన జేబీసీసీఐ సమావేశాల్లో ఈ విషయాన్ని ప్రస్తావించారు. దీనిపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సానుకూలంగా స్పందించినప్పటికీ పార్లమెంటులో బిల్లు పాస్ కావడంపైనే సందేహాలున్నాయి.

బిల్లుకు ఆమోదం లభిస్తేనే..

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెంచిన మాదిరిగా బొగ్గుగని కార్మికులకు కూడా గ్రాట్యుటీ సీలింగ్ రూ.20 లక్షలకు పెంచాలని జాతీయ సంఘాలు డిమాండ్ చేసిన నేపథ్యంలో కేంద్రం సానుకూలంగా స్పందించింది. కాని దీనికి పార్లమెంటులో బిల్లు ఆమోదం కావాల్సి ఉంది. ప్రస్తుతం పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నప్పటికీ బొగ్గుగని కార్మికుల గ్రాట్యుటీ పెరుగుదలపై ఇప్పటివరకు ప్రస్తావనకు రాలేదు. గ్రాట్యుటీ పెంపు అంశం చర్చకు వస్తే తప్ప బిల్లు తేవడానికి చర్యలు చేపట్టే అవకాశం లేదు. పార్లమెంటులో బిల్లు ఆమోదం కాకుంటే గని కార్మికుల గ్రాట్యుటీ పెరుగుదలకు మోక్షం లభించే అవకాశం లేదు.

3.5 లక్షల మందికి ప్రయోజనం


ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు పరిశ్రమల్లో 3.5 లక్షల మంది కార్మికులు పని చేస్తున్నారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో కోల్ ఇండియా, సింగరేణి, ఇస్కో, టిస్కో కంపెనీలకు చెందిన పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులకు, ప్రతిపాదిత గ్రాట్యుటీ పెంపు వర్తించనుంది. ప్రస్తుతం రూ.10 లక్షలు మాత్రమే పొందుతున్న కార్మికులు, పార్లమెంటులో ఆమోదమైతే 3.5 లక్షల మందికి వర్తించనుంది. ఉద్యోగ విరమణ పొందే ఉద్యోగి సర్వీసు, వేతనాల ఆధారంగా రూ.20 లక్షల వరకు సీలింగ్‌తో గ్రాట్యుటీ పొందే అవకాశం ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం రూ.20 లక్షల గ్రాట్యుటీని పెంచింది. అదే మాదిరిగా బొగ్గుగని కార్మికులకు కూడా వర్తింపజేయాలని నాయకులు చేసిన డిమాండ్ మేరకు ప్రభుత్వం సానుకూలత వ్యక్తం చేసినా పార్లమెంటులో ఆమోదిస్తే తప్ప అమలులోకి వచ్చే అవకాశాలు లేవు.

బొగ్గుగనుల పురోగతిపై డైరెక్టర్‌తో సమీక్ష


ఆర్జీ-3,ఏపీఏల్లోని గనుల పురోగతిని డైరెక్టర్‌కు వివరిస్తున్న జీఎంలు

సెంటినరీకాలనీ, న్యూస్‌టుడే: సింగరేణిలో ఆర్జీ-3, ఏపీఏల్లోని బొగ్గుగనుల్లో చేపడుతున్న పురోగతి పనులపై డైరెక్టర్ (ప్రాజెక్టు ప్లానింగ్) భాస్కర్‌రావు గురువారం దూరదృశ్య మాధ్యమం ద్వారా సమీక్షించారు. ఇప్పటి వరకు బొగ్గుగనుల పురోగతిపై కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయంలో నిర్వహించే సమావేశాలకు ఆయా ప్రాంతాల నుండి జీఎంలు హాజరయ్యే వారు. ఈ సారి ఇందుకు భిన్నంగా ఆయా ప్రాంతాల్లోని జీఎం కార్యాలయాలకు అనుసంధానించిన దూరదృశ్య మాధ్యమం ద్వారా గనుల పురోగతి పనులపై సమీక్షించేందుకు ఏర్పాట్లను చేయటం గమనార్హం. కొత్తగూడెం కార్యాలయంలో నిర్వహించే సమావేశానికి జీఎంలు హాజరయ్యేందుకు అవుతున్న రవాణా వ్యయాన్ని నియంత్రించటంతో పాటు సమయాన్ని ఆదా చేసేందుకే డైరెక్టర్ ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. గురువారం సాయంత్రం జరిగిన దూదృమా ద్వారా డైరెక్టర్ ఆర్జీ-3, ఏపీఏ గనుల పురోగతిపై సమీక్షించారు. గనుల్లో చేపడుతున్న పురోగతి పనుల వివరాలను ఆర్జీ-3, ఏపీఏ జీఎంలు రాజేందర్‌రెడ్డి, వీరారెడ్డి డైరెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశానికి ఓసీపీ-2 ప్రాజెక్టు అధికారి వీరస్వామి, ఏజీఎం (ఈఅండ్‌ఎం) టీవీ రావు, ప్రాంతీయ సర్వే అధికారి రవీందర్, సివిల్ ఈఈ పద్మరాజు, ఐటీ సీనియర్ ప్రోగ్రామర్ రజనీకుమారి హాజరయ్యారు.

16 నుంచి బొగ్గు పరిశ్రమల్లో పరిశుభ్రత పారిశుద్ధ్యం




వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడుతున్న సీఎండీ శ్రీధర్

గోదావరిఖని, న్యూస్‌టుడే: దేశ వ్యాప్తంగా బొగ్గు పరిశ్రమల్లో ఆగస్టు 16 నుంచి 'స్వచ్ఛ పఖ్‌వాడ'(పరిశుభ్రత పారిశుద్ధ్యం) కార్యక్రమాన్ని నిర్వహించాలని కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి సుశీల్‌కుమార్ సూచించారు. ఈమేరకు దేశవ్యాప్తంగా అన్ని బొగ్గు పరిశ్రమల అధికారులతో గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో వెల్లడించారు. ఇందులో సింగరేణి తరఫున ఛైర్మన్ శ్రీధర్ పాల్గొన్నారు. వారం రోజుల పాటు బొగ్గుగనుల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కార్యదర్శి సూచించారు. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున అధికారికంగా ప్రారంభించి 16 నుంచి కార్యక్రమాలు చేపట్టాలని వెల్లడించారు. దేశ వ్యాప్తంగా 10 బొగ్గు పరిశ్రమల యాజమాన్యాలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో పారిశుద్ధ్యం.. పరిశుభ్రత పోటీలు నిర్వహిస్తామన్నారు. బొగ్గు పరిశ్రమలకు సంబంధించిన ఆస్పత్రులు, పాఠశాలలు, కాలనీల్లో పరిశుభ్రత వారోత్సవాలు పాటించాలని వీడియో కాన్ఫరెన్సులో వెల్లడించారు. దేశవ్యాప్తంగా చేపడుతున్న స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా బొగ్గు పరిశ్రమల్లో చేపట్టాలని సూచించారు. స్వచ్ఛ పఖ్‌వాడలో బొగ్గు పరిశ్రమల మధ్య పోటీలు నిర్వహిస్తామని, గెలుపొందిన పరిశ్రమకు బహుమతులు అందజేస్తామని వెల్లడించారు. ఈ మేరకు సీఎండీ సింగరేణిలోని 11 ప్రాంతాల్లో స్వచ్ఛ పఖ్‌వాడ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తామని వెల్లడించారు. ఇది వరకే మొక్కలు నాటే కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టామని బొగ్గు శాఖ కార్యదర్శికి వీడియో కాన్ఫరెన్సులో విన్నవించారు.

ఒకే పన్ను విధానంతో లావాదేవీలు సులభం

సింగరేణి అధికారులు, సిబ్బందికి అవగాహన


ఉద్యోగులకు శిక్షణ ఇస్తున్న ఉద్యోగి

గోదావరిఖని, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్‌టీ పన్ను విధానం వల్ల లావాదేవీలు సులభతరం కానున్నాయని సింగరేణి ఫైనాన్స్ డైరెక్టర్ పవిత్రన్‌కుమార్ వెల్లడించారు. గోదావరిఖని సింగరేణి జీఎం కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రామగుండం, బెల్లంపల్లి ప్రాంతాలకు చెరందిన ఫైనాన్స్, అకౌంట్స్, ఆడిట్, పర్చేజ్, సివిల్, స్టోర్స్, ఫారెస్ట్రీ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బందికి జీఎస్‌టీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పవిత్రన్‌కుమార్ మాట్లాడుతూ, జీఎస్‌టీ వల్ల దేశం మరింత ముందుకు వెళ్లే అవకాశం ఉందన్నారు. కొత్త విధానంలో సింగరేణి ఇతర సంస్థల కంటే ముందుందన్నారు. జీఎస్‌టీ పన్ను విధానంపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది సందేహాలను నివృత్తి చేశారు. ప్రతి కొనుగోలుపై జీఎస్‌టీ పరిధిలోనే జరగాలని, దీనికి సంస్థ అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. వినియోగదారులకు సరఫరా చేసే విషయంలోనూ జీఎస్‌టీ రిజిస్ట్రేషన్ ఉన్న వారికి మాత్రమే సరుకు రవాణా చేస్తామని వెల్లడించారు. దీని వల్ల ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందని, సాధారణ పన్ను పరిధిలోనే సరుకులు కొనుగోలు, రవాణా చేసే అవకాశం ఉందన్నారు. గతంలో రాష్ట్రం, కేంద్రం పన్నులు వేరు వేరుగా ఉండేవని, దీని వల్ల కొంత ఆర్థిక భారం పడేదన్నారు. ప్రస్తుతం ఒకే పన్ను విధానం వల్ల ఆర్థిక భారం సింగరేణికి కొంత వరకు తగ్గిందన్నారు. ఆర్జీ-1 జీఎం విజయ్‌పాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సివిల్ జీఎం మురళీకృష్ణ, ఫైనాన్స్ జీఎం నర్సింహమూర్తి, టాక్స్ కన్సల్టెంట్ శ్యాంసుందర్, ఎస్ఓటు జీఎం త్యాగరాజు, ఫైనాన్స్ డీజీఎంలు చక్రవర్తి, బి.రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

బదిలీలు, ఛార్జిషీట్లకు భయపడేది లేదు

గోదావరిఖని, న్యూస్‌టుడే: కార్మిక నాయకులను భయభ్రాంతులకు గురి చేసేందుకు జారీ చేస్తున్న బదిలీలు, ఛార్జిషీట్లకు భయపడేది లేదని హెచ్ఎంఎస్ నాయకులు రియాజ్‌అహ్మద్ పేర్కొన్నారు. గోదావరిఖనిలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ద్వార సమావేశాలు నిర్వహించిన గని పిట్ కార్యదర్శులకు ఛార్జిషీట్లు జారీ చేస్తుందన్నారు. సమ్మె కాలంలో ఓవర్‌మెన్ ప్రమాదంలో మృతి చెందిన సందర్భంలో చేపట్టిన ఆందోళలకు బాధ్యులను చేస్తూ తమ సంఘానికి చెందిన నాయకులను బదిలీలు చేశారన్నారు. పారిశ్రామిక వివాదాలకు దారి తీసే విధంగా వ్యవహరిస్తున్న యాజమాన్యం చౌకబారు ఎత్తుగడలకు భయపడేది లేదన్నారు. బదిలీ ఉత్తర్వులతో పాటు కార్మిక నాయకులకు జారీ చేసిన ఛార్జీషీట్లును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. దీనిపై యాజమాన్యంలో మార్పు రాకుంటే ఆందోళనలను ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. కార్మిక నాయకులను ఎలాంటి కారణం లేకుండా బదిలీ చేయడం కక్ష సాధింపు చర్యలకు నిదర్శనమన్నారు. గతంలో ఇదే నాయకులను బెదిరించేందుకు ప్రయత్నించినా ముందుండి పోరాటం చేశామన్నారు. యాజమాన్యం విధానాలపై పోరాటం చేస్తామని వెల్లడించారు. నాయకులు సత్తయ్య, గౌహర్ బేగ్, ఖయ్యూం, ప్రతాపరావు, మొగిలి, రాజయ్య, బాలయ్య పాల్గొన్నారు.

గుర్తింపు ఎన్నికల్లో ఏఐటీయూసీని గెలిపించాలి

గోదావరిఖని, న్యూస్‌టుడే: సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో ఏఐటీయూసీని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త, నాయకులు కృషి చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వై.గట్టయ్య కోరారు. గోదావరిఖని భాస్కర్‌రావుభవన్‌లో గురువారం నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గుర్తింపు సంఘం ఎన్నికలకు సంబంధించిన ఈనెల 14న కేంద్ర కార్మిక శాఖ ఉప కమిషనర్ వద్ద సమావేశం ఏర్పాటు చేశారన్నారు. అదే రోజు ఎన్నికల తేదీ కూడా ఖరారు కానుందని, రానున్న ఎన్నికల్లో ఏఐటీయూసీని గెలిపించేందుకు నాయకులు కార్యకర్తలను సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. నాలుగేళ్ల అధికారంలో ఉన్న తెబొగకాసం కార్మికుల హక్కులను సాధించలేకపోయిందన్నారు. వారసత్వ ఉద్యోగాలపై తెబొగకాసం నాయకులు ఇంకా కార్మికులను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని, వారసత్వ ఉద్యోగాలు మాతోనే సాధ్యమని ప్రచారం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. బొగ్గుగని కార్మికులకు మెరుగైన వేతన సవరణ కోసం కోల్ ఇండియా యాజమాన్యంపై ఒత్తిడి తెస్తామని, తప్పకుండా కార్మికులు మంచి వేతనాలు ఇప్పిస్తామని వెల్లడించారు. నాయకులు ఎల్లయ్య, భాస్కర్, వెంకటరెడ్డి, శ్రీను, అశోక్, చేరాలు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.


నల్లబ్యాడ్జీలు పెడుతున్న హెచ్ఎంఎస్ నాయకులు సత్తయ్య

అక్రమ బదిలీలపై నల్లబ్యాడ్జీలతో నిరసన

గోదావరిఖని, న్యూస్‌టుడే: అక్రమంగా కార్మిక నాయకులను బదిలీ చేయడాన్ని నిరసిస్తూ జీడీకే 2-ఎ గనిపై గురువారం నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. హెచ్ఎంఎస్ నాయకులు సత్తయ్య కార్మికులకు నల్లబ్యాడ్జీలు ధరింపచేశారు. గురువారం రెండో షిఫ్టులో కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. సింగరేణి యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని, తెబొగకాసం నాయకుల ఒత్తిడి మేరకు అక్రమంగా బదిలీలు చేస్తుందని హెచ్ఎంఎస్ నాయకులు ఆరోపించారు. సింగరేణి వ్యాప్తంగా పారిశ్రామిక సంబంధాలు దెబ్బతినే విధంగా వ్యవహరిస్తుందని,కుట్రపూరితంగా వ్యవహరిస్తున్న యాజమాన్యం విధానాలను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజయ్య, స్వామి, సత్తయ్య, రాజేంద్రప్రసాద్, పాపారావు, హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.



పేదింటి పిల్లలు.. కార్పొరేట్ కొలువులు



కంప్యూటర్ శిక్షణ

- గ్రామీణాభివృద్ధి శాఖ తోడ్పాటుతో కంప్యూటర్, భాషా నైపుణ్యాలపై పట్టు
- 80 శాతం మేర కార్పొరేట్‌లో ఉద్యోగాలు
- నిరుద్యోగులకు వరం.. డీడీయూజీకేవై

న్యూస్‌టుడే, కోర్టుచౌరస్తా(కరీంనగర్)

వారందరిదీ గ్రామీణ నేపథ్యం.. వారి కుటుంబాలు ఆర్థికంగా వెనుకబడి ఉన్నాయి.. వారే స్వశక్తి సంఘాల మహిళల పిల్లలు.. పొద్దంతా వ్యవసాయ కూలీ, ఉపాధి హామీ కూలీ పనుల్లో నిమగ్నమయ్యే వారు.. తమ పిల్లల్ని ఉన్నంతలో స్థానికంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివించారు.. ఉన్న ఊరిలోని పాఠశాలల్లో చదివిన వారికి ఉన్నత చదువులకు పట్టణాలకు వలస వచ్చి చదువుకునే ఆర్థిక స్థోమత లేదు.. అయినా కార్పొరేట్ కొలువులు సాధించాలనే తపన.. ఇందుకు గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో డీడీయూజీకేవై అండగా నిలుస్తోంది..

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దీన్ దయాల్ ఉపాధ్యాయ కౌసల్య గ్రామీణ యోజన(డీడీయుజీకేవై) గ్రామీణ నిరుద్యోగుల్లో ఉద్యోగ నైపుణ్యాల అభివృద్ధికి శిక్షణ నిస్తోంది. అనంతరం కార్పొరేట్ సంస్థలో ఉద్యోగ అవకాశం కల్పిస్తోంది. పట్టణాల్లో ఇట్టి అద్దెలు చెల్లించి శిక్షణ తీసుకోలేని వారికి ఇదో మంచి వేదికగా నిలుస్తోంది. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా జిల్లా కేంద్రంలో అంబేడ్కర్ స్టేడియం సమీపంలోని స్వశక్తి కళాశాలలో ఉచితంగా కంప్యూటర్ శిక్షణ, స్పోకెన్ ఇంగ్లిష్‌లో ప్రవేశం పొందారు. శిక్షణతో పాటుగా అక్కడ ఉచిత భోజన, వసతి సౌకర్యం కల్పించడంతో వారి శిక్షణ నల్లేరుపై నడకగా సాగుతోంది. మూడు నెలల పాటు ఉచితంగా నేర్పించే కంప్యూటర్ పరిజ్ఞానాన్ని ఒంటబట్టించ్చుకొని 80 శాతానికి పైగా అభ్యర్థులు పలు కంపెనీల్లో ఉద్యోగాల్లో రాణిస్తున్నారు.

180
ఏటా శిక్షణ పొందే అభ్యర్థులు

60
ఒక్కో బ్యాచ్‌లో విద్యార్థులు

3 నెలలు
శిక్షణ కాలం

360
రెండేళ్లలో ఉద్యోగాలు సాధించిన వారు

దరఖాస్తు చేయటం ఎలా?

గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నట్లు నివాస ధ్రువీకరణ పత్రంతో పాటు స్వశక్తి సంఘాల్లోని సభ్యుల పిల్లలై ఉండాలి. నేరుగా కళాశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవచ్చు.. లేదా గ్రామాల్లోని వీవోఏలకు సైతం దరఖాస్తు సమర్పిస్తే ప్రతి మూడు నెలలకోసారి ఇంటర్వ్యూలు నిర్వహించి శిక్షణలో చేర్చుకుంటారు. అభ్యర్థి కుటంబ నెలసరి ఆదాయం లక్షలోపు ఉండాలి. పదో తరగతి పాస్, లేదా ఇంటర్, డిగ్రీ, పీజీ పాస్, ఫెయిల్ అయిన, అభ్యర్థులు ఈ శిక్షణకు అర్హులే. శిక్షణలో ప్రవేశం పొందిన వారికి మూడు నెలల పాటు శిక్షణ ఉంటుంది. శిక్షణ సమయంలో వారికి ఉచితంగా కంప్యూటర్ పరిజ్ఞానంలో కోర్సులు డీసీఏ, జావా, కంప్యూటర్ అప్లికేషన్ వంటి వాటితో పాటు స్పోకెన్ ఇంగ్లిష్, టెన్సెస్, ఆంగ్ల పదాల కూర్పు వంటి వాటిపై తర్ఫీదునిస్తారు. వీటితో పాటు గ్రూప్ డిస్కషన్స్, స్కిల్ డెవలప్‌మెంట్ వంటివి నేర్పిస్తుంటారు. శిక్షణ కాల పరిమితి మూడు నెలలు కాగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ ఇస్తున్నారు. శిక్షణ సమయంలో అభ్యర్థులకు ఏక రూప దుస్తులు ఉచితంగా అందించనున్నారు.

కొలువు కల సాకారం..

మూడు నెలల శిక్షణ పూర్తయిన అభ్యర్థులకు అప్పటికే డీఆర్డీఏ కార్యాలయం అధికారులు పలు కార్పొరేట్ కార్యాలయానికి ఉత్తర ప్రత్యుత్తరాలు చేస్తూ ఖాళీల వివరాలు సేకరిస్తారు. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియపై కసరత్తు చేస్తూ శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థుల్లో 80 శాతానికి పైగా అభ్యర్థులను ఎంపిక చేయించి కార్పొరేట్ కొలువుల్లోకి పంపిస్తున్నారు.

నైపుణ్యం సాధించారు.



కళాశాలలో ఇంగ్లిష్ శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులు

శిక్షణతో ఆత్మవిశ్వాసం పెరిగింది

-కాసం అనూష, రేగడి మద్దికుంట, సుల్తానాబాద్ మండలం



మాది పేద, మధ్య తరగతి కుటుంబం, నేను ఇంటర్ వరకు చదువుకున్నాను. పై చదువులు చదవాలంటే మా కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా లేక చదువు ఇంటర్‌తోనే ఆపేశాను. స్వశక్తి సంఘాల ద్వారా ఇక్కడ ఉచితంగా కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లిష్ నేర్పించి ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నారని తెలుసుకొని ఇక్కడికి వచ్చాను. ఇక్కడ శిక్షణ ప్రారంభమై నెల రోజులవుతోంది. ఈ నెల రోజులు శిక్షణతోనే నాలో ఆత్మ విశ్వాసం పెరిగింది. ఆంగ్లం నేర్చుకోవడంలో కొంత తడబడుతున్నాను. ఇక్కడ శిక్షకులు ఓపికగా మాకు తర్ఫీదునిస్తున్నారు. శిక్షణ అనంతరం కార్పొరేట్ సంస్థలో ఉద్యోగం సాధించాలనే ధీమాతో ఉన్నాను.

కల నెరవేరనుంది

-ఆకెన స్పందన, జూబ్లీనగర్, కరీంనగర్ మండలం



నేను ఇంటర్ వరకు చదివాను. ఉన్నత చదువులు చదివినా ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగం వస్తుందో లేదోనని ఆందోళనల నడుమ ఉండగా.. కరీంనగర్ స్వశక్తి కళాశాలలో ఉచితంగా కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నారని మా గ్రామ సంఘం సహాయకురాలి ద్వారా తెలుసుకున్నాను. తక్కువ చదువుతోనే ఉన్నత ఉద్యోగం సాధించవచ్చని తెలుసుకొని ఇక్కడి శిక్షణలో జాయిన్ అయ్యాను. ఇక్కడ నెల రోజుల శిక్షణలో నాకు ఉద్యోగం సాధిస్తాననే నమ్మకం కుదిరింది. ఇక్కడ నేర్పిస్తున్న శిక్షణ మాకు ఉద్యోగంలో చేరితే ఎంతగానో తోడ్పడనుంది.

గ్రామీణ యువత సద్వినియోగం చేసుకోవాలి

-ఎ.వెంకటేశ్వరరావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, కరీంనగర్



స్వశక్తి సంఘాల కుటుంబాల్లోని పిల్లల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి. వారికి చేయూత కల్పిస్తూ శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగ అవకాశం సైతం కల్పిస్తోంది. ఇది పట్టణ విద్యార్థులతో పోటీ పడుతూ వివిధ ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాల్లో చేరి భవిష్యత్తును చక్క దిద్దుకుంటూ జీవితంలో స్థిరపడాలి. అప్పుడే ప్రభుత్వ సంకల్పం నెరవేరినట్లవుతుంది.

జీవితంలో స్థిరపడినట్లే..

-కె.వందన, దుద్దెనపల్లి, మానకొండూర్ మండలం



ఇంటర్ వరకు చదువుకున్న నాకు డీఆర్డీఏ శిక్షణ ఎంతగానో ఉపయోగపడింది. ఆంగ్లం మాట్లాడటం, కంప్యూటర్ కోర్సుల్లో ప్రావీణ్యం సంపాదించడంతో రిలయన్స్ సంస్థ నిర్వహించిన ఇంటర్వ్యూలో సెలక్ట్ అయ్యాను. హైదరాబాద్‌లోని రిలయన్స్ సంస్థలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేస్తూ నెలకు రూ.9,500 ప్లస్ ఇన్సెంటివ్‌లు వస్తున్నాయి. ఏడాదిగా ఈ ఉద్యోగం చేస్తున్నాను. ఇటీవలే శిక్షణ కాలం పూర్తి చేసుకున్నాను. త్వరలోనే నా జీతం మరింత పెరగనుంది.

కలలో సైతం ఊహించలేదు

-దివ్య, కనగర్తి, ఓదెల మండలం



ఏ పల్లెటూర్లోనో చిన్నా చితకా పని చేస్తూ జీవనం గడుపుతామనుకునే సమయంలో ఇక్కడి శిక్షణతో నాకు హైదరాబాద్‌లోని టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్(ఏవీటీ) సంస్థలో కాల్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగంలో చేరాను. ఇలాంటి అవకాశం వస్తుందని కలలో సైతం ఊహించలేదు. నేను ఇప్పటికీ నమ్మలేక పోతున్నాను. ప్రస్తుతం జీతం రూ.10 వేలే అయినా నాలో సంతృప్తి. సంస్థలో పనితీరే కొలమానంగా ప్రమోషన్లు ఇస్తారు.. కొద్ది రోజుల్లోనే మంచి వేతనం అందుకుంటాననే ధీమా ఉంది.

బహిరంగ మలవిసర్జన నిర్మూలన జిల్లాగా పెద్దపల్లి

అక్టోబర్ 2న ప్రకటన

ముత్తారం, న్యూస్‌టుడే: ఈ ఏడాది అక్టోబరు 2 వరకు బహిరంగ మలవిసర్జన నిర్మూలన జిల్లాగా పెద్దపల్లిని చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర స్వచ్ఛ భారత్ మిషన్, యునిసెఫ్ సమన్వయకర్త శరత్‌బాబు తెలిపారు. గురువారం ముత్తారం ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమావేశమైన అనంతరం ముత్తారంలో నిర్మించిన మరుగుదొడ్లను పరిశీలించి వాటి ఉపయోగం గురించి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత ఆయన మాట్లాడుతూ దేశంలో బహిరంగ మలవిసర్జన నిర్మూలనగా 679 జిల్లాలను ప్రకటించినట్లు తెలిపారు. వచ్చే గాంధీ జయంతి అక్టోబరు 2 నాటికి మరో 300 జిల్లాలను ప్రకటించనున్నట్లు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, కరీంనగర్ జిల్లాల్లో ఇప్పటికే లక్ష్యం పూర్తయినట్లు పేర్కొన్నారు. 19న జరిగే సమన్వయ సదస్సుకు రాష్ట్ర స్థాయి అధికారులు హాజరవుతారన్నారు. పెద్దపల్లి జిల్లాలో గుర్తించిన ఓడీఎఫ్ ఐదు మండలాల్లో 10,590 వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టాలని లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఎంపీడీవో విజయ్‌కుమార్, జిల్లా స్వచ్ఛభారత్ మిషన్ సమన్వయకర్త రాఘవులు, ముత్తారం సర్పంచి తాటిపాముల వకుళారాణి శంకర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ మాధురి, ఉపాధిహామీ ఏపీవో దమయంతి పాల్గొన్నారు.



ముత్తారంలో మరుగుదొడ్డి వినియోగంపై ఆరా తీస్తున్న యూనిసెఫ్ సమన్వయకర్త శరత్‌బాబు

గడువు ముగిసిన కార్డుల పునరుద్ధరణ

శాతవాహన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే : జిల్లాలోని నిరుద్యోగులకు సంబంధించి గడువు ముగిసిన ఎంప్లాయ్‌మెంటు కార్డులను పునరుద్ధరించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని జిల్లా ఎంప్లాయ్‌మెంటు ఆఫీసర్ సీహెచ్ ఉమారాణి ఉమారాణి ఒక ప్రకటనలో తెలిపారు. 01.01.2000 తేదీ నుంచి 31.07.2017 వరకు రెన్యూవల్ (పునరుద్ధరణ) తేదీ కలిగి గడువు ముగిసిన కార్డులను పునరుద్ధరణ జరుగుతుందన్నారు. సంబంధింత నిరుద్యోగులు ఒరిజినల్ ఎంప్లాయ్‌మెంటు కార్డు, ఎస్సెస్సీ మెమోతో పాటు కార్డులో పేర్కొన్న విద్యార్హతల ధ్రువపత్రాలు, కుల ధ్రువీకరణ నకలు కాపీలతో పని దినాల్లో జిల్లా కేంద్రంలోని ఎంప్లాయ్‌మెంటు కార్యాలయంలో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటలోగా సంప్రదించాలని సూచించారు. గడువు తీరిన కార్డుల పునరుద్ధరణకు గడువు డిసెంబర్ 31 వరకు ఉందని ఇదే చివరి అవకాశంగా భావించాలని తెలిపారు.

జనరల్ స్టడీస్
భారతదేశ చరిత్ర

ప్రతిభ



★ స్వామి వివేకానందుడు 'అన్ని జాతుల్లో ఉన్న పేదలే నేను విశ్వసించే ఏకైక దైవం' అని పేర్కొన్నారు.
★ 1893 లో అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన కార్యక్రమంలో స్వామి వివేకానంద హిందూ మత గొప్పతనం గురించి ప్రసంగించారు.

'సతి' విధానాన్ని రద్దు చేసింది ఎవరు..?

సాంఘిక, మత సంస్కరణలు ఉద్యమాలు



- రచయిత
బి. నాగరాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్

1. 1828 లో బ్రహ్మసమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) దయానంద సరస్వతి
2) కేశవ చంద్రసేన్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్
4) రాజా రామమోహన్‌రాయ్

2. బ్రహ్మ సమాజానికి కార్యదర్శిగా పని చేసిన వ్యక్తి ఎవరు?
1) కేశవ చంద్రసేన్ 2) రామచంద్ర విద్యావాగీష్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్ 4) తారాచంద్

3. రాజా రామమోహన్‌రాయ్ కృషి ఫలితంగా 1829 లో సతి విధానాన్ని రద్దు చేసింది ఎవరు?
1) విలియం జోన్స్ 2) విలియం స్లీమెన్
3) విలియం బెంటింక్ 4) లార్డ్ డల్హౌసీ

4. రాయ్ జీవిత కథను రాసింది ఎవరు?
1) సోఫియా డాబ్సన్ కోలెట్ 2) విలియం డిగ్బీ
3) హెన్రీ డెరోజియో 4) తారాచంద్

5. బ్రహ్మధర్మం అనే గ్రంథాన్ని రచించింది ఎవరు?
1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) ద్వారకానాథ్ ఠాగూర్
3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

6. 1872 లో స్వదేశస్తుల వివాహ చట్టం రావడానికి కృషి చేసిన భారతీయుడు ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) కేశవ చంద్రసేన్
3) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
4) రామచంద్ర విద్యావాగీష్

7. భారతదేశంలో తొలి కార్మిక పత్రిక 'శ్రమజీవి'ని ఎవరు స్థాపించారు?
1) బాబూ శశిపాద బెనర్జీ 2) కేశవ చంద్రసేన్
3) ఆత్మారాం పాండురంగ
4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

8. ఈశ్వరచంద్ర విద్యాసాగర్ కృషి ఫలితంగా చేసిన చట్టం?
1) సతి రద్దు చట్టం
2) బాల్య వివాహాల నిషేధ చట్టం
3) నరబలి రద్దు చట్టం
4) వితంతు పునర్వివాహ చట్టం

9. భారతదేశంలో తొలి వితంతు పునర్వివాహం 1856 లో ఏ నగరంలో జరిగింది?
1) రాజమండ్రి 2) కాకినాడ 3) కలకత్తా 4) బొంబాయి

10. దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీని స్థాపించింది ఎవరు?
1) ఆత్మారాం పాండురంగ 2) ఎం.జి. రనడే
3) ఆర్.జి. భండార్కర్ 4) పండిత రమాబాయి

11. 1873 లో సాధారణ ధర్మసభను స్థాపించింది ఎవరు?
1) ఆనందమోహన్ బోస్ 2) కేశవ చంద్రసేన్
3) బాబూ శశిపాద బెనర్జీ 4) శివనాథశాస్త్రి

12. సులభ్ సమాచార్ పత్రికను నడిపింది ఎవరు?
1) బాబూ శశిపాద బెనర్జీ 2) కేశవ చంద్రసేన్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

13. వితంతు వివేకం, బెంగాల్ చరిత్ర లాంటి గ్రంథాలను రచించింది ఎవరు?
1) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
2) రాజా రామమోహన్‌రాయ్
3) కేశవ చంద్రసేన్ 4) శశిపాద బెనర్జీ

14. దేవదాసీ వ్యవస్థ నిర్మూలనకు కృషి చేసింది ఎవరు?
1) కేశవ చంద్రసేన్
2) రఘుపతి వెంకటరత్నం నాయుడు
3) కందుకూరి వీరేశలింగం 4) సత్యమూర్తి

15. బొంబాయిలో 'శారదాసదన్'ను స్థాపించింది ఎవరు?
1) సావిత్రిబాయి పూలే
2) పండిత రమాబాయి సరస్వతి
3) తారాబాయి షిండే 4) ఉన్నవ లక్ష్మీబాయమ్మ

16. 'లోకహితవాది'గా పేరొందిన వ్యక్తి ఎవరు?
1) రఘుపతి వెంకటరత్నం 2) రఘుపతి వెంకయ్య
3) కందుకూరి వీరేశలింగం
4) గోపాల్ హరిదేశ్‌ముఖ్

17. కిందివారిలో భిన్నమైన వారిని గుర్తించండి.
1) డి.కె. కార్వే 2) ఆత్మారాం పాండురంగ
3) ఎం.జి. రనడే 4) ఆర్.జి. భండార్కర్

18. 'వేదాలకు మరలండి' అనే నినాదాన్ని ఇచ్చినవారు?
1) స్వామి వివేకానంద 2) స్వామి విరజానంద
3) స్వామి దయానంద 4) రాజా రామమోహన్‌రాయ్

19. దయానంద సరస్వతికి సంబంధించి సరికానిది ఏది?
1) సత్యార్థ ప్రకాశిక గ్రంథాన్ని రచించారు
2) సాంఘిక శుద్ధి ఉద్యమాన్ని నడిపారు
3) బోధనలు హిందీలో, రచనలు సంస్కృతంలో సాగాయి
4) అన్నీ సరైనవే

20. ఆర్య సమాజ గురుకులశాఖ ప్రధాన కేంద్రం ఏది?
1) కేదారినాథ్ 2) హరిద్వార్
3) లాహోర్ 4) గంగోత్రి

21. దయానందుడి అనంతరం ఆర్య సమాజాన్ని నడిపింది, నాయకత్వం వహించింది ఎవరు?
1) లాలా లజపతిరాయ్ 2) లాలా హంసరాజ్
3) స్వామి విరజానంద 4) స్వామి శ్రద్ధానంద

22. 'పురోహితులు మహా అపవిత్రులు, పండితులు పురోహితుల కన్నా భ్రష్టులు, అజ్ఞానులు' అన్నదెవరు?
1) స్వామి శ్రద్ధానంద 2) లాలా లజపతిరాయ్
3) గోపాల్ హరిదేశ్‌ముఖ్ 4) ఎం.జి. రనడే

23. దయానంద్ ఆంగ్లో వైదిక కళాశాలను ఎక్కడ స్థాపించారు?
1) హరిద్వార్ 2) లాహోర్
3) పెషావర్ 4) అడయార్

24. 'నదులన్నీ సముద్రంలో కలిసినట్లే, మతాలన్నీ భగవంతుడిలో విలీనమవుతాయి' అన్నదెవరు?
1) స్వామి దయానంద 2) స్వామి వివేకానంద
3) రామకృష్ణ పరమహంస 4) అనిబిసెంట్

25. 'ప్రబుద్ధ భారత్' అనే ఆంగ్ల పత్రికను నిర్వహించింది ఎవరు?
1) స్వామి వివేకానంద 2) రామకృష్ణ పరమహంస
3) శిశిర్‌కుమార్ ఘోష్ 4) కేశవ చంద్రసేన్

26. 1878 లో సాధారణ బ్రహ్మ సమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) శివనాథశాస్త్రి 2) ఆనంద్‌మోహన్ బోస్
3) 1, 2 4) ఎవరూ కాదు

27. 1875 లో అమెరికాలోని ఏ నగరంలో దివ్యజ్ఞాన సమాజాన్ని స్థాపించారు?
1) శాన్‌ఫ్రాన్సిస్కో 2) వాషింగ్టన్
3) న్యూయార్క్ 4) మిసిసిపి

28. అలీఘర్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?
1) సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్
2) నవాబ్ అబ్దుల్ లతీఫ్
3) ధర్మనిజామి 4) షరియతుల్లా

29. 'సుందర భారత వధువుకు హిందువులు, ముస్లింలు రెండు కన్నుల లాంటి వారు' అన్నదెవరు?
1) జిన్నా 2) సయ్యద్ అహ్మద్‌ఖాన్
3) మహ్మద్ ఇక్బాల్ 4) మౌలానా అబ్దుల్ కలాం

30. నామ్‌ధారీ ఉద్యమానికి నాయకుడు ఎవరు?
1) భాయి దయాల్‌సింగ్ 2) భాయి దర్బార్‌సింగ్
3) భాయి రాంసింగ్ 4) భాయి సుందర్‌సింగ్

31. ఆత్మగౌరవ ఉద్యమాన్ని ప్రారంభించిందెవరు?
1) పి. త్యాగరాయ చెట్టి 2) జ్యోతిరావు పూలే
3) రామస్వామి నాయకర్ 4) అంబేడ్కర్

32. 'ఒకే మతం, ఒకే కులం, ఒకే దైవం' అనే విధానాన్ని ప్రచారం చేసింది ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) స్వామి దయానంద సరస్వతి
3) స్వామి వివేకానంద 4) ఎవరూ కాదు

33. 1924 లో వైకోం సత్యాగ్రహాన్ని నిర్వహించింది?
1) అంబేడ్కర్ 2) జ్యోతిరావు పూలే
3) నారాయణగురు
4) పెరియార్ రామస్వామి నాయకర్

34. 'గులాంగిరి' గ్రంథాన్ని రచించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) బి.ఆర్. అంబేడ్కర్
3) భాగ్యరెడ్డి వర్మ 4) ఓంప్రకాశ్ వాల్మీకి

35. 1848 లో తొలి బాలికా పాఠశాలను ఎక్కడ ప్రారంభించారు?
1) రాజమండ్రి 2) ధవళేశ్వరం
3) బొంబాయి 4) పుణె

36. 'తహరీక్ ఉల్ అఖ్లాక్' అనే పత్రికను ఎవరు నిర్వహించారు?
1) నవాబ్ అబ్దుల్ లతీఫ్ 2) థియోడర్ బెక్
3) దాదాభాయ్ నౌరోజీ 4) సయ్యద్ అహ్మద్‌ఖాన్

37. 'నేను సోషలిస్ట్'ని అని ప్రకటించుకున్న తొలి భారతీయుడు ఎవరు?
1) ఎం.ఎన్. రాయ్ 2) జయప్రకాశ్ నారాయణ్
3) స్వామి వివేకానంద 4) సుభాష్ చంద్రబోస్

38. రహస్య సిద్ధాంతం అనే గ్రంథాన్ని రచించింది?
1) అనిబిసెంట్ 2) జిడ్డు కృష్ణమూర్తి
3) జి.ఎస్. అరుండేల్ 4) మేడం బ్లావెట్‌స్కీ

39. వేద సమాజాన్ని దక్షిణ భారత బ్రహ్మ సమాజంగా రూపొందించింది ఎవరు?
1) మన్నవ బుచ్చయ్య పంతులు
2) కందుకూరి వీరేశలింగం
3) శ్రీధరనాయుడు 4) దేశిరాజు పెదబాపయ్య

40. అకాలీదళ్‌ను ఎప్పుడు స్థాపించారు?
1) 1910 2) 1920 3) 1924 4) 1930

41. సమాధులు, స్మశానాలను ధ్వంసం చేస్తూ, కసాయి వారిని హత్య చేసిన సిక్కు ఉద్యమం ఏది?
1) నామ్‌ధారీ 2) నిరంకారీ 3) కూకా 4) అకాలీదళ్

42. 1888 లో బొంబాయిలో మహాత్మ బిరుదుతో సత్కారం అందుకున్న వ్యక్తి ఎవరు?
1) గాంధీజీ 2) జ్యోతిరావు పూలే
3) గోపాల్ హరిదేశ్‌ముఖ్ 4) ఎవరూ కాదు

43. 'కుడి అరశు' అనే వారపత్రికను నడిపింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) రామస్వామి నాయకర్
3) నారాయణ గురు 4) అంబేడ్కర్

44. 1901 లో కోరేగావ్ రైల్వేస్టేషన్‌లో కులవివక్ష ఎదుర్కొన్న వ్యక్తి ఎవరు?
1) అంబేడ్కర్ 2) ఓంప్రకాశ్ వాల్మీకి
3) జ్యోతిరావు పూలే 4) భాగ్యరెడ్డి వర్మ

45. 'జుఠాన్' అనే పేరుతో ఆత్మకథను రాసుకున్నది ఎవరు?
1) అంబేడ్కర్ 2) ఓంప్రకాశ్ వాల్మీకి
3) జ్యోతిరావు పూలే 4) రామస్వామి నాయకర్

46. 1944 లో ద్రవిడ కజగం (DK) పార్టీని స్థాపించింది?
1) రామస్వామి నాయకర్ 2) అన్నాదురై
3) కరుణానిధి 4) పి. త్యాగరాయ చెట్టి

47. కులప్రసక్తి లేని దేవాలయాలను నిర్మించింది ఎవరు?
1) రామస్వామి నాయకర్ 2) రామానుజాచార్యులు
3) రామానందుడు 4) నారాయణ గురు

48. 'శ్రామిక కులాలైన శూద్రులు, అంటరాని కులాలైన అతి శూద్రులు కలిసి పోరాడితేనే కుల వివక్ష పోతుంది' అన్నదెవరు?
1) జ్యోతిరావు పూలే 2) అంబేడ్కర్
3) ఓంప్రకాశ్ వాల్మీకి 4) బాతుల వెంకట్రావ్

49. 1873 లో సత్యశోధక సమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) అంబేడ్కర్
3) ఓంప్రకాశ్ వాల్మీకి 4) నారాయణ గురు

50. 1903 లో 'నారాయణ ధర్మ పరిపాలనా యోగం' సంస్థను స్థాపించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) నారాయణ గురు
3) రామస్వామి నాయకర్
4) స్వామి దయానంద సరస్వతి

51. ఎగువ కులంలో సంస్కరణోద్యమాన్ని ప్రారంభించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) నారాయణ గురు
3) రామస్వామి నాయకర్ 4) అంబేడ్కర్

52. ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించింది ఎవరు?
1) అంబేడ్కర్ 2) సుభాష్ చంద్రబోస్
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) లార్డ్ అట్లీ

53. రాజా రామమోహన్‌రాయ్ మరణానంతరం ఎవరి ఆర్థిక సహకారంతో బ్రహ్మ సమాజాన్ని నిర్వహించారు?
1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) రామచంద్ర విద్యావాగీష్ 4) ద్వారకనాథ్ ఠాగూర్

54. 1929 నాటి శారదా చట్టం ప్రకారం బాలికలు, బాలుర వివాహ వయసెంత?
1) 12, 14 2) 14, 16 3) 18, 21 4) 10, 12

55. పాట్నా, కలకత్తాల్లో ముస్లిం పాఠశాలలు (మదరసాలు) స్థాపించింది ఎవరు?
1) సావిత్రిబాయి పూలే 2) రమాబాయి సరస్వతి
3) తారాబాయి షిండే 4) రోకియా సఖావత్

56. యంగ్ బెంగాల్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?
1) హెన్రీ డెరోజియో 2) రాజా రామమోహన్‌రాయ్
3) డేవిడ్ హేర్ 4) అలెగ్జాండర్ డఫ్

57. కింది అంశాలను జతపరచండి.
i) సంవాద కౌముది a) కేశవ చంద్రసేన్
ii) సులభ్ సమాచార్ b) రాజా రామమోహన్‌రాయ్
iii) తత్వబోధిని c) రఘుపతి వెంకటరత్నం
iv) బ్రహ్మ ప్రకాశిక d) దేవేంద్రనాథ్ ఠాగూర్
1) i-a, ii-b, iii-c, iv-d 2) i-b, ii-a, iii-d, iv-c
3) i-d, ii-c, iii-b, iv-a 4) i-c, ii-d, iii-a, iv-b

58. సంగత్‌సభ (సంగీత సభ)ను ప్రారంభించింది ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) దేవేంద్రనాథ ఠాగూర్ 3) కేశవ చంద్రసేన్
4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

జవాబులు

1-4	13-1	25-1	37-3	49-1
2-4	14-2	26-3	38-4	50-2
3-3	15-2	27-3	39-3	51-2
4-1	16-4	28-1	40-2	52-1
5-1	17-1	29-2	41-3	53-4
6-2	18-3	30-3	42-2	54-2
7-1	19-2	31-3	43-2	55-4
8-4	20-2	32-4	44-1	56-1
9-3	21-4	33-4	45-2	57-2
10-2	22-3	34-1	46-2	58-3.
11-3	23-2	35-4	47-4	
12-2	24-3	36-4	48-1	

మీ అభిప్రాయాలు పంపాల్సిన ఈమెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

1. Recently State-owned oil firms IOC, BPCL and HPCL signed an agreement to jointly set up the world's largest refinery and petro-chemical complex in:
a) Maharashtra b) Gujarat
c) Rajasthan d) Karnataka

2. Recently in an attempt to reduce the number of deaths of endangered wildlife in Thar Desert, new "rescue wards" have come up in the far-flung rural areas of Jodhpur. Thar Desert does not lie in:
a) Gujarat b) Haryana
c) Madhya Pradesh d) Punjab

3. Recently Reserve Bank of India has put which bank under prompt corrective action (PCA) due to a sharp increase in bad loans?
a) Union Bank of India
b) Central Bank of India
c) United Bank of India d) IDBI Bank

4. Recently India has decided for the first time to place a dedicated cell to promote investments of which country in India?
a) Canada b) USA
c) Australia d) Russia

5. The National Physical Laboratory (NPL), part of the Council of Scientific & Industrial Research and the only agency in India that is authorised to maintain Indian Standard Time (IST). It is located in:
a) Mumbai b) Allahabad
c) New Delhi d) Kolkata

6. Recently a team of experts at the Indian Institute of Technology - Kharagpur has fashioned a hybrid material based on silk protein called:
a) Silk Lyptonn b) Silk Fibroin
c) Silk Ranyon d) Silk Tinyton

7. Recently the Ministry of Health and Family Welfare has launched 'IDCF' in order to intensify efforts to reduce child deaths due to:
a) Diphtheria b) Tuberculosis
c) Diarrhoea d) Tetanus

8. Who has been appointed as India's ambassador to the European Union (EU) in June 2017?



a) Gaitri Issar Kumar
b) Ajit Vinayak Gupte
c) Reenat Sandhu
d) Ranjan Deepak

9. The government is set to roll out the 'Mission Parivar Vikas' programme to improve family planning services in how many districts of India?
a) 56 b) 78 c) 104 d) 146

10. Name the 1st Indian woman who has been elected as member of International Tribunal for the Law of the Sea (ITLOS)?
a) Sumedha Puri b) Anandita Razdan
c) Koel Agrahari d) Neeru Chadha

11. Recently Anglo American's diamond unit De Beers launched the world's largest diamond exploration vessel off the coast of:
a) South Africa b) Chile
c) Namibia d) Egypt

12. Recently the Asian Infrastructure Investment Bank (AIIB) approved it's first-ever equity investment, worth .... to catalyze private capital for infrastructure projects in India.
a) $ 70 million b) $110 million
c) $150 million d) $230 million

13. Who was the first Indian woman driver competed in one of the highest classes of Formula racing in the country at the upcoming JK Tyre-FMSCI National racing championship?



a) Radha Menon b) Aprajita Sehgal
c) Mira Erda d) Ritu Das

★ Which among the following space organizations revealed 10 new rocky, Earth-sized planets that could potentially have liquid water and support life in June 2017? *Ans: c*
a) Indian Space Research Organisation (ISRO)
b) Japan Aerospace Exploration Agency (JAXA)
c) National Aeronautics and Space Administration (NASA)
d) Russian Federal Space Agency (RFSA)

ప్రతిభ

Tiger State of India is...

14. According to the study by UK-based Money Super Market what is the present rank of India in survey of nations with the lowest global environmental impact?
a) 34th b) 46th c) 57th d) 75th

15. Who is not among the three countries that will participate in Malabar 2017, a joint mid-summer exercise aimed at addressing shared threats to maritime security in the Indo-Asia Pacific region?
a) Japan b) USA
c) Indonesia d) India

16. David Grossman has won the Man Booker International Prize for his novel "A Horse walks into a bar". David Grossman belongs to:



a) Uganda
b) Canada
c) Australia d) Israel

17. Recently the government, through a notification amending a prevention of money laundering law, has made it mandatory to provide Aadhaar to open a bank account and to conduct a transaction of .... or more.
a) Rs.20,000 b) Rs.50,000
c) Rs.1,00,000 d) Rs.2,50,000

18. According to Environment Minister Dr. Harsh Vardhan, India is committed to achieve Land Degradation Neutrality by the year:
a) 2020 b) 2025 c) 2030 d) 2050

19. Recently which of the following country ratified automatic exchange of financial account information with India and 40 other jurisdictions to facilitate immediate sharing of details on suspected black money?
a) Belarus b) Switzerland
c) Russia d) USA

20. In order to boost G&J sector in the region Gem & Jewellery Training Institute, a first of its kind in Southern India is to be set up in:
a) Kochi b) Palakkad
c) Udupi d) Mangalore

21. In an attempt to keep India's regional navigation satellite system fully operational, ISRO is preparing to launch a back-up for IRNSS-1A, one of the seven satellites in the constellation. What is the name of its regional navigation satellite system?
a) GAGAN b) NavIC
c) Galileo d) None of the above

22. Recently which of the following countries's scientists have found that using blue-green algae and light to trigger photosynthesis could help treat cardiac disease, the top cause of death globally?
a) Japan b) Germany
c) USA d) China

23. Recently P.N.Bhagwati passed away. He was the:
a) Former Chief Election Commissioner of India
b) Former Chief Justice of India
c) Former Indian cricket test team captain
d) First Chief Information Commissioner of India

Current Affairs

24. Gorkha Janmukti Morcha has been in the news, because it has been campaigns for the creation of a separate state Gorkhaland within India, out of districts in the north of which of the following states of India?
a) Tamil Nadu b) West Bengal
c) Uttar Pradesh d) Madhya Pradesh

25. Dr. Mahesh Sharma, Minister of State (Independent charge) for Culture & Tourism launched the implementation of the "National Mission on Cultural Mapping of India' at:
a) Mathura, Uttar Pradesh
b) Chitradurga, Karnataka
c) Tiruchirapalli, Tamil Nadu
d) Kurnool, Andhra Pradesh

26. How many new Post Office Passport Seva Kendras (POPSKs) has been launched by Government of India in June 2017?
a) 50 b) 149 c) 100 d) 500

27. Which is the country's first public transport system to reserve jobs for members of the third gender people in June 2017?
a) Kolkata Metro b) Hyderabad Metro
c) Kochi Metro d) Delhi Metro

28. Sardar Sarovar Dam is being built on which of the following rivers?
a) Tapi b) Krishna
c) Narmada d) Godavari

29. Which of the following states of India is poised to fortify its position as the "Tiger State of India" with major reserves indicating an increase in the tiger population as per the annual census completed recently?
a) Karnataka b) Assam
c) Gujarat d) Rajasthan

30. The Indian Space Research Organisation (ISRO) has progressed to the testing of subsystems in the development of a semi-cryogenic engine for rockets with heavier payload capacity. The semi-cryogenic engine uses a combination of which of the following as propellants?
a) Liquid oxygen (LOX)
b) Refined kerosene (Isrosene)
c) Solid lithium (SLM)
d) Both (a) and (b)

31. Who among the following won the doubles title in the $60,000 ITF women's tennis tournament in June 2017?
a) Prarthana Thombare and Kotomi Takahata
b) Prarthana Thombare and Natcharee Teerachodjiranon
c) Prarthana Thombare and Yu-Yun Li
d) Prarthana Thombare and Natasha Sengphrachanh

32. Right to Information Act reveals that the Election Commission of India had ordered registration of FIR against the Chief Minister and others for alleged electoral malpractices during the Dr. Radhakrishnan Nagar by-election of which of the following states?
a) Tamil Nadu b) West Bengal
c) Goa d) Karnataka

33. A Street in Thuruthi ward of Kasaragod municipality that was recently named 'Gaza', a reference to the disputed strip of land between which of the following countries?
a) Israel and Egypt b) Israel and Syria
c) Israel and Libya d) Israel and Jordon

34. Which among the following Palaces has becomes first Indian building to get trademark in June 2017?
a) Mysore Palace b) Taj Mahal Palace
c) Nizam Palace
d) Raja Maharanjith Singh Palace

35. The 106th Session of International Labour Conference (ILC) was held from 5-16th June 2017 in:
a) USA b) South Africa
c) Switzerland d) Norway

36. How many member countries are there in the Asian Infrastructure Investment Bank?
a) 80 b) 10 c) 50 d) 40

37. Reserve Bank of India said its internal advisory committee (IAC) had identified 12 accounts, which account for .... % of non-performing assets of the Indian banking system for immediate resolution under the Insolvency and Bankruptcy Code (IBC).
a) 30 b) 25 c) 20 d) 15

38. The 'Make in India' initiative unveiled by Prime Minister Narendra Modi in 2014, provided the supply side intervention(s) of which of the following?
a) FDI reforms
b) Ease of doing business
c) Scaling up physical infrastructure and competitive federalism
d) All of the above

39. Which among the following country's cricket team has won its maiden ICC Champion Trophy in June 2017?
a) India b) England
c) Pakistan d) South Africa

40. Who among the following won the Indonesia Open men's singles trophy in June 2017?
a) Sai Praneeth b) Son Wan Ho
c) Kidambi Srikanth d) Kazumasa Sakai

Key

1-a	10-d	19-b	28-c	37-b
2-c	11-c	20-c	29-a	38-d
3-b	12-c	21-b	30-d	39-c
4-d	13-c	22-c	31-a	40-c
5-c	14-d	23-b	32-a	
6-b	15-c	24-b	33-a	
7-c	16-d	25-a	34-b	
8-a	17-b	26-b	35-c	
9-d	18-c	27-c	36-a	

హాయ్! బుజ్జీ!!

లంచ్‌బాక్స్‌లు చూడండి... తినడం కుదరదండి!

స్కూలుకు పుస్తకాలతో పాటు తప్పకుండా తీసుకుపోయేదేంటి? ఒక్క నిమిషం ఆలోచించైనా టిఫిన్ బాక్స్ అని చెప్పేస్తాం. ఎందుకంటే అది కూడా మనం బడికి తీసుకుపోయే వాటిల్లో ముఖ్యమైంది. అందుకే ఇష్టమైన కార్టూన్‌పాత్రల బొమ్మలతో, రంగు రంగుల్లో మనకు నచ్చిన ఆకారాల్లో ఉన్న డబ్బాలను కొనుక్కుంటాం. సరేగానీ ఇదంతా ఇప్పుడెందుకు అనే సందేహం వచ్చిందా?

- రకరకాల భోజన డబ్బాలతో ఉందో ప్రదర్శనశాల. పేరు 'లంచ్‌బాక్స్ మ్యూజియం'. అతి పెద్దది కూడా. చూడాలంటే అమెరికా జార్జియాలోని కొలంబస్‌కు వెళ్లాల్సిందే.
- ఇందులో అడుగుపెట్టగానే ఒకటి కాదు రెండు కాదు వరుసల్లో పేర్చిన బోలెడు డబ్బాలు కనిపిస్తాయి. వీటి సంఖ్య దాదాపు 3,500. ప్లాస్టిక్, మెటల్ వంటి రకరకాల పదార్థాలతో చేసినవి ఇవన్నీ.
- అలెన్ ఉడాల్ అనే తాతయ్య సేకరించి పెట్టారీ డబ్బాలన్నింటినీ. 1990 నుంచి ఈ పని మొదలుపెట్టాడట. అలా ఆనాటి డబ్బాల నుంచి అంటే మన నాన్నలు బడికి తీసుకెళ్లిన వాటి నుంచి ఇప్పటి కొత్తరకం లంచ్‌బాక్స్‌ల వరకూ చూడొచ్చు.



మీకు తెలుసా?

- పనిచేసే దగ్గరకు డబ్బాలో భోజనం తీసుకెళ్లే పద్ధతి 200 సంవత్సరాల క్రితమే మొదలైంది.
- 1950 నుంచి 1970ల్లో టిఫిన్ - లంచ్ బాక్స్‌ల అలవాటు ఎక్కువగా పెరిగిందట. రకరకాల అలంకరణలతో మార్కెట్లోకి వచ్చాయట.

నీకో లక్ష్యం ఉండటమే కాదు, దాన్ని ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా సాధించుకునేలా వ్యూహ నైపుణ్యం కూడా ఉండాలి

- అబ్దుల్ కలాం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Puff = ఊదుట, ఉబ్బ
- కలహం = పోట్లాట

నవ్వుల జల్లులు!

శీను: అమ్మా! పక్కింటాంటీ ఏంటీ, కుర్చీ పట్టుకుని నీ వెనకే తిరుగుతోంది?

తల్లి: నేను కట్టుకున్నది ఆవిడ పట్టుచీరలే!

- తోట తిరుపతిరావు, విశాఖపట్నం

తల్లి: గోడను అలా భూతద్దం పెట్టి చూస్తున్నావేంటి?

బిట్టు: నువ్వే కదమ్మా గోడలకు చెవులుంటాయన్నావు. అందుకే వెతుకుతున్నా!

- మంగళపెల్లి కొమురయ్య, తొర్రూరు


చిలిపి ప్రశ్న

పరుగులు ఎక్కడ తీస్తారు?

- ఎం. నాగభూషణం, మహబూబ్‌నగర్

ఎటు చదివినా ఒకటే!

BUSH SAW SUNUNU SWASH SUB.



ఐదు తేడాలు కనుక్కోండి





పట్టికలో పదాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

Z	B	W	K	X	B	R	V	P	L	A	E	V	O	Z
J	P	R	A	J	V	U	O	E	Y	D	R	T	Q	T
P	C	A	L	E	C	N	A	D	U	O	U	B	G	Q
R	I	W	R	A	U	I	F	F	V	X	T	O	K	T
O	S	S	F	T	W	V	G	C	E	D	U	I	R	H
G	U	Q	D	Y	Y	E	A	D	K	A	F	K	E	P
R	M	A	C	N	G	R	O	C	O	L	L	E	G	E
A	L	Z	A	O	E	S	D	A	N	G	S	C	W	A
M	O	Y	R	W	S	I	O	Z	W	T	U	T	S	K
M	O	Q	D	K	N	T	R	B	O	N	C	X	Y	D
X	H	P	S	N	E	Y	H	F	G	R	C	E	S	F
W	C	H	E	N	O	I	T	A	R	B	E	L	E	C
N	S	R	K	V	A	S	G	I	F	T	S	C	U	A
A	B	I	B	G	D	X	C	W	W	R	S	P	K	P
W	A	W	A	R	D	S	S	P	E	C	I	A	L	E

SUCCESS, FUTURE, PROUD, PARTY, GIFT, DINNER, DANCE, GOWN, MUSIC, FRIENDS, CARDS, CELEBRATION, SPECIAL, COLLEGE

సరదా వాక్యాలు

కింది ఖాళీల్లో సరైన శరీర భాగాల పేర్లు రాస్తే వాక్యాలు అర్థవంతం అవుతాయి.

1. ☐☐ ప్రాణం తోకకు వచ్చింది.
2. ☐☐☐ వాసిలో ప్రమాదం తప్పింది.
3. ☐☐ మంచిదైతే ఊరు మంచిదవుతుంది.
4. ☐☐☐ చించుకుంటే కాళ్లమీద పడినట్లు
5. ☐☐ బంధం ఎంతో గొప్పది
6. ☐☐☐☐లో వైకుంఠం చూపించినట్లు
7. ☐☐☐కాలాక ఆకులుపట్టుకున్నా లాభం లేదు

- ఆర్. టీనా శ్రీభవిష్య, విజయనగరం

మంచు గడ్డలు మునగవెందుకు?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: మంచు గడ్డలు నీటిలో ఎందుకు మునగవు?

- **బి. రాజేశ్వర్,** పొన్కల్

జవాబు: ఏయే ద్రవాల్లో ఏయే పదార్థాలు మునుగుతాయో లేదా తేలుతాయో తెలిపే ప్లవన సూత్రాలు పాఠ్యపుస్తకాల్లో ఉన్నాయి. ఒక ద్రవపు సాంద్రత కన్నా అందులో పడిన వస్తువు సాంద్రత తక్కువైతే ఆ పదార్థం తేలుతుందని ఎక్కువైతే మునుగుతుందని, సమానమైతే మునగకుండా తేలకుండా మధ్యలో వేలాడుతుందని ఆ సూత్రాలు తెలుపుతాయి. నీటి సాంద్రతకన్నా మంచు గడ్డ సాంద్రత తక్కువ. అందువల్లే మంచు గడ్డలు నీటిపై తేలుతున్నాయి. ప్రకృతిరీత్యా ఈ ధర్మం ఉండటం వల్లే చాలా తక్కువ ఉష్ణోగ్రత ఉన్న ధ్రువ ప్రాంతాలు, చలి ప్రాంతాల్లో ఉన్న సముద్రపు నీటిపై మంచుగడ్డలు ఉన్నా, కింద ఉన్న నీరు ద్రవరూపంలో ఉండటం వల్ల జలచరాలు బతుకుతున్నాయి. మరో తమాషా ఏంటంటే పైన మంచు గడ్డల బరువు వల్ల కిందున్న నీరు గడ్డకట్టే లక్షణం ఇంకా తగ్గిపోయి ద్రవ రూపంలోనే ఉంటుంది.



- **ప్రొ॥ ఎ.రామచంద్రయ్య,** నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

ఒక్కటి చాలు

ఆధారాలతో తెలుగు పదాలు రాయండి

1. Mother ☐ త
2. Lid ☐ త
3. Donor ☐ త
4. Swim ☐ త
5. Grandfather ☐ త
6. Crab ☐ త
7. Pair ☐ త

జవాబులు: **చిలిపిప్రశ్న:** నేలపైన! **సరదా వాక్యాలు :** 1. తల 2. వెంట్రుక 3. నోరు 4. కడుపు 5. పేగు 6. అరచేతి 7. చేతులు **ఒక్కటి చాలు:** 1. మాత 2. మూత 3. దాత 4. ఈత 5. తాత 6. పీత 7. జత **ఐదు తేడాలు కనుక్కోండి:** ఎలుగు తోక, నోరు, పెంగ్విన్ కాలు, రెక్క, గొడుగు

మా చిరునామా: హాయ్‌బుజ్జీ విభాగం, ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా 501 512 email : hai@eenadu.net

సభకు బస్సులు.. ప్రయాణికుల అవస్థలు


ప్రయాణప్రాంగణంలో నిరీక్షిస్తున్న ప్రయాణికులు

రాంమందిర్‌ఏరియా, న్యూస్‌టుడే: నిజామాబాద్ జిల్లా పోచంపాడులో గురువారం నిర్వహించిన ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకం శంకుస్థాపన కార్యక్రమానికి ఆర్టీసీ బస్సులను వేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గోదావరిఖని డిపోలో 130 బస్సులుండగా 83 బస్సులను సభకు పంపించారు. మిగిలిన బస్సులను కొన్ని మార్గాలకు నడిపించడంతో ప్రయాణికులు కిక్కిరిసి వెళ్లారు. దూర ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాలకు వెళ్లడానికి నానా తంటాలు పడ్డారు. గంటల కొద్దీ ప్రయాణ ప్రాంగణంలో వేచి ఉండటంతో చిన్నారులు, వృద్ధులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇదే అదనుగా ప్రైవేటు వాహన యాజమానులు అధిక ఛార్జీలు వసూలు చేశారు.


బస్సు వద్ద కిక్కిరిసిన ప్రయాణికులు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ధనాభివృద్ధికి శ్రావణ శుక్రవారం రోజు ఏం చేయాలి? వాస్తు దోషాలను సులభంగా తొలగించుకోవడం ఎలా?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: నువ్వే కావాలి (తరుణ్, రిచా).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమఘుమలు 'కాజూ మటర్ పన్నీర్', మీచేతి వంట 'బీట్‌రూట్ కుర్మా', 'గోబీ పుదీనా రైస్', జస్ట్ ఎ మినిట్ 'కొబ్బరి నువ్వుల బర్ఫీ' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: వీర (రిపీట్), 05-30: ఆడాళ్లా మజాకా! (హైదరాబాద్ - సఫిల్‌గూడ అతివలు ఉత్సాహంగా పాల్గొన్న గేమ్ షో...), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: కంప్లీట్ కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం..

ఈటీవీ ప్లస్

ఉదయం
11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం
12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 గీత...సుబ్రమణ్యం రిపీట్
01:15 ఎవడి గోల వాడిదే రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పటాస్ పంచెస్
సాయంత్రం
04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్ రిపీట్
09:00 పటాస్ రిపీట్
09:30 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు
09:45 టాప్స్
10:00 గీత...సుబ్రమణ్యం
10:15 ఎవడి గోల వాడిదే
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ.6:00, సా.5:00 రా.11:00)
- ★ ఆయుష్ (ఉ.6:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా.10:30,11:30)
- ★ హెల్దీ & టేస్టీ – హెల్దీ డయాబెటిక్ (ఉ.7:30)
- ★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ - (ఉ.8:30, మ.1:00, సా.6:00, రా.8:30)
- ★ డా. ఈటీవీ – (ఉ.9:00, 11.00, మ.3:30, రా.7:30)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ.9:30)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖజీవనం (ఉ. 10:00)
- ★ ఆరోగ్యమస్తు - (ఉ.10:30, మ.1:30, 3:00, రా.9:00)
- ★ విహారి (మ.12:00, సా.6:30, రా.10:00)
- ★ హోమియో - (మ.2:00, రా.7:00)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ.2:30, సా.4:00, రా.9:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొరగారి దొంగ పెళ్ళాం (కృష్ణ, విజయశాంతి), 10-00: మార్నింగ్ షో: అమరజీవి(ఏన్నార్,జయప్రద), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: అమ్మో ! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: చట్టం (రాంకీ, విజయశాంతి), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: భక్తపోతన (నాగయ్య), 10-00: సెకండ్ షో: అల్లుడుగారూ జిందాబాద్ (శోభన్‌బాబు).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ శాండ్విచ్ & హార్స్ గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – రాగి నువ్వుల కజ్జికాయలు & వామాకు నువ్వుల బజ్జీ, ఉ.9.30: పిండివంటలు, ప్రసాదాలు – నవరతన్ లడ్డు & గుమ్మడిపండు చలిమిడి, ఉ.10.00, రా.7:00: అతిథి – మీ ఇంటింటి నేస్తం, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – హోమ్ మేడ్ సెరిలాక్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – పీనట్ బట్టర్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - గోధుమ ప్రసాదం & పూర్ణం బూరెలు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - నువ్వుల పప్పు చెక్కలు, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – చంద్రకాంత గవ్వలు, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బంగాళదుంప పర్వల్ కూరగాయల వేపుడు, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఫ్రైడ్ గోబీ గార్లిక్, మ.1.00: వావ్ ఏమి రుచి (జర్మన్ క్యూసైన్) – కోకోనట్ కర్రీ ఫ్రైడ్ చికెన్ & స్టిర్ ఫ్రైడ్ వెజిటబుల్స్ ఇన్ కోకోనట్ మిల్క్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) మొక్కజొన్న పొట్లాలు, మ.1.45, రా.7.30: రోడ్ సైడ్ రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ – చికెన్ స్ట్రిప్స్ (ఒవెన్ స్పెషల్), మ.2.30: చోటా షెఫ్ – శెనగపప్పు పాయసం, సా.5.15: స్నాక్స్ – గుమ్మడి బిల్లలు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, కొల్హాపూర్, మహారాష్ట్ర, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ(రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ మహంకాళి దేవాలయం, తూప్రాన్, మెదక్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 11-08-2017

SVBC — **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - మహాలక్ష్మి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 00-00 లలితాసహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 మహాలక్ష్మి వైభవం - ప్రవచనం - చక్రవర్తి రంగనాధ్, 05-00 లైవ్ ఎస్.డి. సేవ తిరుమల, 06-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుచూర్, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + లక్ష్మీ నృసింహ కల్యాణోత్సవం, 08-00 భక్తుల అనుభవాలు, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - పెద్దింట్లమ్మవారు - కొల్లేటికొండ, 09-30 శ్రీ దేవీ సప్తశతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం

భక్తి TV — **ఉదయం:** 06-00 శ్రీలక్ష్మీ అభిషేకం (లైవ్), 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రావణ శుక్రవార వైభవం (లైవ్), 09-00 లక్ష్మీ కటాక్షం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 శ్రీ లలితాసహస్రం, 06-00 శ్రీపురం గోపూజ (లైవ్), **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

Zee తెలుగు — **ఉదయం:** 07-30 అభిషేకం, 08-00 సినిమా: బ్రదర్స్, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: సౌఖ్యం.

Maa — **ఉదయం:** 06-30 సిల్వర్‌స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 దిన ఫలం - రాశి ఫలాలు, 08-30 ఫన్ టైమ్, 09-00 సినిమా: చంద్రముఖి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, 03-30 సినిమా: మనమంతా, **సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI — **ఉదయం:** 06-00 టెలీషాపింగ్, 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: శ్వేతనాగు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: దిల్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: దృశ్యం.

HBO SIMPLY THE BEST. — ఉదయం: 06-00 న్యూ ఇయర్స్ ఈవ్, 08-18 లైట్స్ అవుట్, 09-42 ఫుల్ మెటల్ జాకెట్, 11-27 టీనేజ్ మూటెంట్ నింజా టర్టెల్స్, మధ్యాహ్నం: 01-22 స్టార్ ట్రెక్ ఇంటూ డార్క్‌నెస్, 03-46 స్టెప్ అప్, సాయంత్రం: 05-27 షావోలిన్ సాకర్, 07-08 విస్కీ టాంగో ఫాక్స్‌ట్రాట్, రాత్రి: 09-00 కుంగ్ ఫూ పాండా 2.

అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు.
1. పత్తిలో రసంపీల్చు పురుగులు - సమగ్ర నివారణ
2. పాలకూర సాగులో మెలకువలు
3. చెరకును ఆశించే తెగుళ్లు - యాజమాన్య పద్ధతులు

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు.

రైతేరాజు

ETV తెలంగాణ జైకిసాన్‌లో... నేటి సాయంత్రం 6.30 గంటలకు.
1. నామమాత్రంగా పశువైద్య సేవలు ఇబ్బందుల్లో భూపాలపల్లి గొర్రెల కాపరులు
2. మక్తల్‌లో మల్బరీ సాగు విస్తరణ రాయితీలతో ఉద్యానశాఖ ప్రోత్సాహం

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

పత్తిలో రసం పీల్చే పురుగుల నివారణ

పత్తి సాగులో సమస్యగా మారి, దిగుబడులను ప్రభావితం చేస్తున్న చీడపీడలను గుర్తించి సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపడితే సాగు ఖర్చులు తగ్గడమే కాకుండా దిగుబడులు పెరిగి లాభాలు ఆర్జించవచ్చని దుగ్గొండి వ్యవసాయాధికారి దయాకర్ తెలిపారు. బీటీ పత్తి సాగులోకి వచ్చాక కాయతొలిచే పురుగుల ఉధృతి తగ్గి, రసం పీల్చే పురుగులు, తెగుళ్ల బెడద ఎక్కువైనందున వీటి నివారణకు పంటకాలంలో కనీసం 5-8 సార్లు పురుగు మందులను పిచికారి చేయాలి.

పచ్చదోమ: వీటి పిల్ల, తల్లి పురుగులు ఆకుల అడుగు భాగంలో చేరి ఆకుల నుంచి రసాన్ని పీలుస్తాయి. ఆకులు మొదట దోనెలుగా ముడుచుకొని లేత పసుపు రంగులోకి మారి అంచులు ఎర్రబడి క్రమేపి ఎండి రాలిపోతాయి. పైరు ఎదుగుదల క్షీణించి మొగ్గలురాక దిగుబడి తగ్గుతుంది. పైరు లేతదశ నుంచి పంట చివరి దశవరకు ఈ పురుగు ఆశిస్తుంది. ఆకులపై నూగు తక్కువ ఉన్న పత్తి రకాల్లో ఎక్కువగా ఆశిస్తుంది. వర్షపాతం, మబ్బులతో కూడుకున్న వాతావరణంలో ఈ పురుగు ఎక్కువగా వృద్ధి చెందుతుంది.

నివారణ చర్యలు

★ పచ్చ దోమను తట్టుకునే నూగు ఎక్కువగా ఉన్న బీటీ వంగడాలను ఎంచుకొని సాగు చేయాలి.

★ ఇమిడాక్లోప్రిడ్ లేదా థయామిథాక్సామ్‌తో విత్తనశుద్ధి చేసి విత్తడం వల్ల 30 రోజుల వరకు రసం పీల్చే పురుగులను అరికట్టవచ్చు

★ నత్రజని ఎరువులను సరైన మోతాదులో సకాలంలో వేయాలి. లేకుంటే పురుగుల ఉధృతి పెరుగుతుంది.


పురుగులు రసంపీల్చడంతో ముడుచుకున్న ఆకులు

★ పత్తిలో అంతరపంటగా పెసర, మినుము, సోయాచిక్కుడు, అలసంద, వంటి పంటలను సాగు చేయడంవల్ల మిత్ర పురుగులు బాగా వృద్ధి చెంది కొంతమేర పచ్చదోమ నియంత్రణకు దోహదపడుతాయి.

★ తొలిదశలో రసాయన మందులను పిచికారి చేయకుండా కాండానికి మందు పూసే పద్ధతి పాటించాలి.

★ కాండానికి మందు పూత మూడు సార్లు అనగా 30, 45 రోజులలో మోనోక్రోటోఫాస్, నీరు 1:4 నిష్పత్తిలో 60 రోజుల వయస్సులో ఇమిడాక్లోప్రిడ్, నీరు 1:20 నిష్పత్తిలో వాడాలి. కాండానికి మందు పూత పద్ధతి ద్వారా పచ్చదోమను ఎటువంటి పురుగు మందులు చల్లకుండా 70-80 రోజుల వరకు అదుపు చేయవచ్చు.

★ 5 శాతం వేపగింజల కషాయం లేదా వేపనూనె 5 మి.లీ., లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.


★ పచ్చదోమకు ఎర పంటగా బెండను అక్కడక్కడ వేయాలి.

★ పత్తి పంట చుట్టూ జొన్నను రక్షణ పంటగా 2-3 వరుసలలో ఒత్తుగా వేయాలి.

★ మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా ఫిప్రోనిల్ 2 మి.లీ. లేదా ఎసిఫేట్ 1.5 గ్రా. లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.25 మి.లీ., లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

– న్యూస్‌టుడే, దుగ్గొండి

పెసర సాగులో యాజమాన్యం


చిత్త పురుగు తొలిచిన ఆకులు

వర్షాధారం కింద పెసర సాగు చేసిన రైతులు వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు ఒకటి, రెండు నీటి తడులను ఇవ్వాలని మహబూబ్‌నగర్ ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రామకృష్ణ సూచించారు.

పెసరకు 20-25 రోజులకు ఒక తడి ఇవ్వాలి. మళ్లీ 40-45 రోజులకు ఒకసారి తేలికపాటి తడులు అందించాలి. పెసరకు తామర పురుగు, చిత్త పురుగు, తెల్లదోమ ఆశించవచ్చు. ఒక్కోసారి పొగాకు లద్దెపురుగు ఆశించవచ్చు. చిత్తపురుగులు పైన ఉండే రెండు ఆకులను ఆశిస్తాయి. వీటి బెడద ఎక్కువగా ఉన్నప్పుడు నివారించకపోతే 80 శాతం మొక్కలు ఈ దశలోనే చనిపోతాయి. నివారణకు 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ లేదా 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా ఎసిఫేట్ పిచికారి చేయాలి.

★ తామర పురుగుల నివారణకు 1.5 మి.లీ., ఫిప్రోనిల్ లీటరు నీటికి కలిపి పైరుపై పిచికారి చేయాలి. ఈ పురుగులు తొలిదశలో లేత ఆకులపై వృద్ధి చెంది ఆకుల ఆడుగు నుండి రసాన్ని పీలుస్తాయి. వీటివల్ల ఆకుముడత వైరస్ వ్యాప్తి చెందుతుంది. తెల్లదోమ నివారణకు 2 మి.లీ. మిథైల్ డెమెటాన్ పిచికారి చేయాలి. ఈ పురుగులు ఆకుల్లోని రసాన్ని పీలుస్తాయి. అంతే కాకుండా ఎల్లో మొజాయిక్ వైరస్ వ్యాధిని వ్యాపింప చేస్తాయి. పొగాకు లద్దెపురుగుల నివారణకు లింగాకర్షణ బుట్టలను ఉపయోగించాలి. ఎకరాకు ఎన్‌పివి 200 ఎల్.ఇ ద్రావణాన్ని సాయంకాలం పిచికారి చేయాలి.

– న్యూస్‌టుడే, మహబూబ్‌నగర్ (వ్యవసాయం)

గులాబీరంగు పురుగుపై గురి !

● రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి ● జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి


మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్

పెద్దపల్లి : వర్షాకాలంలో సాగుచేసిన పత్తిపంటకు సంరక్షణ చర్యలు విస్తృతంగా చేపట్టాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. పత్తి పంటను ఆశించి తీవ్రంగా రైతులను నష్టపరుస్తున్న గులాబీరంగు పురుగు నివారణలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గురువారం మధ్యాహ్నం జిల్లా వ్యవసాయాధికారి తిరుమలప్రసాద్ అధ్యక్షతన కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి,పత్తి పంటలే ప్రధాన పంటలుగా రైతులు పండిస్తున్నారని తెలిపారు. బీటీ పత్తిపంటపై గులాబీరంగు పురుగు ఉద్ధృతి ఎక్కువగా ఉందని ఇప్పటికే కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో పెద్దఎత్తున పత్తిపంటను ఆశించి పంట పూతను తొలిచేస్తు రైతు కుటుంబాలను గుల్ల చేస్తున్నాయన్నారు. పెద్దపల్లి జిల్లాలో పత్తిపంటకు ఇంకా గులాబీరంగు పురుగు సోకలేదని అయితే ఈ పురుగు ఆశించకముందే రైతులు అప్రమత్తత పాటించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి తిరుమలప్రసాద్ మాట్లాడుతూ ఈ ఖరీఫ్‌లో పత్తి సాగు విస్తీర్ణం 37,959 హెక్టార్లు కాగా 39,019 హెక్టార్లలో పత్తి సాగవుతుందని, 40-45 మధ్య కాల వ్యవధితో పత్తి పంట చేతికొస్తుందని తెలిపారు. పత్తిపంట ఎక్కువ విస్తీర్ణంలో సాగవుతుండటంతో రైతులు గులాబీరంగు పురుగు (పింక్‌బౌల్ వార్మ్) విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ పురుగు గత సంవత్సరంలో నిల్వ చేసిన పత్తి నుంచి కూడా వస్తుందని తెలిపారు. జిల్లాలోని రైతులు ఫిబ్రవరి వరకు యూరియా వేస్తూ తడులిస్తు పత్తిని వేశారని గులాబీరంగు పురుగు ఏడు నెలలపాటు దాగి ఉండి వానకాలంలో పత్తిపంటను ఆశిస్తుందని తెలిపారు. పత్తి ఎండు మొదళ్లల్లో, కలుపు మొక్కలపైన, పత్తి జిన్నింగ్ మిల్లుల్లో, పత్తి నిల్వ ఉంచిన ప్రతి చోట ఈ పురుగు పెరుగుతుందన్నారు. ఈ పురుగులను నివారించేందుకు ఎకరాకు ఐదు ఫిరమోన్‌ట్రాప్ లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. రైతులు ఈ పురుగు నివారణకు ఒక లీటరు వేపనూనె పిచికారీ చేసుకోవాలని, క్లోరఫైరిపాస్ ఎకరానికి 500 మిల్లీలీటర్లు, ప్రోఫినోపాస్, ఎసిఫేట్ 500 గ్రాములు ఎకరాకు పిచికారీ చేసుకోవాలన్నారు. ప్రయివేటు పురుగుమందుల దుకాణాల్లో దొరికే సింథటిక్ ఫైరిత్రాయిడ్‌లను ఉపయోగించరాదని దీని వల్ల తెల్లదోమ వృద్ధి చెందే అవకాశం ఉందని తెలిపారు. గులాబీ రంగు పురుగు పత్తిపంటను ఆశించి ఇప్పటికే ఆదిలాబాద్, కరీంనగర్‌లో వ్యాపించిన నేపథ్యంలో శుక్రవారం వరంగల్ వ్యవసాయ ఏరువాక పరిశోధన కేంద్రం నుంచి శాస్త్రవేత్తల బృందం జిల్లాలో పర్యటించనున్నట్లు వ్యవసాయాధికారి తిరుమలప్రసాద్ తెలిపారు.


కలశాలకు ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం

ఎస్సారెస్పీ బలోపేతానికే ప్రాణహిత నీటి తరలింపు

కాళేశ్వరం, న్యూస్‌టుడే: సీఎం కేసీఆర్ చొరవతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవం పనులతో ఎస్ఆర్ఎస్పీకి మరింత బలం చేకూరుందని మంథని ఎమ్మెల్యే పుట్టమధు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చేపట్టిన పునరజ్జీవం సంకల్పం పూర్తి కావాలని పవిత్ర జలాలను తీసుకొళ్లే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. గురువారం ఆయన తన అనుచరగణంతో కాళేశ్వరం త్రివేణిసంగమం చేరుకున్నారు. గోదావరి తీరం వద్ద మంగళ వాయిద్యాల నడుమ, వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య 15 కలశాలకు ప్రత్యేక పూజలు నిర్వహించగా గోదావరి మాతకు అభిషేకం నిర్వహించారు. అనంతరం వేదపండితులు ఉభయ నదుల నీటిని కలశాలలో నింపగా మంథని ఎమ్మెల్యే శిరస్సుపై కలశాన్ని ఎత్తుకొని పుష్కర ఘాటుకు చేరుకున్నారు. అనంతరం ప్రత్యేక క్యానులో ఉభయ నదుల నీటిని ఎమ్మెల్యే మధు పోచంపాడుకు తీసుకెళ్లారు. పుష్కర ఘాటు వద్ద ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని మేడిగడ్డ వద్ద కాళేశ్వరం బ్యారేజీ నిర్మాణంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు ప్రాణహిత, గోదావరి నదుల నీటిని తరలిస్తారన్నారు. తెలంగాణలోని ఐదు జిల్లాలు ప్రాణహిత, గోదావరి నదులతో సస్యశ్యామలం అవుతున్నాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పనుల్లో తమ నియోజకవర్గ రైతన్నలు పూర్తి సహకారం అందించి భూసేకరణకు తోడ్పడ్డారన్నారు. కార్యక్రమంలో సర్పంచు మాధవి, ఎంపీపీ వసంత, జెడ్పీటీసీ హసీనాభాను, పీఏసీసీ అధ్యక్షులు శ్రీపతిబాపు, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ శ్రీనివాస్‌రావు, జి.లచ్చిరెడ్డి, మాజీ ధర్మకర్తలు అశోక్, అడుప సమ్మయ్య, రాంనారాయణగౌడ్, తెరాస నాయకులు మోహన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్ మానక్ అవార్డుకు నమోదు చేసుకోవాలి


వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న విద్యాధికారులు

పెద్దపల్లి కలెక్టరేట్, న్యూస్‌టుడే: బాలల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసేందుకు కేంద్రప్రభుత్వం ఉద్దేశించిన ఇన్‌స్పైర్ మానక్ అవార్డు కోసం ఈ నెల 15 లోపు అంతర్జాలంలో నమోదు చేసుకోవాలని విద్యాశాఖ సంచాలకులు కిషన్ సూచించారు. గురువారం దృశ్య, శ్రవణ మాధ్యమం ద్వారా నిర్వహించిన కార్యక్రమంలో విధివిధానాలను వెల్లడించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆయా పాఠశాలల యాజమాన్యాలను దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాల వివరాలను వెంటనే నివేదించాలన్నారు. ఎక్కడైతే అవసరం ఉందో అక్కడ సత్వరమే అదనపు తరగతి గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ నెల చివరి కల్లా చైల్డ్.ఇన్ఫో వెబ్‌సైట్‌లో ప్రతి పాఠశాల పిల్లల వివరాలను ఆధార్ అనుసంధానం చేయాలన్నారు. మధ్యాహ్న భోజన పథక అమలులో సంక్షిప్త సందేశాలను అన్ని పాఠశాలలు పంపేలా జిల్లా విద్యాధికారి చొరవ తీసుకోవాలన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన కస్తూర్బా విద్యాలయాల్లో ఎలాంటి సమస్యలు లేకుండా పరిష్కరించాలన్నారు. విద్యాధికారి వెంకటేశ్వర్‌రావు, నోడల్ అధికారి వేణుమనోహర్, జిల్లా సైన్స్ అధికారి రఘునందన్ పాల్గొన్నారు.

పొత్కపల్లి ఎస్సై బదిలీ

ఓదెల, న్యూస్‌టుడే: ఓదెల మండలం పొత్కపల్లి ఎస్సై పర్శ రమేష్ మంచిర్యాల జిల్లా జైపూర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఈ మేరకు పోలీసు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. రమేష్ గతేడాది ఆగస్టు మాసంలో విధుల్లో చేరి ఏడాది కాలంగా ఎస్సైగా ఇక్కడ పనిచేశారు. పొత్కపల్లి స్టేషన్‌కు ఎస్సై నియామకాన్ని ఇంకా ఖరారు చేయలేదని తెలిసింది.

అవయవ దానానికి అంగీకారం

గోదావరిఖని పట్టణం, న్యూస్‌టుడే: ఖని లాల్‌బహదూర్‌నగర్‌కు చెందిన విశ్రాంత సింగరేణి కార్మికుడు రెడ్డి సమ్మయ్య, లక్ష్మి దంపతులు అవయవదానం చేసేందుకు అంగీకారం తెలుపుతూ హామీ పత్రాలను ఇచ్చారు. అత్యంత విలువైన అవయవాలను మరణానంతరం మట్టిపాలు చేసేకన్నా దానం చేయడంతో మరికొందరి జీవితాల్లో వెలుగులు నింపవచ్చుననే భావంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు పేర్కొన్నారు. అవయవదానానికి అంగీకరించిన సమ్మయ్య, లక్ష్మి దంపతులను సదాశయ ఫౌండేషన్ నిర్వాహకులు శ్రావన్‌కుమార్, లింగమూర్తి, రాజమౌళి, కైలాసం, ఫోటోగ్రాఫర్స్ అసోషియేషన్ నాయకులు రెడ్డి భాస్కర్, ప్రతాప్‌రెడ్డి, సుధీర్ తదితరులు అభినందించారు.

కనీస వసతుల కొరతపై పారిశుద్ధ్య కార్మికుల ఆందోళన

గోదావరిఖని పట్టణం, న్యూస్‌టుడే: తమకు రావాల్సిన చెప్పులు, నూనె, సబ్బులు, చీపుర్లు, దుస్తుల కుట్టుకూళ్లు ఇవ్వడం లేదంటూ రామగుండం నగరపాలక పారిశుద్ధ్య కార్మికులు గురువారం ఆందోళనకు దిగారు. గురువారం తెల్లవారు జామున వారు విధుల్లోకి వెళ్లకుండా గోదావరిఖని పోచమ్మ దేవాలయం ముందు బైఠాయించారు. తమకు రావాల్సిన వస్తువులను వెంటనే సరఫరా చేయాలంటూ స్పష్టం చేశారు. నగరపాలక పారిశుద్ధ్య తనిఖీ అధికారి కిశోర్‌కుమార్ అక్కడికి చేరుకొని పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వాల్సిన చీపుర్లు తదితర సామగ్రిని సోమవారం లోగా పంపిణీ చేస్తామని, మిగతా వాటికి కొంత గడువు కావాలని కోరారు. చివరకు చీపుర్లను వెంటనే పంపిణీ చేస్తామని చెప్పిన అధికారులు పురపాలక పాత భవనం ఆవరణలో గురువారం మధ్యాహ్నం పంపిణీ చేశారు. పారిశుద్ధ్య కార్మికుల ఆందోళనలో పారిశుద్ధ్య కార్మిక సంఘం నాయకులు మురళీధర్‌రావు, మంథెన లింగయ్య తదితరులు పాల్గొన్నారు.


ఆందోళన చేస్తున్న కార్మికులతో మాట్లాడుతున్న పారిశుద్ధ్య తనిఖీ అధికారి కిశోర్‌కుమార్